بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

"ఖుర్‌ఆన్ కరీం సంచిక"

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly
**BADAR** Qadian

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: **8**
సంచిక : **51-52**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

POSTAL REG NO GDP-38/2023-2025

21-28 డిసంబర్ 2023 క్రీ, శ. 07 - 14 జమాది ఉస్సాని 1445 హి,ఖ. 21-28 ఫతహ్ 1402 హి, శ.


## (ఖుర్‌ఆన్)

اِنَّ ھٰذَا الۡقُرۡاٰنَ یَھۡدِیۡ لِلَّتِیۡ ھِیَ اَقۡوَمُ وَیُبَشِّرُ الۡمُؤۡمِنِیۡنَ الَّذِیۡنَ
یَعۡمَلُوۡنَ الصّٰلِحٰتِ اَنَّ لَھُمۡ اَجۡرًا کَبِیۡرًا ۙ﴿۱۰﴾ (سورۃ بنی اسرائیل آیت 10)

**నిశ్చయముగా ఈ ఖుర్‌ఆన్ అన్నిటికంటే స్థిరముగా నున్న (మార్గము) వైపు మార్గదర్శనము చేయును. సత్కర్మలొనరించు విశ్వాసులకు ఇట్లు శుభవార్త నందించును. వారి కొరకు చాలా గొప్ప ప్రతిఫలము (విధించబడి) యున్నది. (బనీ ఇస్రాయీల్:10)**


## (హదీస్)

عَنۡ عُثۡمَانَ بۡنِ عَفَّانَ رَضِیَ اللّٰہُ عَنۡہُ قَالَ
قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ خَیۡرُکُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡاٰنَ وَعَلَّمَہٗ

(بخاری، کتاب فضائل القرآن، باب خیرکم من تعلم القرآن)

**హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు: ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఖుర్‌ఆన్ కరీంను నేర్చుకునేవారు మరియు ఇతరులకు నేర్పించేవారు మీలో అందరికంటే ఉత్తములు."**


**(బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్‌ఆన్, బాబ్ ఖైరుకుం మన్ తఅల్లముల్ ఖుర్‌ఆన్)**



**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:**

"అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు: **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆని** అనగా అన్ని రకాల శ్రేష్టతలన్నియు ఖుర్ఆన్‌లోనే ఉన్నాయి. ఇదే సత్యమైన విషయం. ఇట్టి గ్రంథముపై ఇతర పుస్తకాలకు ప్రాధాన్యత నిచ్చువారిపై విచారకరం. మీ విజయాలన్నింటికి మరియు మోక్షమార్గలన్నింటికి మూలం ఈ ఖుర్ఆన్‌యే. మీ ధార్మిక అవసరాలన్నింటిని ఈ ఖుర్ఆన్ లోనే స్పష్టముగా ప్రస్తావించడం జరిగింది. ప్రళయ దినమున మీ విశ్వాసాన్ని బలపర్చునది మరియు తిరస్కరించునది కూడ ఈ ఖుర్ఆన్‌యే. ఈ ఆకాశం క్రింద మీకు ప్రత్యక్షముగా మార్గదర్శనము చేయుటకు ఖుర్ఆన్ కాకుండా మరే గ్రంథము లేదు. ఖుర్ఆన్ వంటి గొప్ప గ్రంథాన్ని మీకు అనుగ్రహించి అల్లాహ్ తాలా మీపై చాలా గొప్ప ఉపకారం చేశాడు. పారాయణం చేయుటకు మీకు అనుగ్రహించబడిన ఈ గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు అనుగ్రహించినచో వారు నాశనమయ్యేవారు కాదు అని నేను మీకు సత్యాన్ని బోధిస్తున్నాను. ....... కావున మీకు అనుగ్రహించబడిన ఈ అనుగ్రహాన్ని గౌరవించండి. ఇది చాలా ప్రియమైన అనుగ్రహం. చాలా విలువైన సంపద. "


**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26)**



**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అనుహు ఇలా తెలిపారు:**

**అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్** తో పవిత్ర ఖుర్ఆన్ ప్రారంభమవుతుంది. ఈ ఒక్క సూక్తితోనే ప్రపంచంలో ఉన్న మతాలన్నియు ఖండించబడుతాయి. (ఈ సూక్తి ముందు) క్రైస్తవులకు చెందిన త్రి ఏక సిద్ధాంతం నిలువదు. ప్రత్యుపకార రహిత దయ కారణంగా ఏ అమాయకుడు సిలువను ఎక్కడు. ఆత్మలు, అణువులు సృష్టికిపూర్వం నుండి అనాధిగా కొనసాగుతూ వస్తున్నాయనే ఆర్యుల సిద్ధాంతం కూడ చెల్లుబాటు కాదు. పునర్జన్మ విధానానికి ఎలాంటి ఆధారాలు నిలువవు. వందల కొలది ఫాసిస్టుల ఆగమనపు అవసరం అంతకన్నా ఉండదు. బ్రాహ్మణులకు దైవవాణి విషయంలో ఎలాంటి సంకోచాలుండవు. షియ్యా వర్గీయులు అనుచరులపై ఆరోపణలు చేయుటకు ఎలాంటి అస్కారం కనిపించదు. నాస్తికులకు సత్యాన్వేషణ పేరుతో దేవుని ఉనికినే తిరస్కరించే అవకాశం ఏర్పడదు. ఇది కేవలం ఈ ఒక్క సూక్తి యొక్క ప్రాధాన్యత. ఒకవేళ ఈ ఏడు సూక్తులను అధ్యాయణం చేసినచో అన్ని మతాలకు చెందిన సత్యనిరూపణల సమ్మిళిత పరిమళాలు ఈ సూక్తులలో కనిపించును. మరియు ప్రళయదినము వరకు సంభవించునట్టి ప్రముఖ ధార్మిక ఘట్టాల భవిష్యవాణులు కూడ ఈ సూక్తులలో కనివిందు చేయును. అదే విధముగా ప్రపంచంలో తలెత్తిన మరియు తలెత్తబోతున్న అసత్య సిద్ధాంతాల వాస్తవాలన్నియు కూడ బహిర్గతం చేయబడును.

**(హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 1, పుట5)**



**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అనుహు ఇలా తెలిపారు:**

"వాస్తవమేమిటనగా ఖుర్ఆన్ కరీంలోని ఏ భాగం కూడ రద్దుచేయబడునది కాదు. అందులోని ఒక్కొక్క అక్షరం ఆచరణయోగ్యమైనదే. పైగా ఇది ప్రళయదినము వరకు కొనసాగునట్టి ధర్మశాస్త్రము. నేను ఒకసారి ఒక దైవస్వప్నంను చూశాను. ఆ స్వప్నంలో నేను ఒకరితో ఇలా అంటున్నాను. ఖుర్ఆన్ కరీంలోని ప్రతి అక్షరం మరియు తలకట్టు, దీర్ఘాలు అన్నియు తమలో ప్రత్యేక అర్థాలను కల్గియున్నాయి. ఖుర్ఆన్ కరీంలో చిన్న చిన్న తేడాల వలన ఆయా సూక్తుల అర్థాలే మారిపోతుంటాయి. ఆ గ్రంథములో పేర్కొనబడిన వివేకములకు మరే గ్రంథము కూడ ఉదాహరణలను ప్రవేశపెట్టలేదు. కాని ఆ వివేకాలన్నియు ప్రతి ఒక్కరిపై బహిర్గతం కావలనే ఖచ్చితత్వం లేదు. ఆఁ ప్రతి కాలంలో ఖుర్ఆన్ కరీం సూక్తులకు కొన్ని నూతన అర్థాలు వెలుగులోకి వస్తాయి. అవియే గాకుండా మరికొన్ని భావాలు కూడ ఉంటాయి. వాటిని భవిష్యతరాల వారి కోసం అల్లాహ్ నిర్ణయించాడు. ఈ అర్థాల, భావాల పరంపర ఈ విధముగానే ప్రళయ దినము వరకు కొనసాగుతు ఉంటుంది. "

**(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 98)**

అనుచరులపై చూపబడిన ఖుర్ఆన్ కరీం యొక్క ప్రభావం. ఫలితముగా వారు భువిపై నుండి ఎదుగుతూ ఆకాశంలో ప్రకాశించు నక్షత్రముల వలే మారిపోయారు. వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " వారిలో ప్రతి ఒక్కరు మీ కొరకు మార్గదర్శకులు " అని పేర్కొన్నారు.

---

ఖుర్ఆన్ కరీం గోప్యతలు మరియు ఆంతర్యాలు పవిత్రులపైనే తెరుచుకుంటాయి. ఇందుకోసం పావనుల సామీప్యతల నుండి ప్రయోజనం పొందవలసిన అవసరం ఉన్నది.

---

నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే అల్లాహ్ తాలా అందించిన విద్యతో దైవానుగ్రహాన్ని పొందుతూ మనకు బోధనలు నేర్పించారు. కావున వాటిని మనం నేర్చుకోవాలి. అర్థం చేసుకోవాలి. ఈ బోధనలే మనకు విశ్లేషణలు.

---

బదర్ పాఠకుల కొరకు నేను చేయు దుఆ ఏమనగా, అల్లాహ్ తాలా ఖుర్ఆన్ పారాయణంను చేయు భాగ్యాన్ని, ఖుర్ఆన్ అర్థాలను అర్థం చేసుకునే భాగ్యాన్ని, ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగా తమ జీవితాలను జీవించు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

## సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సందేశం

ఇస్లామాబాద్
MA 28 10 2023

ప్రియమైన బదర్ వార పత్రిక పాఠకులారా!.....

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

అల్‌హమ్‌దు లిల్లాహ్ బదర్ వార పత్రిక " ఖుర్ఆన్ కరీం సంచిక " ను ప్రచురించు భాగ్యాన్ని పొందుతున్నది. అల్లాహ్ తాలా ఈ ప్రచురణను అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాకా!. ఆమీన్.

ఈ సందర్భమును పురస్కరించుకొని సందేశాన్ని పంపించమని నన్ను అభ్యర్థించడం జరిగింది. కావున నేను అందించు సందేశమేమనగా, నేటి కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియశిష్యుడిని ఖుర్ఆన్ కరీం బోధనలను విస్తరింపజేయుటకు, ఖుర్ఆన్ కరీంను కాపాడుటకు అవతరింపజేశాడు. ఆపై ప్రజలకు తెలియని ఎంతో విజ్ఞానాన్ని హుజూర్ (అ)కు నేర్పించాడు. వారి (అ) ద్వారా ఖుర్ఆన్ కరీం అనుగ్రహపు ఒక చెలిమను కొనసాగింపజేశాడు. కావున ఖుర్ఆన్ కరీం స్పష్టమైన భావజాలంను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు:

" పవిత్ర ఖుర్ఆన్‌కు ఉన్నటు వంటి గొప్పదనమేమనగా, ఇందులోని ప్రతి అక్షరం ముత్యముల వలే తమ తమ నిర్దిష్ట స్థానాలలో ఇమిడి ఉన్నాయి. వాటిని ఆయా స్థానాల నుండి మరొక స్థానంలోకి మార్చలేము. పంక్తిలోని ఒక పదానికి బదులుగా మరొక పదాన్ని చేర్చలేము. ఇంత నిర్దిష్ట క్రమంలో అమర్చబడిన ఆ పంక్తుల ఛందస్సు, వాక్చాతుర్యం, అనర్గళత వంటివన్నియు ఎంతో అమోఘ మయముతో నిండియున్నవి."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 173)

ప్రపంచ మతాలన్నింటిని ఏకతాటిపైకి తీసుకరావడం కోసమే ఖుర్ఆన్ అవతరించింది అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:

"అల్లాహ్ తాలా గతంలో ఒక్కొక్క జాతికి ఒక్కొక్క విధమైన ధర్మశాస్త్రములను విడివిడిగా అవతరింప జేశాడు. ఆ తరువాత తాను ఒక్కడిగా ఉన్నట్లుగానే ఆయా జాతులన్నింటిని కూడ ఒకే జాతిగా మార్చాలని ఆకాంక్షించాడు. కావున జాతులన్నింటిని ఏకం చేయడం కోసం ఖుర్ఆన్ కరీంను అవతరింపజేశాడు. ఆ తరువాత జాతులన్నింటిని ఒకే జాతిగా మారుస్తానని, దేశాలన్నింటిని ఒకే దేశంగా మారుస్తానని, భాషలన్నింటిని ఒకే భాషగా మారుస్తానని అల్లాహ్ తాలా తెలియజేశాడు. "

(నసీమే దావత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 428)

విభిన్న మతాలు ఏర్పడడానికి గల కారణాలేమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. సమాధానమేమనగా, ఆ కాలంలో వారి విజ్ఞత, అవగాహన, సౌకర్యాల పరిధి చాలా తక్కువగా ఉండేది కావున ఆ కాలపు ప్రజలను కూడ ఆయా పరిధికే పరిమితం చేయడమైనది. అందున వలన గతంలో వేరు వేరుగా అవతరింప జేయడం జరిగింది. కాని నేటి కాలంలో ప్రజలందరు ఏకమయ్యే సందర్భం రాబోతున్నది. అందుకే ఒక సంపూర్ణ ధర్మశాస్త్రమును ఖుర్ఆన్ రూపంలో మన కోసం అవతరింపజేయడం జరిగింది. ... తద్వారా దేశాలన్నింటిని ఒకే దేశముగా, భాషలన్నింటిని ఒకే భాషగా మార్చును. నేడు ప్రపంచాన్ని గ్లోబల్ విలేజ్ (కుగ్రామం) అనే పరిభాషలో పిలుచుకోవడం జరుగుతుంది. ప్రపంచం మొత్తం ఏకమవుతుంది. ఒక నగరంలా తలపిస్తుంది. ఏది ఏమైనప్పటికి ప్రపంచంలో అనేక రకాల భాషలను మాట్లాడేవారు ఉన్నారు. మాట్లాడుతున్నారు. కాని ప్రపంచంలో ఎక్కడ ముసల్మానులు ఉన్నాకూడ, ఏ జాతి ముసల్మానులైనా కూడ వారందరు ఖుర్ఆన్ కరీంను మాత్రం అరబిభాషలోనే పారాయణం చేస్తుంటారు. అదే విధముగా ఐదు పర్యాయముల నమాజ్‌లలో కూడ అరబి భాషలోనే ఉచ్చరించే కార్యక్రమము కొనసాగుతుంది.

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ కరీం గోప్యతలు మరియు ఆంతర్యాలు పవిత్రులపైనే తెరుచుకుంటాయి. ఇందుకోసం పావనుల సామీప్యతల నుండి ప్రయోజనం పొందవలసిన అవసరం ఉన్నది. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే అల్లాహ్ తాలా అందించిన విద్యతో దైవానుగ్రహాన్ని పొందుతూ మనకు బోధనలు నేర్పించారు. కావున వాటిని మనం నేర్చుకోవాలి. అర్థం చేసుకోవాలి. ఈ బోధనలే మనకు విశ్లేషణలు. హుజూర్ (అ) గారి సూచనల ప్రకారమే ఆయా బోధనలను జమాఅత్ అహ్మదియ్య లిటరేచర్‌లలో పొందుపర్చడం జరిగింది. అనేక మంది తల్లిదండ్రులు " మా పిల్లలు పాఠశాలలో అనేక విషయాలు నేర్చుకొని వచ్చి ప్రశ్నిస్తున్నారు, వాటికి ఎలా సమాధానం ఇవ్వాలి? " అని ప్రశ్నిస్తుంటారు. ఒకవేళ మనం శ్రద్ధతో ఖుర్ఆన్‌ను పారాయణం చేసినప్పుడే, విశ్లేషణలను చదివినప్పుడే, ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా ఉన్నటు వంటి జమాఅత్ లిటరేచర్‌ను చదివినప్పుడే పిల్లల ప్రశ్నలకు తల్లిదండ్రులు సమాధానాలు ఇవ్వగలరు.

" ఖుర్ఆన్ బోధనలు, అనుచరులపై చూపిన ప్రభావం" అనే అంశంను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా అన్నారు:

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన సాన్నిహిత్యంను మరియు ప్రశంసించ బడునట్టి దైవ గ్రంథపు ప్రభావం వలన వారు అప్పటి వరకు తాము జీవించిన జీవితంను క్రూరమైన జీవితంగా , దుష్కార్యములతో నిండినదిగా గుర్తించగలిగారు. అందుకే వారు పరిశుద్ధమైన ఆత్మతో శక్తిని పొంది సత్కార్యములను ఒనరించుటకు ముందుకు కదిలారు. ఈ కారణంగానే అల్లాహ్ తాలా వారిని ఉద్దేశించి **వ అయ్యదహుం బిరూహిన్ మిన్‌హు (ముజాదిలహ్:23) అనగా అల్లాహ్ తాలా పరిశుద్ధమైన ఆత్మతో వారికి సహకారాన్ని అందించాడు** అని తెలిపాడు.

(చశ్మయే మఅరిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 424-425)

ఇది వారిపై చూపబడిన ఖుర్ఆన్ కరీం యొక్క ప్రభావం. ఫలితముగా వారు భువిపై నుండి ఎదుగుతూ ఆకాశంలో ప్రకాశించు నక్షత్రముల వలే మారిపోయారు. వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " వారిలో ప్రతి ఒక్కరు మీ కొరకు మార్గదర్శకులు " అని పేర్కొన్నారు.


(మిష్కాతుల్ మసాబిహ్, సంపుటి 3, పుట 1696)

బదర్ పాఠకుల కొరకు నేను చేయు దుఆ ఏమనగా, అల్లాహ్ తాలా ఖుర్ఆన్ పారాయణంను చేయు భాగ్యాన్ని, ఖుర్ఆన్ అర్థాలను అర్థం చేసుకునే భాగ్యాన్ని, ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగా తమ జీవితాలను జీవించు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

ఇట్లు
మీ ఖలీఫా



خليفة المسيح الخامس




హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్.

## దైవ ఏకత్వపు సిద్ధాంతపు ప్రాధాన్యత మరియు వైభవము. ఖుర్ఆన్ కరీంలో అట్టి బోధనలు.

ఇస్లాం యొక్క ప్రాథమిక మరియు అంత్యత ప్రాధన్యత గల బోధన దైవ ఏకత్వం అనగా లా ఇలాహా ఇల్లల్లాహు. దీని అర్థమేమనగా అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేదు. మానవునికి మరొక మానవున్ని లేదా మరొక ప్రాణిని లేదా నదులను, కాలువలను, పర్వతాలను, రాళ్ళను, చెట్లను, కొమ్మలను పూజించుటకు ఏ మాత్రం అనుమతి లేదు. ఈ సృష్టి మొత్తానికి ఒకే ఒక సంరక్షకుడు ఉన్నాడు. ఒక్కడే దేవుడు ఉన్నాడు. ఒక్కడే సృష్టికర్త, అధికారి ఉన్నాడు. అతడు శాశ్వతముగా ఉన్నాడు, ఇక ముందు కూడ శాశ్వతముగా కూడ ఉంటాడు. ప్రతిది అంతమైపోవలసిందే. కాని అతనికి అంతం అనేది లేదు. దైవ ఏకత్వపు బోధనలతో నిండియున్న ఒకే ఒక గ్రంథము ఖుర్ఆన్ మజీద్. అల్లాహ్ తాలా ప్రపంచంలో ప్రవక్తల అవతరణ పరంపరను ప్రారంభించడానికి గల కారణం వారు ప్రజలను దైవ ఏకత్వంపై సుస్థిర పర్చడం మరియు అన్యారాధనను నామరూపాలు లేకుండా చేయడం. అల్లాహ్ తాలాకు తన ఏకత్వంపై చాలా గర్వము ఉన్నది. ఈ సృష్టి మొత్తాన్ని అతడు మానవజాతి ప్రయోజనాల కోసం సృష్టించాడు. మానవుని శారీరక, ఆధ్యాత్మిక అభ్యుదయాల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశాడు. అలాంటప్పుడు మానవుడు అట్టి సృష్టకర్తను వీడి అన్యారాధనకు పాల్పడడం ఎలా సమంజసం అవుతుంది. మానవుడు తన సృష్టి కర్తను మరిచిపోయి సూర్యుడిని, చంద్రుడిని మరియు నక్షత్రాలను పూజించడం ఎంతటి దౌర్భాగ్యకరం. మానవుడు టీని పదే పదే పొగుడ్తుంటాడు కాని, దానిని తయారు చేసిన వారిని మాత్రం మర్చిపోవడం,ఆతిథ్యం ఇచ్చిన వ్యక్తిని మర్చిపోయి వంటకాలను గుర్తుంచుకోవడం ఎంతటి మూర్ఖత్వం.

తల్లిదండ్రుల పట్ల వినయ విధేయతలను చూపించాలని అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో చాలా బలంగా చెప్పాడు. కాని అన్యారాధన విషయంలో మాత్రం వారి మాట వినకూడదని ఆదేశించాడు.

వ ఇన్ జాహదక అలా అన్ తుష్రిక బి మా లైస లక బిహి ఇల్మున్ ఫలా తుతీహుమా ఫిద్దునియా మఅరూఫ వ్వత్తబిఉ సబీల మన్ అనాబ ఇలయ్య సుమ్మ ఇలయ్య మర్జిఉకుమ్ ఫునబ్బిఉకుం బిమా కున్తుమ్ తఅమలూన్ (లుఖ్మాన్:16)

అనువాదం: వారు ఇరువురు కూడ నాకు భాగస్వామిని చేసుకొమ్మని నీతో జగడమాడినచో, దాని జ్ఞానము నీకు లేనిచో వారి ఇరువురికి విధేయత తెలుపకుము. వారి ఇరువురితో ప్రపంచ పద్ధతిలో సత్సంబంధముతో మెలుగుము. నా వైపు మొకరిల్లు వాని దారిననుస రించుము. తరువాత మీకు నావైపునకే తిరిగి రావలసి యున్నది. అప్పుడు నేను మీరు చేయుచున్న దంతయు మీకు తెలియజేయుదును.

మరల అన్కబూత్ అధ్యాయంలో కూడ ఇలాంటి బోధనలనే బోధించాడు. అనగా

వ వస్సయినల్ ఇన్సాన బి వాలిదయిహి హుస్న వ ఇన్ జాహదాక లితుష్రిక బి మా లైస లక బిహీ ఇల్మున్ ఫలా తుతీఇహుమా ఇలయ్య మర్జిఉకుం ఫునబ్బిఉకుం బిమా కున్తుం తఅమలూన్ (అన్కబూత్:9)

అనువాదం: తమ తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించుము అని మేముమానవునికి నిర్బంధ ఉపదేశమిచ్చియున్నాము. (ఇదియును) బొత్తిగా జ్ఞానములేని వానిని నాకు భగస్వామిని చేయమని వారు నీతో జగడమాడినచో వారి ఇరువురికి విధేయత తెలుపకుము. మీ తిరుగు రాక నా వైపునకే యుండును. మీరు చేయుచుండిన కార్యములను మీకు నేను తెలియజేయుదును.

అల్లాహ్ తాలా అన్యారాధనను అతి పెద్ద పాపముగా నిర్ధారించాడు. ఈ పాపం క్షమించరానిది. ఇది కాకుండా మిగిలిన మరే పాపమైనను అల్లాహ్ తాలా దానిని క్షమించివేయును. కాని అన్యారాధన అనే పాపమును మాత్రం ఎన్నడు క్షమించడు. ఎందుకనగా ఒక వ్యక్తి జీవితమంతయు అన్యులను యాచించువాడైనచో అతడు ఎలా అల్లాహ్‌ను యాచించగలడు. ఒకవేళ యాచించినా కూడ ఎందుకు ఇవ్వబడుతుంది. అన్యారాధన అతి పెద్ద పాపము అని తెల్పుచూ అల్లాహ్ తాలా ఇలా పేర్కొన్నాడు.

వ ఇజ్ ఖాల లుఖ్మాను ఇబ్నిహీ వ హువ య ఇజుహూ యా బునయ్య లా తుష్రిక్ బిల్లాహి ఇన్న ష్షిర్క లజుల్మున్ అజీమ్ (లుఖ్మాన్:14)

అనువాదం: లుఖ్మాన్ తన కుమారునికి ఉపదేశించునప్పుడు ఇట్లనెను. " ఓ నా ప్రియమైన కుమారుడా! అల్లాహ్‌తో భాగస్వాములను చేయకుము. నిశ్చయముగా అల్లాహ్‌కు భాగస్వాములుగా చేయుట ఒక గొప్ప అన్యాయము.

అల్లాహ్ తాలా అన్యారాధనను ఏ మాత్రం క్షమించు అనే విషయాన్ని మరికొన్ని చోట్ల ఈ విధముగా తెలియజేశాడు.

ఇన్నల్లాహ్ లా యఘ్ఫిరు అన్ యుష్రక బిహీ వ యఘ్ఫిరు మా దూన లిమన్ య్యషాఉ వమన్ యుష్రిక్ బిల్లాహి ఫఖదిఫ్తరా ఇస్మన్ అజీమా (అన్నిసా:49)

అల్లాహ్‌కు భాగస్వామిని చేసినచో అతడు నిశ్చయముగా క్షమించడు. దానికి తప్ప అతడు దలచినదంతయు క్షమించును. అల్లాహ్‌కు భాగస్వామిని చేసిన వాడు నిశ్చయముగా మహా పాపము చేసినవాడు.

ఇన్నల్లాహ్ లా యఘ్ఫిరు అన్న యుష్రక బిహీ వ యఘ్ఫిరు మా దూన జాలిక లిమన్ య్యషాఉ వమన్ యుష్రిక్ బిల్లాహి ఫఖద్ జల్ల జలాలన్ బయీద (అన్నిసా:117)

అనువాదం: అల్లాహ్‌కు భాగస్వామిని చేయుటను అతడు క్షమించడు. వారిని తప్ప అతడు కోరిన మిగిలిన వారిని అతడు క్షమించును. అల్లాహ్‌తో భాగస్వామిని చేర్చినవాడు నిశ్చయముగా సుదూర దుర్మార్గమునందు పడినవాడే.

(27వ పేజిలో చదవండి)

### విషయ సూచిక

సంపాదకీయం 1
పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీస్ 2
హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు: 3
దైవ ఉనికి నిదర్శనానికి పది ఆధారములు:
ఖులఫాల ప్రసంగ వచనాలు. 4
జుమా ప్రసంగం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 5
ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం ఖుర్ఆన్ కరీం సూక్తుల కోణంలో......... 9
పవిత్ర ఖుర్ఆన్ మరియు మహిళల హక్కులు............. 14
పవిత్ర ఖుర్ఆన్ - ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాల ఆధారముగా 19
దైవ ఏకత్వపు సిద్ధాంతపు బోధనల ప్రాధాన్యత మరియు వైభవము. ఖుర్ఆన్ కరీంలో అట్టి బోధనలు...... 27

# ఖుర్ఆన్ మజీద్ యొక్క వైభవోపేతమైన స్థాయి మరియు అంతస్థు.

## ఖుర్ఆన్ కరీం సూక్తుల ఆధారముగా......

**ఖుర్ఆన్ కరీం అసాధారణమైన గ్రంథము.**

قُلْ لَّئِنِ اجْتَمَعَتِ الْاِنْسُ وَالْجِنُّ عَلٰٓی اَنْ یَّاْتُوْا بِمِثْلِ هٰذَا الْقُرْاٰنِ لَا یَاْتُوْنَ بِمِثْلِهٖ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِیْرًا ﴿۸۹﴾ (بنی اسرائیل 89:)

అనువాదం: నీవు ఇట్లనుము: " మానవులు, జిన్నాతులు అందరు కలిసి, కొందరు, కొందరికి సహాయపడినను ఇట్టి ఖుర్ఆన్‌ను తీసుకరాలేరు." **(బనీ ఇస్రాయీల్:89)**

**ఖుర్ఆన్ కరీం అత్యుత్తమమైన మార్గదర్శకమును ఇచ్చునట్ట గ్రంథము.**

اِنَّ هٰذَا الْقُرْاٰنَ یَهْدِیْ لِلَّتِیْ هِیَ اَقْوَمُ وَیُبَشِّرُ الْمُؤْمِنِیْنَ الَّذِیْنَ یَعْمَلُوْنَ الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا كَبِیْرًا ﴿۱۰﴾ (بنی اسرائیل : 10)

అనువాదం: నిశ్చయముగా ఈ ఖుర్ఆన్ అన్నిటికంటే స్థిరముగానున్న (మార్గము) వైపు మార్గదర్శనము చేయును. సత్కర్మ లొనరించు విశ్వాసులకు ఇట్లు శుభవార్త నందించును. వారి కొరకు చాలా గొప్ప ప్రతిఫలము (విధించబడి) యున్నది. **(బనీ ఇస్రాయీల్:10)**

**ఖుర్ఆన్ కరీం విశ్వాసులకు స్వస్థతలను, అనుగ్రహమును అందించును.**

وَنُنَزِّلُ مِنَ الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِیْنَ ۙ وَلَا یَزِیْدُ الظّٰلِمِیْنَ اِلَّا خَسَارًا ﴿۸۳﴾ (بنی اسرائیل : 83)

అనువాదం: మేము ఖుర్ఆన్‌లో నుండి ఆరోగ్యము, విశ్వాసుల కొరకు అనుగ్రహమును అవతరింప జేయుదుము. అన్యాయవర్తులకది నష్టము తప్ప మరేదానిలో పెంచదు. **(బనీ ఇస్రాయీల్:83)**

**ఖుర్ఆన్ కరీం పారయణం చేయుటకు ముందు షైతాన్ నుండి అల్లాహ్ శరణమును అడుగుము.**

فَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ فَاسْتَعِذْ بِاللّٰهِ مِنَ الشَّیْطٰنِ الرَّجِیْمِ ﴿۹۹﴾ (النحل:99)

అనువాదం: కనుక నీవు ఖుర్ఆన్ చదువుచున్నప్పుడు ధిక్కరించబడిన షైతాన్ నుండి అల్లాహ్ శరణమును అడుగుము. **(అన్నహల్:99)**

**ఖుర్ఆన్ కరీం పారయణంను మౌనంగా శ్రద్ధతో వినవలెను.**

وَاِذَا قُرِئَ الْقُرْاٰنُ فَاسْتَمِعُوْا لَهٗ وَاَنْصِتُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ

అనువాదం: పవిత్ర ఖుర్ఆన్ పారయణం జరుగుచున్నప్పుడు, శ్రద్ధగా వినుడు, మౌనము వహించుడు. ఫలితముగా మీరు అనుగ్రహించ బడుదురు. **(ఆరాఫ్:205)**

**వజూ చేసుకొని ఖుర్ఆన్ కరీంను పారయణం చేయవలెను.**

اِنَّهٗ لَقُرْاٰنٌ كَرِیْمٌ ﴿۷۸﴾ فِیْ كِتٰبٍ مَّكْنُوْنٍ ﴿۷۹﴾ لَّا یَمَسُّهٗٓ اِلَّا الْمُطَهَّرُوْنَ ﴿۸۰﴾ (الواقعہ:78تا80)

అనువాదం:నిశ్చయముగా ఇదొక గౌరవప్రదమైన ఖుర్ఆన్. ఒక దాగి ఉన్న గ్రంథము నందు. పవిత్రులుగా చేయబడినవారు తప్ప దీనిని ఎవడు ముట్టుకోలేడు. **(వాఖిఅ:78-80).**

వివరణ: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా పేర్కొన్నారు: పవిత్ర ఖుర్ఆన్ స్పష్టముగా కూడ వున్నది. దాగిఉన్న గ్రంథము. దీని పఠనము ప్రతి సజ్జనుడు, దుర్మార్గుడు చేయవచ్చునున. కాని దాని గూఢముగా ఉన్న ఉత్తమోత్తమ 4 రహస్యములు కేవలము అల్లాహ్ వైపు నుండి పవిత్రులుగా చేయబడిన వారిపై బహిర్గత మొనర్చబడును.

## మహా ప్రవక్త (స) ప్రవచనాల ఆధారముగా......

**ఖుర్ఆన్ కరీం నేర్చుకోవడం మరియు నేర్పించడంలో ఉన్న ప్రాధాన్యత.**

عَنْ عُثْمَانَ بْنِ عَفَّانَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ : خَیْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْاٰنَ وَعَلَّمَهٗ۔

అనువాదం: హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీంను నేర్చుకునేవారు మరియు ఇతరులకు నేర్పించేవారు మీలో ఉత్తములు. **(బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్ బాబ్ ఖైరుకుం మన్ తఅల్లమల్ ఖుర్ఆన్)**

**ఖుర్ఆన్ కరీం ద్వారా స్వర్గంలో అత్యున్నత స్థాయిలు.**

قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ یُقَالُ لِصَاحِبِ الْقُرْاٰنِ اِذَا دَخَلَ الْجَنَّةَ اِقْرَاْ وَاصْعَدْ فَیَقْرَاُ وَیَصْعَدُ بِكُلِّ اٰیَةٍ دَرَجَةً حَتّٰی یَقْرَاَ اٰخِرَ شَیْءٍ مَعَهٗ-

అనువాదం: హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కంఠస్థులు స్వర్గములో ప్రవేశించినప్పుడు వారితో మీరు ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తూ ఉండండి, అత్యున్నత స్థాయిలను పొందుతు ఉండండి అని వారికి తెలుపబడును. కావున వారు ఖుర్ఆన్ కరీం పారాయణం చేస్తూ ఉంటారు. ఫలితముగా వారి స్థాయిలు అత్యున్నత స్థాయికి చేరుతుంటాయి. అలా వారు వారికి గుర్తున్న అధ్యాయముల చివరి సూక్తి వరకు పారాయణం చేసే వరకు కూడ వారు అత్యున్నత స్థాయిలను పొందుతూనే ఉంటారు.
**(సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ అదబ్, బాబ్ సవాబుల్ ఖుర్ఆన్)**

**ఖుర్ఆన్ కరీం అసాధారణమైన గ్రంథం.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِیَ اللّٰهُ عَنْهُمَا قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ : اِنَّ الَّذِیْ لَیْسَ فِیْ جَوْفِهٖ شَیْءٌ مِّنَ الْقُرْاٰنِ كَالْبَیْتِ الْخَرِبِ

అనువాదం: హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరికైతే ఖుర్ఆన్ కరీం యొక్క ఏ చిన్న అధ్యాయము కూడ గుర్తుకు లేదో వారు పాడుబడిన గృహముతో సమానం.
**(తిర్మిజి ఫజాయిలుల్ ఖుర్ఆన్ బాబ్ మన్ ఖరఅ హరఫన్)**

**ఖుర్ఆన్ కరీం అసాధారణమైన గ్రంథం.**

لَا حَسَدَ اِلَّا فِیْ اثْنَتَیْنِ رَجُلٌ اٰتَاهُ اللّٰهُ الْقُرْاٰنَ فَهُوَ یَتْلُوْهُ اٰنَآءَ اللَّیْلِ وَاٰنَآءَ النَّهَارِ وَرَجُلٌ اٰتَاهُ اللّٰهُ مَالًا فَهُوَ یُنْفِقُهٗ اٰنَآءَ اللَّیْلِ وَاٰنَآءَ النَّهَارِ

అనువాదం: ఇద్దరు వ్యక్తులపట్ల ఈర్ష పడవచ్చును. ఒకరు అల్లాహ్ తాలా ఒకరికి ఖుర్ఆన్ కరీం వంటి అనుగ్రహాన్ని అందించగా, అతడు రాత్రింభవళ్ళు వివిధ సమయాలలో పారాయణం చేస్తుండే వ్యక్తి. మరొకరు అల్లాహ్ తాలా ఒకరిని సుస్సంపన్నుడిగా అనుగ్రహించినప్పుడు అతడు రాత్రింభవళ్ళు దైవ మార్గంలో ఆ సంపదను ఖర్చు చేయు వ్యక్తి. **(బుఖారి కితాబు త్తౌహిద్, బాబ్ ఖౌలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం రజులున్ ఆతహుల్లాహుల్ ఖుర్ఆన ఫహువ యఖూము బిహీ)**

## ఖుర్ఆన్ కరీంకు ఇతర మత గ్రంథాలపై ఉన్నటు వంటి ప్రాధాన్యత హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్రమైన ఉపదేశాల ఆధారముగా.

పవిత్ర ఖుర్ఆన్ మీకు ఎన్నో పవిత్రమైన ఆదేశాలిచ్చింది. మీరు అన్యారాధన నుండి పూర్తిగా దూరముండాలనేది వాటిలో ఒక ఆదేశము. అన్యారాధుడు ముక్తిమార్గంను పొందలేడు. మీరు అబద్ధమాడకూడదు. ఎందుకనగా అబద్ధము కూడ అన్యారాధనయే అగును.

చెడుచూపుతో, వ్యామోహపు ఆలోచనలతో పరస్త్రీలను చూడకూడదని, అలా కాకుండా ఇతర దృష్టితో చూసినచో తప్పులేదని ఇంజీల్ బోధించినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ మీకు బోధించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ పరస్త్రీలను మంచి దృష్టితోగాని, చెడు దృష్టితో గాని ఏమాత్రం చూడకూడదని ఆదేశిస్తుంది. ఎందుకనగా వారి వలన మీరు సన్మార్గమును విడిచెదరు. పైగా పరస్త్రీలు ఎదురుపడినప్పుడు తమ దృష్టిని నేలకు వాల్చుకోవాలని, వారిని గూర్చి గాని, వారి రూపు రేఖలను గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించకూడదని ఆదేశిస్తుంది. ఆ౦ తొలికరి జల్లులో ఎదుటి వ్యక్తి కనిపించిన విధముగా సన్నగిల్లిన చూపుతో చూడవచ్చును. అదే విధముగా మీకు మత్తు ఆవాహించునంత వరకు మధ్యం సేవించకూడదని ఇంజీల్ బోధించినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ బోధించడం లేదు. పైగా మీరు అసలు మధ్యపానమే చేయడకూదని నిషేదిస్తుంది. ఒకవేళ మధ్యపానం చేసినచో మీకు మీ దైవమార్గం లభించదని, దేవుడు మీతో సంభాషించడని, మలినముల నుండి మిమ్ములను పరిశుద్ధులుగా తీర్చిదిద్దడని కూడ హెచ్చరిస్తుంది. పైగా ఇవన్నియు షైతాన్ కృత్యాలని, వీటి నుండి తమను తాము రక్షించుకొమ్మని హితోపదేశం చేస్తుంది. అనవసరముగా మీ సోదరునిపై కోపమును ప్రదర్శించకూడదని ఇంజీల్ వలే పవిత్ర ఖుర్ఆన్ బోధించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ కేవలం తమ కోపమును అదుపులో పెట్టుకోవడమే గాకుండా ఇతరులతో తవా సౌబిల్ మర్హమతి (అల్ బలద్: 18)కి అనుగుణముగా నడుచుకొంటూ, ఇతరులు కూడ నడుచుకొనునట్లు ప్రోత్సహించమని, నీవు ఒక్కడివే ఇతరులపై ప్రేమను పంచకుండా, ప్రేమను పంచమని మీ సోదరులకు కూడ తెలియజేయమని ఆదేశిస్తుంది. మీ భార్య వ్యభిచారానికి పాల్పడినప్పుడు తప్ప మిగిలిన అన్ని తప్పిదాలను క్షమించివేయమని, వారికి విడాకులు ఇవ్వకూడదని ఇంజీల్ తెల్పినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ బోధించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ అత్తయ్యిబాతు లిత్తయ్యిబీనా (అన్నూర్:27) అని బోధిస్తుంది. అపవిత్రులు పవిత్రులతో ఉండలేరని పవిత్ర ఖుర్ఆన్ ఉద్దేశం. ఒకవేళ నీ భార్య వ్యభిచారానికి పాల్పడకున్నను పరపురుషులను వ్యామోహపు దృష్టితో చూస్తూ, వారితో అవకాశం కోసం ఎదురు చూస్తున్నచో, అప్పటి వరకు ఆమే శారీరకముగా కలుసుకోకున్నను, పర పురుషులకు తన నగ్నత్వము కనబడునట్లు వ్యవహరించినచో ఆమేపై వ్యభిచారపు వ్యాజ్యము మోపబడుతుంది. ఆమే పరపురుష ధ్యానురాలిగా, నీచురాలిగా, నీవు విశ్వసించునట్టి పవిత్ర దైవం పట్ల అయిష్టతను కనబర్చునట్టి మహిళగా భావించబడుతుంది. ఒకవేళ ఆమే తన వ్యవహారశైలిని మార్చుకొనని యెడల ఆమేకు విడాకులు ఇచ్చు అనుమతి నీకు గలదు. ఎందుకనగా ఆమే తన కర్మల దృష్ట్యా నీతో వేరుపడినది. ఇట్టిస్థితిలో ఆమే నీ అర్థాంగి కాజాలదు. కావున ఇకపై నీవు ఆమేతో వెఱ్ఱి వాని వలె జీవించ వలసిన అవసరం లేదు. ఎందుకనగా ఇకపై ఆమే నీ అర్థాంగి కాదు. ఆమే నీ శరీరంలో కుళ్ళిన ఒక అవయవము వంటింది. ఆ అవయమును కోసి పడవేయువలసినదే. లేనిచో అది మిగిలిన అవయువాలను కూడ కుళ్ళిపోవునట్లు చేయును. చివరికి నీవు మరణించెదవు. అదే విధముగా మీరు ప్రమాణాలు చేయకూడదని ఇంజీల్ వలే పవిత్ర ఖుర్ఆన్ మిమ్ములను నిలువరించడం లేదు. కేవలం నిష్ప్రయోజనమైన ప్రమాణాలు చేయకూడదని మాత్రమే బోధిస్తుంది. ఎందుకనగా కొన్ని విషయాలలో ప్రమాణంనే ప్రామాణికముగా తీసుకోవడం జరుగుతుంది. అల్లాహ్ తాలా ఒక ఆధారిత మాధ్యమమును వృధా చేయాలని భావించడం లేదు. దాని వలన అతని వివేకత కనుమరుగైపోతుంది. స్వాభావిక విషయమేమనగా మానవుడు ఏదేని వివాదంలో తన వైపు నుండి సాక్ష్యమును ప్రవేశపెట్టలేక పోయినప్పుడు ఆ వివాదంను పరిష్కరించుటకు దేవుని సాక్షిగా ప్రమాణం చేయవలసి ఉంటుంది. కావున ఆ సమయంలో దేవున్ని సాక్షిగా భావిస్తూ ప్రమాణం చేయడం జరుగుతుంది. అదే విధముగా ఏ చోటకూడ దౌర్జన్యమును ఎదురించకూడదని ఇంజీల్ వలే పవిత్ర ఖుర్ఆన్ మీకు బోధించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ ఈ విషయంలో జజాఉ సయ్యిఅతిన్ సయ్యిఅతున్ మిస్లుహా ఫమన్ అఫా వ అస్లహాఫ అజ్రుహు అల అల్లాహి. (ష్షురహ్: 41) అని బోధిస్తుంది. అనగా చెడుకు ప్రతీకారం మీకు జరిగిన చెడుకు సమానంగానే ఉండాలి, కాని ఎవరైతే క్షమించెదరో, తప్పిదములను మన్నించెదరో, ఈ క్షమాపణ వలన చెడు జరుగకుండా మంచి జరుగుచున్నచో అల్లాహ్తాలా అతని పట్ల హర్షంను వ్యక్తపర్చును. అతనికి అతని ప్రతిఫలములను అందించును. కావున పవిత్ర ఖుర్ఆన్ దృష్ట్యా అన్ని చోట్ల క్షమించడం సరికాదు, అన్ని చోట్ల శిక్షించడం సబబు కాదు. సమయస్ఫూర్తితో వ్యవహరించుకోవాలి. శిక్షించుటకు, క్షమించుటకు ముందు వారి జీవిత పూర్వపరాలను పరిగణించాలి. అంతేగాని విచ్చలవిడిగా ఉండకూడదు. ఇదే పవిత్ర ఖుర్ఆన్ ఉద్దేశం. తమ శత్రువులను ప్రేమించుము అని ఇంజీల్ వలే పవిత్ర ఖుర్ఆన్ బోధించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం వ్యక్తిగతంగా మీకు ఎవరు శత్రువులు ఉండకూడదు. అందరి పట్ల మీరు సమానమైన సానుభూతిని చూపించాలి. కాని నీ దేవుని శ్రతువు, నీ ప్రవక్త శత్రువు, దైవ గ్రంథ శత్రువులనే నీ శత్రువులుగా భావించ వలెను. కావున ఇలాంటి వారిని కూడ నీ దుఆలలో మరిచిపోకూడదు. మీరు వారి నడవడికను ద్వేషించాలి గాని, వారి వ్యక్తిత్వాన్ని కాదు. వారు చక్కదిద్ద బడుటకు ప్రయత్నించవలెను. ఈ విషయమును గూర్చి మరల ఇట్లు తెలిపెను. ఇన్నల్లాహా యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా (అన్నహల్: 91) అనగా అల్లాహ్ తాలా మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు. కేవలం మీరు మానవజాతితో న్యాయబద్ధముగా వ్యవహరించుము. వారు మీకు ఎలాంటి మంచిని తలపెట్టకున్నను అంతకు మించి వారికి మంచిని చేయుము. మరల అన్నింటిని మించి ఒక తల్లి తన పిల్లలతో వ్యవహరించునట్లుగా మీరు కూడ దైవ ప్రాణులతో వాస్తవానికి వారి స్వంత బంధువుల కన్న ఎక్కువ సానుభూతితో వ్యవహరించుము. ఎందుకనగా ఉపకారంలో స్వార్థమనే స్వభావం దాగి ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఉపకారం చేయువారు తమ ఉపకారమును గుర్తుచేస్తుంటారు. కాని తల్లి వలే స్వాభావికముగా ఉత్సాహంతో పుణ్యము చేయువారు ఎన్నడు కూడ తమ ఉపకారములను ప్రస్తావించరు. అందుకే పుణ్యకార్యములలో చివరి స్థాయి తల్లివలే స్వాభావిక ఉత్సాహంతో వ్యవహరించుట. కావున ఈ సూక్తి కేవలం మానవులకే పరిమితం కాకుండా దేవునితో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించుమని తెలియజేస్తుంది. దేవునితో న్యాయబద్ధముగా వ్యవహ రించడమనగా, అతని అనుగ్రహాలను గుర్తుచేసుకొంటూ అతని పట్ల విధేయతను కనబర్చుట. దేవునికి ఉపకారం చేయడమనగా, అతన్ని మనం చూస్తున్నట్లుగా ఖచ్చితమైన నమ్మకాని కల్గియుండడం. దేవునితో ఇయితా ఇజిల్ ఖుర్బా అనగా స్వర్గం లభిస్తుందనే ఆశతోగాని, నరకంలో వేయబడుతామనే భయంతో గాని కాకుండా ప్రేమతో, విధేయతతో అతనిని ఆరాధించడం. ఒకవేళ స్వర్గ నరకాలు లేకున్నను అతని పట్ల ఉన్నటువంటి అభిమానం, విధేయతలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా అతనిని ఆరాధించవలెను. మిమ్ములను శపించువారికి శుభములు కలుగాలని ఆశించుమని ఇంజీలు బోధిస్తుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం నీవు నీ స్వంతముగా ఏ ఆకాంక్షను కోరుకొనకుము అని బోధిస్తుంది. ఇలాంటి వ్యక్తితో ఏ విధముగా వ్యవహరించాలని దైవ తేజస్సుకు నిలయమైన నీ హృదయాన్ని ఫత్వా అడుగుము. ఈ శపించువాడు కరుణించబడుటకు అర్హుడని, ఆకాశంపై ఇతనిని ఎవరు శపించడం లేదని ఒకవేళ అల్లాహ్ తాలా మీ మనస్సుకు తెలియజేయబడినచో దేవునికి శత్రువు కాకుండా ఉండుటకై నీవు కూడ అతనిని శపించకుము. కాని ఒకవేళ నీ బుద్ధి అతడు మందబుద్ధివాడు కాదని గ్రహించినచో, ఆకాశంపై ఇతడు శపించబడువాడని నీ మనస్సుకు తెలియజేయబడినచో ఏ ప్రవక్త కూడ షైతాన్ కొరకు శుభములను ఆశించనట్లుగా నీవు కూడ అతని కొరకు శుభములను ఆశించకుము. ఏ ప్రవక్త కూడ షైతాన్ను శపించకుండా వదిలిపెట్టలేదు. కాని ఆ౦ నీవు మాత్రం ఒకరిని శపించుటలో తొందరపడకుము. ఎందుకనగా అపోహాలలో అనేకములు అవాస్తవములే. ఇలాంటి స్థితిలో అనేక శాపములు శపించువారికే వర్తిస్తాయి. జాగ్రత అడుగులు వేయుము. పూర్తి స్థాయిలో పరిశీలించిన తదుపరియే ఏదేని పనిని ప్రారంభించుము. దేవున్ని సహాయము ఆర్జించుము. ఎందుకనగా మీరు అంధులు. కావున పొరపాటున కూడ న్యాయబద్ధుడిని దౌర్జ్యన్యుడిగా, సత్యవంతుడిని అబద్ధీకుడిగా భావించకుము. ఇలా జరిగినచో నీ దేవుడి కోపానికి నీవే కారకుడవు అవుతావు. నీ సత్కార్యములన్నియు వ్యర్థమవగలవు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-29)**

## ఖుర్ఆన్ కరీంకు ఇతర మత గ్రంథాలపై ఉన్నటు వంటి ప్రాధాన్యత
## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖులఫాల ప్రసంగాల ఆధారముగా.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు:** నేను ప్రపంచానికి చెందిన అత్యధిక పుస్తకాలను చదివాను. చాలా ఎక్కువగానే చదివాను. కాని ప్రపంచంలోనే మహోత్తరమైన, మోక్షప్రదమైన, మధురానుభూతి నిండిన, దు:ఖమే దరికి రానివ్వని ఇలాంటి గ్రంథాన్ని ఎక్కడ చూడలేదు. దీనిని పదే పదే చదివిన, అధ్యాయణం చేసిన, అంశాలపై ఆలోచన చేసిన మనస్సు విసుగు చెందదు, మేదస్సు మందగించదు. ....... నేను మరల మీకు నమ్మకంతో తెల్పునదేమనగా, నా వయస్సు, నా పుస్తక పఠన స్వభావం, పుస్తకాల సేకరణ ఆకాంక్ష నాకు ఉన్న అనుభవం మరియు ముందుచూపు కారణం "ఇలాంటి గ్రంథము మరెక్కడ లేదు, దొరకదు" అని చెప్పడానికి ధైర్యాన్ని నింపుతున్నాయి. ఒకవేళ ఉన్నచో అది కూడ ఒక్కటే ఒక్కటి . ఆ ఒక్కటి ఏమిటి? జాలికల్ కితాబు లా రయిబ ఫీహి . ఎంతటి ప్రియమైన నామమం. నేను మరల మీకు నిజాన్ని చెబుతున్నాను. ఖుర్ఆన్ షరీఫ్ కాకుండా మరొక గ్రంథము ఇలా లేనే లేదు. దానిని ఎన్ని సార్లు చదివిన, ఏ విధముగా చదివిన, ఎంతగా ఆలోచించిన అంతగా మాధుర్యం, మనస్సుతృప్తి చేకూరుతాయి. మనస్సు విసుగు చెందుటకు బదులుగా ఇంకా సమయాన్ని వెచ్చించినచో బాగుంటుంది అని అనిపిస్తుంది. ఆచరించుటకు ఎంతో కొంత ఉత్సాహం కల్గుతుంది. మనస్సులో విశ్వాసం, నమక్మం, విజ్ఞానపు కేరటాలు ఎగిరి పడుతుంటాయి.

**(హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 1, పుట 34)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు:** ఖుర్ఆన్ కరీం మొత్తం ఆచరణయోగ్యమైనది. ఈ కారణం చేతనే తమ చివరి క్షణాల వరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్ఆన్ కరీం యొక్క అన్ని ఆదేశాలను పాటించారు. వాటిపై ఆచరింపజేశారు. మరోవైపు ఖుర్ఆన్ కరీం కూడ స్పష్టమైన పదాలలో తన రక్షణకు చెందిన సాక్ష్యాన్ని ఇస్తుంది. ఈ విషయం **ఇన్నా నహ్ను నజ్జల్నా జ్జిక్ర వ ఇన్నా లహు ల హాఫిజూన్** అనే సూక్తి ద్వారా తెలుస్తుంది. కావున ఇలాంటి ఘటనల ఆధారం ఉండగా మనం ఖుర్ఆన్ కరీంకు చెందిన కొన్ని సూక్తులు రద్దుచేయబడ్డాయని ఆలోచించలేము. .......అది తన ప్రస్తుత కూర్పు విధానంలో సంపూర్ణముగా, మరియు దివ్యముగా ఉన్నది. ఇస్లాం శత్రువులందరు కలిసి కూడ ఆ గ్రంథములో విభేదాలు ఉన్నట్లు నిరూపించదలచిన కూడ నిరూపించలేరు. నేను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చేయు ప్రకటన ఏమిటనగా ఒకవేళ ఏ విజ్ఞానవంతుడైన లేదా జమాఅత్ వ్యతిరేకుడైన ఖుర్ఆన్ కరంలో విభేదాలను నిరూపించినచో నేను కూడ తప్పకుండా ఖుర్ఆన్ కరీం ద్వారనే అట్టి విభేధాన్ని రద్దుచేస్తాను.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 101)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహు స్సాలిస్ రహ్మహుల్లాహ్ ఇలా తెలిపారు:**
అల్లాహ్ తాలా అన్ఆమ్ అధ్యాయంలో ఇలా తెల్పినాడు. **వ హాజా కితాబున్ అన్జల్నాహు ముబారకున్ ఫత్తబిఊహు వత్తఖూ లఅల్లకుమ్ తుర్హమూన్** అనగా ఈ ఖుర్ఆన్ ఎంత గొప్ప శుభప్రదమైన గ్రంథము, ఎంత గొప్ప శుభప్రధమైన ధర్మ శాస్త్రము. దైవ గ్రంథాల ప్రత్యేకతలన్నియు మరియు దైవ గ్రంథాల ప్రాథమిక సత్యనిదర్శనాలన్నియు పారుతూ ఈ గ్రంథములోకి వచ్చినట్లుగా ఉన్నది. కావున ఇప్పుడు మీరు ఈ శుభప్రధమైన గ్రంథాన్ని పరిపూర్ణముగా అనుసరించుము. (అత్తబిఊహు) దీని వలన మీకు రెండు ప్రయోజనాలు చేకూరును. మొదటి ప్రయోజనం మీరు అల్లాహ్ తాలా అభయంలోకి చేరుకుంటారు. ఫలితముగా అల్లాహ్ తాలా మీకు ఢాలుగా వ్యవహరిస్తాడు. ఆపై అతడు అన్ని రకాల దుష్ట దుర్మార్గ ఆలోచనలన్నింటిని నుండి మిమ్ములను కాపాడుతాడు. ఎందుకనగా ఈ శుభప్రదమైన గ్రంథమును అనుసరించకుండా నిష్టాపరతకు చెందిన సరైన మార్గాల అవగాహన లభించదు. వాటిపై నడిచినప్పుడే అల్లాహ్ తాలా యొక్క సంపూర్ణ రక్షణలోకి మానవుడు ప్రవేశించగలడు. రెండవ ప్రయోజనమేమనగా తుర్హమూన్ అనగా అల్లాహ్ తాలా యొక్క కరుణకు మీరు అర్హులు అవుతారు. ఆపై అతని అసంఖ్యాక అనుగ్రహాల ఫలితముగా మీరు శారీరక పరమైన మరియు ఆధ్యాత్మిక పరమైన సు:ఖప్రదమైన జీవితాన్ని పొందుతారు.

**(జుమా ప్రసంగం, 5 మే 1967)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ ఇలా తెలిపారు:**
ఖుర్ఆన్ కరీం మార్గదర్శనం చూపించు ఎంత గొప్ప గ్రంథమనగా, దాని నుండి మార్గదర్శనం ఆశించు ప్రతి ఒక్కరికి మొదటి నుండి చివరి అడుగు వరకు మార్గదర్శనమునకు చెందిన అన్ని రకాల విధి విధానాలను నేర్పిస్తూ ఉంటుంది. ప్రతి అడుగులో తోడుగా నిలుస్తుంది. ఇది ఎంత గొప్ప మార్గదర్శక గ్రంథమనగా ఇదిమార్గమధ్యలో ఉన్నటు వంటి అన్ని రకాల ఆపదల పట్ల అవగాహనను కల్గియున్నది. వేసే ప్రతి అడుగులో ప్రయాణికులకు మరియు అన్వేషకులకు ఎదురయ్యే ఇబ్బందులను గూర్చి పూర్తి అవగాహనను కల్గియున్నది. సన్మార్గమును పొందాలని తపించే బాటసారులకు మరియు ఖుర్ఆన్ కరీం నుండి సన్మార్గమును పొందాలనుకునేవారికి ఆపద సమయాలన్నింటిని గూర్చి హెచ్చరిస్తు ఉంటుంది. ఆ ఆపదల నుండి బయట పడు మార్గాలను కూడ నేర్పుతూ ఉంటుంది. నూతన ఉత్సాహంను ఉత్తేజంను నింపుతుంది. మొత్తానికి సన్మార్గంలో నడిచేవారిని ఈ గ్రంథము ఒక్క క్షణం కూడ వదిలిపెట్ట కుండా తోడుగా ఉంటుంది. మనం ఈ కోణం దృష్ట్యా ఖుర్ఆన్ కరీంను అధ్యాయణం చేసినచో హస్బునా కితాబుల్లాహి (నాకు ఈ దైవ గ్రంథమే చాలును) అనే పదంలోని భావం అర్ధమవుతుంది. వాస్తవమేమనగా మార్గదర్శకంను పొందాలని ప్రయత్నించువారికి, పూర్తి స్వచ్ఛతతో, నిష్టాపరతతో మరియు పట్టుదలతో ఆ గ్రంథము తెల్పిన మార్గములపై నడుస్తాము అని సంకల్పించుకునే స్వచ్ఛమైన ధార్మిక ప్రజల కొరకు ఈ గ్రంథము అన్ని విధాలుగా సరిపోతుంది. దీని తరువాత మరే ఇతర గ్రంథాల అవశ్యకతయే ఉండదు.

**(ఖుత్బాతే తాహిర్, సంపుటి 2, పుట 579)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:** ఖుర్ఆన్ కరీం బోధనలను అన్ని రకాల బోధనలు మరియు జీవిత సోపానాల సమ్మేళనములు. అత్యున్నత ఆధ్యాత్మిక సోపానపు ప్రామాణికతతో కూడిన బోధనలనిస్తుంది. ఉన్నత సుగుణాలను గూర్చి బోధిస్తుంది. సాధారణ పరిజ్ఞానమును మరియు ఉన్నతమైన అవగాహనగల పరిజ్ఞానము గల వారి అందరికి నేర్పిస్తుంది. ఇందులో మరొక ప్రత్యేకత ఉన్నది. ఒకవేళ మీకు ఇందులో ఏదేని అంశం అర్థం కానిచో దానిపై ఆరోపణలు చేయకుండా మీ అవగాహనను అనుసరించి నడుచుకోండి. ఖుర్ఆన్ బోధనలు మానవ స్వభావానికి అనుగుణంగానే ఉన్నాయి. కాని వాటిని అర్థం చేసుకోవడానికి పరిశుద్ధమైన మనస్సు తప్పకుండా కావాలి. ఒక ఆసక్తి కూడ తప్పకుండా కావాలి. నేడు అహ్మదియ్యా జమాఅత్ ఒక్కటే ఖుర్ఆన్ యొక్క భావాలను, అర్థాలను ఆ పవిత్రమైన గ్రంథము నుండి సేకరిస్తూ ప్రపంచానికి తెలియ జేస్తుంది. కావున రండి! ఈ గ్రంథము నుండి ఆ అట్టి విజ్ఞానమును, అవగాహనను పొందండి. అల్లాహ్ తాలా ప్రజలకు వివేకాన్ని ప్రసాదించు గాకా! మరియు అల్లాహ్ తాలా హెచ్చరించిన శిక్షల నుండి సురక్షితముగా ఉందురు గాకా!.

**(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 6, పుట 96)**

నేటి విద్యావంతులు అవిష్కరిస్తున్న నేటి ప్రతి అవిష్కరణ అల్లాహ్ తాలా యొక్క అంతిమ ధర్మగ్రంథములో ఆది నుండే అట్టి అవిష్కరణకు చెందిన అంచనా ఉన్నది. ఒక విధముగా చెప్పదలచినచో స్పష్టముగా ఉన్నది. నేడు మానవులు రచిస్తున్న ఈ పుస్తకాలు అట్టి గ్రంథముతో ఏవిధముగా పోటి పడ గలవు?. మీరు ఇలాంటి గ్రంథాన్ని తీసుకరాలేరు, ఇలాంటి ఒక సూక్తిని కూడ తయారు చేయలేరు అనేది అల్లాహ్ తాలా యొక్క చాలెంజ్. కావున ప్రళయ కాలం వరకు కొనసాగు నట్టి వైభవోపేతమైన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహు అలైహి వసల్లం పై అవతరించినటు వంటి మహోన్నతమైన గ్రంథము ఇది.

**(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 6, పుట 35)**

**ఖుర్ఆన్ కరీంను ఒకసారి పూర్తి చేయించిన తరువాత తల్లిదండ్రులు మరల పిల్లలతో క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారాయణం చేయించాలి మరియు పర్యవేక్షించాలి.**

**తల్లి దండ్రులు ఖుర్ఆన్ కరీం పారాయణం చేస్తూ ఆదేశాలను శ్రద్ధతో గమణించడంను అలవాటు చేసుకున్నప్పుడే పిల్లలలో కూడ ఖుర్ఆన్ పట్ల ప్రేమాభిమానాలు పెరుగుతాయి.**

**ఖుర్ఆన్ కరీంను నిజముగా గౌరవించడం, అభిమానించడం అనగా అందులో ఉన్న ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించడం. అందులో ఉన్నటు వంటి ధర్మబద్ధతలను, అధర్మబద్ధతలను జీవితంలో భాగంగా మార్చుకోవడం.**

**ఖుర్ఆన్ కరీం ధర్మశాస్త్రమునకు అనుగుణముగా ఆచరించినప్పుడే అవి మనకు ప్రయోజనాన్ని కల్గిస్తాయి మరియు మోక్షాన్నిస్తాయి. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకోనిచో మనకు ఎలాంటి ప్రయోజనాన్ని కల్గించదు. కేవలం పారాయణం చేయడం, ఆచరించకపోవడం వలన మోక్షము లభించదు.**

**మనం ఖుర్ఆన్ కరీంను అర్థం చేసుకొనుటకు ఎక్కువగా ప్రయత్నించాలి. అందులోని ఆదేశాలను పాటించుటకు ప్రయత్నించాలి. అప్పుడే మన గృహాలు స్వర్గసీమలను తలపిస్తాయి. మన సమాజంలో మన పరిసరాలలో కూడ మనం మన ప్రచార హక్కును చెల్లించిన వారము అవుతాము.**

**ఖుర్ఆన్ కరీంలో పేర్కొనబడిన అన్ని సత్కార్యములను, పుణ్యపనులను అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను.**

**ఖుర్ఆన్ కరీం ప్రత్యేక సంచిక సందర్భముగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి 16, డిసంబర్ 2011 నాటి ప్రసంగం సంక్షిప్తముగా.**

మాషా అల్లాహ్ సాధారణముగా మన పిల్లలు చిన్న వయస్సులోనే ఖుర్ఆన్ కరీం పారాయణంను పూర్తి చేస్తుంటారు. మా పిల్లలు త్వరగా ఖుర్ఆన్ పారాయణంను పూర్తి చేయాలని ఆందోళన చెందే తల్లులు ఇందు కోసం చాలా కృషి చేస్తుంటారు. ఈ దేశ మరియు విదేశాల పర్యటనలకు నేను వెళ్ళినప్పుడు అక్కడి పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు నా ముందు వారి పిల్లలతో ఖుర్ఆన్ కరీంను చదివించి ఆమీన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆశిస్తుంటారు. కాని ఈ క్రమంలో నా దృష్టికి వచ్చిన విషయం ఏమిటనగా, మొదటి ఖుర్ఆన్ కరీం పారాయణంను పూర్తి చేయించడం కోసం చేసినంత కృషి, పట్టుదల ఆసక్తి, శ్రద్ధ ఆ మొదటి సారి పారాయణం తరువాత మరల రెండవసారి పారాయణం చేయించడంలో గాని, క్రమం తప్పకుండా నిరంతరం పారాయణం చేయించడంలో ఏమాత్రం చూపడం లేదు. ఎందుకనగా నేను వారిని మీరు క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నారా? అని అడిగినప్పుడు (కొందరు చదివే విధానం వలన తెలిసిపోతుంది) సాధారణముగా ప్రతి రోజు ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నాము అనే అనుకూల సమాధానం రావడం లేదు. నిజానికి తల్లిదండ్రులు ఒకసారి ఖుర్ఆన్ కరీం పారాయణం పూర్తి చేయించిన తరువాత కూడ అంతే శ్రద్ధను పర్యవేక్షణను కొనసాగించాలి. అంతేగాకుండా పిల్లలు ప్రతిరోజు ఖుర్ఆన్ కరీం పారాయణంను చేయాలనే చింతన తల్లి దండ్రులకు ఉండాలి. కావున మీ చింతనను కేవలం మొదటిసారి వరకే పరిమితం చేయకూడదు. తరువాత కూడ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తు ండాలి. నిజానికి మొదటి సారి ఖుర్ఆన్ కరీం పారాయణం చేయడం, పారాయణంను పూర్తి చేయడం చాలా మంచి అలవాటే. కొందరు తల్లులు 5, 6 సంత్సరాల వయస్సులోనే తమ పిల్లలతో ఖుర్ఆన్ పారాయణంను పూర్తి చేయిస్తారు. నిశ్చయముగా ఇది కష్టంతో కూడిన పనియే. కాని నేను ముందు తెల్పినట్లుగా క్రమం తప్పకుండా పారాయణం చేస్తుండాలి. ఇది కూడ తప్పనిసరి. కొన్ని రోజుల క్రితం ఒక మహిళ నాకు ఒక లేఖ వ్రాసింది. అందులో మా తల్లిగారిని గూర్చి వ్రాసారు. వారు ఆ లేఖలో ఒక విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పటి వరకు నేను వారు చెప్పిన విషయం వలన నేను వారికి కృతజ్ఞతలు తెల్పుతూనే ఉంటాను. ఆ విషయమేమనగా ఒకసారి నేను ఖుర్ఆన్ పారాయణంను ఒకసారి పూర్తి చేసిన నా కూతురిని బహుశా కుమారుడిని తీసుకవెళ్ళాను. ఆపై ఈ పిల్లలు 6 సంవత్సరాల వయస్సులోనే ఖుర్ఆన్ పారాయణం చేశారని నేను ఎంతో గర్వంగా చెప్పాను. అందుకు వారు ఇలా అన్నారు. 5, సంవత్సరాలు, 6 సంవత్సరాల వయస్సులో ఖుర్ఆన్ పారాయణంను పూర్తి చేయడం అంత గొప్ప మహత్యమేమి కాదు. మీరు మీ పిల్లల మనస్సులో ఖుర్ఆన్ పట్ల ఎంతగా ప్రేమను నింపారో చెప్పండి! అని అడిగారు. కావున వాస్తవం కూడ ఇదే. ఖుర్ఆన్ కరీంను నేర్పించడంతో

పాటు ఖుర్ఆన్ కరీం పట్ల ప్రేమను కూడ కల్పించాలి. అప్పుడే పిల్లలకు పారాయణం చేయాలనే ఉత్సాహం కల్గుతుంది. మనం జీవనం కొనసాగిస్తున్నటు వంటి ఈ కాలంలో, సమయంలో పిల్లలకు విభిన్నమైన కోరికలుంటున్నాయి. టీ.వి, ఇంటర్నెట్, ఇతర పుస్తకాలను చదవడం వంటివి. వాటి పట్ల ఉత్సాహం ఉన్న సమయంలో పిల్లలు స్వయముగా ఉదయం వేళ క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారాయణం చేయడం, అనువాదంను చదవడం వంటివి చేసినచో అవి ఖుర్ఆన్ కరీం యొక్క ప్రాధాన్యతను తెలియపరుస్తాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ అంశంవైపు ఈ విధముగా శ్రద్ధను చూపించారు. అనగా నేటి కాలంలో విభిన్న అభిరుచులు కల్పించునట్టి సామాగ్రి ఉన్నది, రకరకాల ఆసక్తిని పెంచునట్టి పుస్తకాలున్నాయి. రకరకాల పరిజ్ఞానాలను వెలుగులోకి తీసుకవస్తున్నారు. ఇలాంటి సమయంలో ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయడం వైపు మనం ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. ఈ అంశం వైపు మనం శ్రద్ధను చూపాలి. కావున ఖుర్ఆన్ కరీంను నేటి కాలంలో పారాయణం చేయడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులు ఖుర్ఆన్ కరీం పారాయణం చేయడం, అర్థాన్ని శ్రద్ధతో అర్థం చేసుకోవడం వంటి అలవాట్లను అలవర్చుకున్నచో పిల్లలలో కూడ ఖుర్ఆన్ కరీం పట్ల అభిమానం గౌరవం కల్గుతుంది. ప్రతి ఇంట్లో ఉన్నవారందరు ఉదయం వేళ ఫజర్ నమాజ్ తరువాత లేదా ప్రస్తుతం చలి కాలం కావున నమాజ్ ఆలస్యంగా అవుతుంది కావున నమాజ్ కంటే ముందే క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారాయణం చేసినచో ఆ ఇళ్ళు ఖుర్ఆన్ కరీం వలన శుభప్రదమవుతుంది. పిల్లలకు కూడ ఖుర్ఆన్ పారాయణం వైపు శ్రద్ధ పెరుగుతుంది. పిల్లలు కూడ ఒక విశ్వాసిలో ఉండవలసిన ఆయా సత్కార్యాపు మార్గాలపై నడుస్తారు. వారు పెరిగి పెద్దవారైన కొద్ది వారి మనస్సులో ఖుర్ఆన్ పట్ల గౌరవం, అభిమానం పెరుగుతుంటాయి. ఒకవేళ మనం శ్రద్ధతో క్రమం తప్పకుండా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేసినచో ఆయా కుటుంబాలలో అల్లాహ్ తాలా ప్రీతి కొరకు భార్య భర్తల మధ్య ప్రేమానురాగాలు పెరగడం, అదే విధముగా ఆయా కుటుంబాల పిల్లలు కూడ జమాఅత్ ప్రయోజనకరమైన వారుగా నిలవడం వంటి దృశ్యాలు మనలో ప్రతి ఒక్కరికి కనిపిస్తుంటాయి. పిల్లల క్రమ శిక్షణ కూడ ఉన్నతమైన రీతిలో ఉంటుంది. ఒక అహ్మదీయుడు తన జీవితంలో ఈ సాధన కోసమే పూర్తి స్థాయిలో కృషిచేయాలి, ప్రయత్నించాలి.

నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ ప్రత్యేకతనే మనలో నెలకొల్పడానికి ప్రయత్నించారు. ఖుర్ఆన్ కరీంకు ప్రపంచంలోనే అత్యున్నతమైన సముచిత స్థానాన్ని కల్పించేవారిగా, ఏ ఇతర వస్తువులకు ఇవ్వనంత గౌరవాన్ని ఖుర్ఆన్ కరీంకు ఇచ్చేవారిగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే హుజూర్ (అ) అవతరించారు. సాధారణముగా అహ్మదీయేతరులు ఖుర్ఆన్ కరీంను అందమైన వస్త్రములో చూట్టి, అందమైన అలమారిలో దాచి, అందమైన డబ్బాలలో కప్పిపెట్టి గౌరవంచినట్లుగా మనం కూడ ఖుర్ఆన్ కరీంను గౌరవాన్ని అదే స్థాయికి పరిమితం చేయకూడదు. ఖుర్ఆన్ కరీంను అభిమానిచడం, ఖుర్ఆన్ కరీం ఆదేశాలను పూర్తి స్థాయిలో ఆచరించుటకు ప్రయత్నించడమే ఖుర్ఆన్ కరీంకు అసలైన గౌరవాన్ని ఇవ్వడం అనబడుతుంది. అందులోని అనుమతులను, నిషేధాలను తమ జీవితంలో భాగంగా మార్చుకోవాలి. ఏయే పనుల నుండి అల్లాహ్ తాలా మానవున్ని నిలవరించాడో అట్టి పనుల నుండి దూరంగా ఉండాలి. ఏయే పనులను చేయమని అల్లాహ్ తాలా ఆదేశించాడో ఆయా పనులను ఆచరించుటకు తమ పూర్తి శక్తి సామర్థ్యముల మేరకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా భయాన్ని మనస్సులో కల్పించుకొని ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక చోట్ల తమ పుస్తకాలలో, తమ సమావేశాలలో, మల్ఫూజాత్‌లో ఖుర్ఆన్ కరీం యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. మరియు ఆయా విషయాలను గూర్చి వివరించారు. ఒక అహ్మదీయునిలో, ఒక బైఅత్ చేసిన వ్యక్తిలో ఉండవలసిన లక్షణాలను గూర్చి వివరించారు. కావున మనం మన ఇళ్ళను ఖుర్ఆన్ కరీం పారాయణంతో నింపుకోవలసిన అవసరం ఉన్నది. ఖుర్ఆన్ ఆదేశాలను అర్థం చేసుకోవడానికి ఖుర్ఆన్ కరీం పారాయణంతో పాటు అనువాదంను కూడ చదువాలి. ఇళ్ళలో పిల్లల ముందు ఖుర్ఆన్ కరీం పారాయణంతో పాటు, అనువాదంను అర్థం చేసుకోవడం కోసం చర్చించుకోవడానికి ప్రయత్నించాలి. కేవలం పారాయణం ఒక్కటే చేయకూడదు. ఖుర్ఆన్ కరీంలో ఉన్నటు వంటి చిన్న చిన్న విషయాలను గూర్చి పిల్లల ముందు చర్చించుకోవాలి. ఫలితముగా పిల్లలలో కూడ ఆసక్తి పెరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్ మరియు ఖుర్ఆన్ అనువాదంను చదవడం, అర్థం చేసుకోవడం కూడ తప్పనిసరి అని తెలిపారు. అదే విధముగా అరబి లిపిని చదవకుండా కేవలం అనువాదంను చదవడం సరికాదని కూడ చెప్పారు. వారు (అ) ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ కరీం యొక్క అనువాదంనే చదవాలి అని నేను ఫత్వా ఇవ్వడం లేదు. దీని ద్వారా ఖుర్ఆన్ మహత్యములు కనుమరుగైపోతాయి. ఏ వ్యక్తి అయితే ఇలా అంటాడో (అనగా కేవలం అనువాదం చదివినచో సరిపోతుంది) అతడు ఖుర్ఆన్‌ను ప్రపంచంలో లేకుండా చేయాలని భావిస్తున్నాడని అర్థం."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 265, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా).

ఇది ఖుర్ఆన్ కరీం యొక్క మహత్యం. నేటి వరకు ఈ ఖుర్ఆన్ తన అసలైన రూపంలో ఉండడం ఇది చాలా గొప్ప మహత్యం. అల్లాహ్ తాలా స్వయముగా ఇలా ప్రకటించాడు. ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర వ ఇన్నా లహూ లహాఫిజూన్ (అల్ హిజర్:10) నిశ్చయముగా మేము ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము. మరియు ఖచ్చితముగా మేము ఈ గ్రంథాన్ని కాపాడుకుంటాము.

ఈ మహాద్భుతం అనగా ''హజ్రత్ మసీహ్ మౌవూద్ అలలైహిస్సలాతు వస్సలాం తెల్పినట్లుగా ఖుర్ఆన్ కరీం నేటి కాలం వరకు అసలైన అరబి లిపిలోనే ఉన్నది'' ను ఎంత కరుడుగట్టిన విమర్శకుడైన , ఎంత ఇస్లాం బద్ధశత్రువైన కూడ ఖుర్ఆన్ కరీం దాని అసలైన రూపంలోనే, అసలైన స్థితిలోనే నేటి వరకు ఉన్నదని అంగీకరించకుండా ఉండదు. ఒకవేళ అనువాదంను మాత్రమే చూసినచో అనువాద విషయంలో ఒకరికి మరొకరికి చాలా వ్యత్యాసం ఉన్నది. ఇలాంటి సమయంలో మనం మన అనువాదంను ప్రపంచం ముందుకు తీసుకవచ్చినచో ఈ అనువాదం ఇతర అనువాదాల కంటే చాలా భిన్నముగా ఉన్నదని అంగీకరిస్తారు. ఎందుకనగా ఇతరుల అనువాదం సరిగా లేదు. ఇస్లాంపై ఆరోపణలు చేయునట్టి ఒక ప్రముఖ ఫాద్రీ అమెరికాలో ఖుర్ఆన్ కరీంకు చెందిన కొన్ని అనువాదాలను చదివి (కేవలం అనువాదాలనే చదివాడు, అరబి లిపిని చదవలేదు, అరబి సూక్తులను చదవలేదు) ఇస్లాం ఇలా బోధిస్తుంది, ఇలా బోధిస్తుంది.ఖుర్ఆన్ ఇలా బోధిస్తుంది అని ప్రచారం చేశాడు. కాని అతనికి మనం మన తఫ్సీర్‌ను పంపినప్పుడు అందుకు సమాధానంను కూడ అతడు పంపించాడు. పదే పదే ప్రశ్నించడం వలన అతడు నేను అనువాదంగా వ్రాసినవి కూడ ముసల్మానులు అనువాదం చేసిన అనువాదాలే అని సమాధానంను పంపించాడు. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే మనకు అనువాదం ద్వారా అరబి సూక్తులకు సమీపంగా తీసుకవచ్చారు. ఆయా సూక్తులకు సరైన అర్థాలను, భావాలను నేర్పించారు. ఇక్కడ మరొక విషయాన్ని ప్రస్తావించదలిచాను. కొన్ని రోజుల క్రితం ఒక విమర్శకుడు అహ్మదియ్య జమాఅత్ పై ఈ విధముగా విమర్శణ చేశాడు. అతడు ఇలా అన్నాడు. ఒకవేళ మిర్జా సాహెబ్ ప్రవక్త అయినచో వారు తమ సమాజీకులకు మీరు ఇమాం అబూ హనీఫా రహ్మను అనుసరించండి అని ఎందుకు తెలిపారు?. ఇందుకు సమాధానం కూడ హుజూర్ (అ) గారి రచనలలో అనేక చోట్ల గలదు. వారు (అ) ఎక్కడ కూడ ఖచ్చితముగా వారిని

అనుసరించండి అని చెప్పలేదు. కాని ఖుర్ఆన్ కరీంను ఆధారం చేసుకొని మాట్లాడుతాను. ఇదొక ఆధారం. ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను ఒక సమావేశంలో "హనఫీ వర్గీయులు కేవలం అనువాదం చదివినచో చాలు అని భావిస్తారు కదా!" అని అడుగగా, అందుకు హుజూర్ (అ) ఈ విధముగా సమాధానం ఇచ్చారు. " ఒకవేళ ఇది ఆ గొప్ప ఇమాం యొక్క అభిమతం అయినచో వారు తప్పు చేశారు". (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 265, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా).

వారి అట్టి అభిమతం తప్పు. నిస్సందేహముగా వారు ఇమామే. వారు ఇస్లాంకు చాలా గొప్పసేవలను అందించారు. అనేక సమస్యలకు పరిష్కారాలను సమకూర్చారు. కాని ఒకవేళ వారు ఇలా అనగా కేవలం అనువాదం చదివినచో చాలు అని చెప్పినచో అది తప్పుడు అభిమతం అవుతుంది.

మొత్తానికి అల్లాహ్ తాలా నేటికాలంలో ఖుర్ఆన్‌కరీంను పూర్తి స్థాయిలో కాపాడడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అవతరింపజేశాడు. వారు (అ) తమ జమాఅత్‌కు ఖుర్ఆన్ కరీంను అర్థం చేసుకోవాలని, దానిని అమితముగా అభిమానించాలని అనేక చోట్ల ఉపదేశించారు. ఈ క్రమంలో హుజూర్ (అ) ఒకచోట ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ సృష్టి ధర్మము మరియు మోక్ష మార్గమునకు ఆధారము. "(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 130, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా).

మొత్తానికి ఈ వాక్యపు పూర్వాపరాల విషయంలో ఒక చర్చయే కొనసాగుతుంది. హుజూర్ (అ) హజ్రత్ ఈసా అలైహిస్సలాతు వస్సలాం గారి మరణంను ఖుర్ఆన్ షరీఫ్ ద్వారా నిరూపించు చర్చ కొనసాగుతున్నది. కాని సాధారణముగా చూసిన కూడ ఖుర్ఆన్ షరీఫ్ సృష్టి ధర్మనియమాలను కల్గియున్నదని, ఫలితముగానే మోక్షానికి ఆధారమని కూడ నిరూపించడం జరిగింది. ఒకవేళ మనం చూసినచో ప్రాపంచిక పరంగా కూడ చట్టాలను తయారు చేసినంత మాత్రమున ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఆ చట్టాన్ని ఆచరించినప్పుడే, అందుకు అనుగుణముగా నడుచుకున్నప్పుడే ప్రయోజనం చేకూరుతుంది. అదే విధముగా ఖుర్ఆన్ కరీం చట్టాన్ని కూడ ఆచరించినప్పుడు, అందుకు అనుగుణముగా నడుచుకునప్పుడు మాత్రమే ప్రయోజనకరంగా మరియు మోక్షమార్గముగా నిలుస్తుంది. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకోనిచో మోక్షం కూడ లభించదు. ఖుర్ఆన్ ఆదేశాలను ఆచరించకుండా కేవలం పారాయణం చేసినంత మాత్రమునే మోక్షము లభించదు. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం లభించదు. అల్లాహ్ తాలా అనుగ్రహాలకు, బహుమతులకు మనం వారసులం కాలేము. అందుకే ఖుర్ఆన్ కరీం బోధనలను అర్థం చేసుకుంటూ అందుకు అనుగుణముగా తప్పకుండా నడుచుకోవాలి.

హుజూర్ (అ) మరొక చోట ఈ విధముగా తెలిపారు: " ఖుర్ఆన్ షరీఫ్ నిజమైన శుభములకు మూల చెలిమా మరియు మోక్షానికి మార్గమనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఖుర్ఆన్ షరీఫ్ ఆదేశాలపై నడుచుకోనివారిది స్వీయతప్పిదం. ఆచరించని వారికి చెందిన వారిలో నుండి ఒక వర్గీయులకు ఖుర్ఆన్‌పై విశ్వాసమే లేదు, ఖుర్ఆన్‌ను దైవ గ్రంథముగానే భావించరు. ఈ వర్గీయులు చాలా దూరం వెళ్ళిపోయారు. కాని విశ్వసించువారు మాత్రం ఖుర్ఆన్ దైవ గ్రంథమని, మోక్షానికి మార్గదర్శకమని నమ్ముతారు. ఒకవేళ అలాంటి వారు అట్టి ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోనిచో అది విచారించదగిన విషయం. వారిలో చాలా మంది తమ జీవితంలో ఒక్కసారి కూడ ఖుర్ఆన్ షరీఫ్‌ను చదవని వారే ఉన్నారు. కావున ఇలా దైవ గ్రంథము పట్ల అశ్రద్ధ, నిర్లక్ష్యంను చూపువారి పరిస్థితి ఎలా ఉన్నదనగా, ఒక వ్యక్తికి ఫలాన చెలిమా ఎంతో స్వచ్ఛమైనదని, తీయనైనదని, మరియు తాజాగా ఉన్నదని తెలిసినా, అంతేగాకా ఆ చెలిమ యొక్క నీరు అనేక రోగాలకు స్వస్థత చేకూర్చుతుంది, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది అని తెలిసినా, ఆ చెలిమను గూర్చిన ఖచ్చితమైన నమ్మకం ఉన్నా, అతనికి దాహం వేస్తున్న, అనేక రోగాలకు గురి అయ్యిఉన్నా కూడ ఆ వ్యక్తి ఆ చెలిమ వద్దకు వెళ్ళకుండా ఉన్నచో అతనిని ఎంతటి దురదృష్టవంతుడని, మూర్ఖుడని అంటారో చూడండి!. అతడు త్వరగా వెళ్ళి ఆ చెలిమ వద్ద నోటిని పెట్టి దాహం తీరునంత వరకు త్రాగవలసి ఉండెను, అతడు ఆ నీటి నుండి స్వస్థతను, తీయ్యదనాన్ని ఆస్వాదించవలసి ఉండాలి. కాని అతడు అట్టి విజ్ఞానం, నమ్మకంను కల్గి ఉన్నా కూడ ఏమిని తెలియని వ్యక్తి వలే దూరంగా ఉన్నచో ఎవరు ఏమి చేయగలరు?. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 140, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా).

అల్లాహ్ తాలా మనకు ఈ సందేశాన్ని మరియు ఆ బాధాతప్త పదాలను అర్థం చేసుకొని ఖుర్ఆన్ బోధనలను అచరించు భాగ్యాన్ని కల్పించుగాకా! ఖుర్ఆన్ ను అర్థం చేసుకోను భాగ్యాన్ని కల్పించుగాకా!. ఇవి ఖుర్ఆన్ బోధనలు అని తెలియజేస్తూ, మన సంతానాన్ని ఆయా ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగా నడిచేటట్లు చేసినప్పుడే మనం మన బైఅత్ యొక్క నిజమైన హక్కును చెల్లించిన వారము అవుతాము. నేను ముందుగా తెల్పినట్లుగా ఖుర్ఆన్ కరీం నిలువరించిన ప్రతి చెడు నుండి దూరంగా ఉండాలి. ఖుర్ఆన్ కరీం ఆదేశించిన ప్రతి సత్కార్యమును ఆచరించాలి. ఆచరించుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " విగ్రహారాధనను వీడి, నేను ఇక మహాత్ముడిని అయిపోయాను అని మానవుడు భావించడాన్ని మాత్రమే ఖుర్ఆన్ కరీం కోరుకోవడం లేదు. నిజానికి ఖుర్ఆన్ అత్యున్నత స్థాయికి చెందిన మహాత్యములు, సుగుణాలను మీకు అలవాటు చేయాలని కోరుకుంటుంది. అంతేగాకా మానవుల ద్వారా మానవ సమాజానికి ప్రయోజనం చేకూర్చు మరియు సానుభూతిని ప్రదర్శించు సత్కార్యములు, పుణ్యకార్యములు చేయు స్థితికి చేరాలని కోరుకుంటుంది. ఫలితముగా అట్టివారిని అల్లాహ్ తాలా అనుగ్రహించాలని కోరుకుంటుంది. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 208, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా )

అందుకే ఒకవేళ ఒక విశ్వాసి ఖుర్ఆన్ కరీంను నిజముగా అభిమానించినచో అట్టి ప్రామాణికి స్వయముగా తానే చేరుకోవడానికి ప్రయత్నిస్తాడు. తమ పిల్లలను కూడ ఆ స్థాయికి చేర్చడానికి ప్రయత్నిస్తాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినట్లుగా చెడు నుండి తప్పుల నుండి దూరంగా ఉండడం గొప్పకాదు. ఏ తప్పుడు పని చేయకుండ ఉండడం, ప్రతి దుష్టత్వం నుండి దూరంగా ఉండడం మహత్యం కాదు. అది మన లక్ష్యమే కాదు. మనం మన లక్ష్యాన్ని పెంచుకోవాలి. ఆ లక్ష్య సాధన కోసం ప్రయత్నించాలి. ప్రతి పురుషుడు, ప్రతి మహిళ, పిల్లలందరు ఇందుకు అనుగుణముగా ప్రయత్నించినప్పుడే ఒక పవిత్రమైన సమాజ స్థాపన ఏర్పడుతుంది. ఇస్లాం స్థాపించాలనుకున్న సమాజ స్థాపన జరుగుతుంది. ప్రతి రోజు ఖుర్ఆన్ కరీం మరియు ఇస్లాంపై ఆరోపణలు చేయు వారి నోటికి తాళాలు పడుతాయి.

ప్రస్తుతం ఇక్కడ ఇద్దరు మహిళలకు చాలా పేరు ఉన్నది. వారు ఇస్లామీయ నిబంధనలపై హద్దులు మీరి ఆరోపణలు చేస్తున్నారు. అనేక ప్రాంతాలలో వారు పర్యటిస్తూ ప్రసంగాలిస్తుంటారు. కొన్ని రోజుల క్రితం ఖుద్దాముల్ అహ్మదియ్య యు.కే యొక్క ప్రయత్నం వలన యుసిఎల్‌లో ఒక చర్చావేదిక నిర్వహించడం జరిగింది. ఒక విశ్వవిద్యాలయం వారు వారితో ఒక చర్చావేదికను నిర్వహించారు. ఆ కార్యక్రమములో ఆ ఇద్దరు మహిళలు తమ అలవాటు ప్రకారం తమ వైపు నుండి ఇస్లాంపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. కాని మన యువకులు ఒకరు పాకిస్తాన్‌కు చెందిన స్థానికుడు ప్రస్తుతం యు.కే జామిలో విద్యను అభ్యసిస్తున్నాడు, జామిఅ విద్యార్థి. మరొకరు ఆంగ్లేయ నూతన అహ్మదీయుడు. ఆ ఇద్దరు యువకులు బలమైన ఆధారాలతో ఖుర్ఆన్ కరీం సమాధానాలను, ఖుర్ఆన్ కరీం బోధనల అనుసారం ఇచ్చారు. ఇస్లామీయ నిజమైన బోధనల ప్రకారం ఇచ్చారు. అందుకు వారు పట్టలేని ఆగ్రహానికి గురైనారు. ఒక స్థాయిలో వారి

అభిమానులు కూడ వారు ఆరోపణలు చేయు విధానాలను చూసి విచారించ సాగారు. అలా మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్య యువకుల ద్వారా ఇస్లాం బోధనలు విజయాన్ని సాధించాయి.

అందుకే మనం ఖుర్‌ఆన్ కరీం బోధనలను చాలా బాగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అందుకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించాలి. అప్పుడే మన గృహాలు కూడ స్వర్గధాయముగా మారుతాయి. అంతేగాకుండా మనం మన పరిసరాల్లలో, సమాజంలో ప్రచారపు హక్కును నెరవేర్చిన వారలము అవుతాము.

ఖుర్‌ఆన్ కరీం యొక్క పారాయణం చేయు విధానంను గూర్చి నేర్పుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: "ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకుంటూ, గ్రహించుకుంటూ, శ్రద్ధతో చదవవలెను. హదీస్ షరీఫ్‌లో ఇలా గలదు. రుబ్బ ఖారిన్ యల్‌అన్‌హుల్ ఖుర్‌ఆన్ అనగా ఎంతో మంది ఖుర్‌ఆన్ పారాయణం చేయువారు ఉన్నారు. కాని వారిని ఖుర్‌ఆన్ శపిస్తుంది. ఒక వ్యక్తి అయితే ఖుర్‌ఆన్‌ను పారాయణం చేసి, అందుకు అనుగుణముగా ఆచరించకపోయినచో అతనిని ఖుర్‌ఆన్ శపిస్తుంది. ఖుర్‌ఆన్ కరీం పారాయణం చేయునప్పుడు కరుణాప్రదమైన సూక్తి వచ్చినప్పుడు అల్లాహ్ తాలాతో కరుణను యాచించవలెను. అదే విధముగా ఎక్కడైన శిక్షించినట్లు తెల్పు సూక్తులు వచ్చినచో అక్కడ అల్లాహ్ తాలాతో అటువంటి శిక్షల నుండి కాపాడమని దుఆలు చేయవలెను. శ్రద్ధతో, అర్థం చేసుకుంటూ పారాయణం చేయాలి. మరియు ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా ఆచరించాలి.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 157, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా).

ఖుర్‌ఆన్ పారాయణ ప్రాధాన్యత తెల్సినప్పుడు మరియు ఖుర్‌ఆన్ తో ప్రత్యేక అనుబంధాన్ని పెంచుకున్నప్పుడు మాత్రమే ఈ స్థితి ఏర్పడుతుంది. అందుకే ఖుర్‌ఆన్ కరీం పట్ల ఈ ప్రాధాన్యతను మరియు ప్రత్యేక అనుబంధాన్ని మనం మన మనస్సులో కల్పించుకోవాలి. కొందరు వ్యక్తులు ఖుర్‌ఆన్ కరీంను అర్థం చేసుకోవడం చాల కష్టమైన పని అని సాకును చూపుతారు. ఇలాంటి వారిని ఉద్దేశించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " కొందరు మూర్ఖులు మేము ఖుర్‌ఆన్ కరీంను అర్థం చేసుకోలేక పోతున్నాము" అని అంటారు. (అందుకే) " అటు వైపు శ్రద్ధను కల్పించడం చాలా కష్టమైన పని అంటారు. ఇది తప్పుడు విధానం. ఖుర్‌ఆన్ కరీం సిద్ధాంతపరమైన సమస్యలను ఎంతో వివరముగా అసాధారణమైన ఉదాహరణలతో అర్థమయ్యేటట్లు తెల్పుచున్నది. ఖుర్‌ఆన్ వివరించు ఆధారాలు మనస్సును ప్రభావితం చేస్తుంటాయి. అరబ్ దేశానికి చెందిన నిరక్షరాసులకు, అజ్ఞానులకు కూడ అనర్గళము మరియు స్పష్టముగా ఉన్న ఈ ఖుర్‌ఆన్ అర్థమయ్యేటట్లు వివరించింది. మరి ఇప్పుడు ఎందుకు మీరు అర్థమయ్యేటట్లు వివరించదు. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 177, ఎడిషన్ 2003, ప్రచురణ రబ్వా)

నేటి కాలంలో మనపై అల్లాహ్ తాలా చాలా గొప్ప ఉపకారం చేశాడు. అల్లాహ్ తాలా మనపై ఉపకారం చేస్తూ ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అవతరింపజేశాడు. వారు (అ) మనకు బాహ్య ఆదేశాలనే గాకుండా ఖుర్‌ఆన్ కరీం యొక్క నిగూఢ అర్థాలను, విజ్ఞానంను వివరణాత్మకముగా మనకు బోధించారు. వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం (అల్ జుమఅ:4) యొక్క అనుగ్రహాన్ని మనకు అందించారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అందించనున్న అట్టి ఖజాన నుండి మనం వజ్ర వైఢుర్యాలను జమా చేసుకోనుటకు ప్రయత్నించవలెను. మనం నిజముగా ఖుర్‌ఆన్ కరీంను అభిమానించే వారము అయినప్పుడే ఇలా చేయడం సాధ్యమవుతుంది. అహ్మదీయేతర ముసల్మానులలో ఎంతో మధురముగా ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయువారు ఉన్నారు. బహుమతులను కూడ పొందుతారు. వారి పారాయణంను రికార్డు చేసి క్యాసెట్‌ల రూపంలో ప్రపంచంలో విస్తరింప జేస్తారు. ఇంత చేసిన కూడ చాలా మధురముగా పారాయణం చేయువారిలో కొందరికి ఖుర్‌ఆన్ కరీం యొక్క అర్థం మరియు భావం కూడ తెలియదు. మరొక విధముగా చెప్పదలచినచో పెద్ద పెద్ద పండితులకు కూడ అర్థం మరియు భావం తెలియదు. ఈ కారణం చేతనే ఇస్లాంలో చాలా కాలం వరకు ఖుర్‌ఆన్ సూక్తులు రద్దు చేయబడినాయి, రద్దు చేయబడలేదు అనే వాగ్వివాదాలు జరిగాయి. నేటి కూడ కొన్ని సూక్తుల భావం వారికి అర్థం కావడం లేదు. అందులో ఒక సూక్తి హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతికి చెందిన సూక్తి కూడ గలదు. మొత్తానికి వారు ఆయా సూక్తుల అరాలు మరియు భావాల పట్ల అవగాహనను కల్గిలేరు. ఈ అంశంను గూర్చి చాలా భయంకరముగా హెచ్చరించు ఒక హదీస్ కూడ గలదు. ఆ హదీస్ ను హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ గారు ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. " రాబోవు కాలంలో కొందరు ఖుర్‌ఆన్ పారాయణం చేయువారు మాకంటే గొప్పగా ఎవరు పారాయణం చేయగలరు? మా కంటే గొప్ప విద్యావంతులు ఎవరు? అని గొప్పలు చెప్పుకుందురు. మరల హుజూర్ (స) అనుచరులతో అలాంటి ప్రజలలో మీకు ఏమైన మంచి కనిపిస్తుందా? అని అడిగారు. అందుకు అనుచరులు కనిపించడం లేదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇలా అన్నారు. ఆయా ప్రజలు మీలో నుండి ఈ సమాజంలో నుండే జన్మించెదురు. కాని వారందరు నరకానికి ఇంధనంగా మారుదురు. "

(మజ్మఅ జవాయిద్ వ మున్‌బఅల్ ఫవాయిద్, కితాబుల్ ఇల్మ్ బాబ్ కరాహతుద్దావా, హదీస్ 876, సంపుటి 1, పుట 251-252, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001, మస్నద్ అల్ బజార్, మస్నదుల్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, సంపుటి 2, పుట 218)

అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులం చేయునట్టి మరియు అల్లాహ్ తాలా సామీప్యంను పొందేలా చేయునట్టి మరియు నరకపు గుండం నుండి కాపాడునట్టి అసలైన వారది ఖుర్‌ఆన్ కరీం. వినమ్రతతో ఖుర్‌ఆన్ బోధనలను అర్థం చేసుకొని అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. అంతేగాని ఖుర్‌ఆన్‌ను ఆధాయ మార్గంగా మార్చుకోకూడదు. ఖుర్‌ఆన్‌ను అభిమానించాలి. కావున నేడు ఇటువైపు ప్రత్యేక శ్రద్ధను చూపడం, అందుకు తగిన నిబంధనలు అలవర్చుకోవడం కోసం ప్రయత్నించడం మనలో ప్రతి అహ్మదీయుడి బాధ్యత.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కిస్తియే నూహ్‌లో ఈ విధముగా తెలిపారు. "కావున మీరు జాగ్రతపడుడు. దేవుని బోధనలకు గాని, పవిత్ర ఖుర్‌ఆన్ మార్గదర్శనమునకు గాని విరుద్ధముగా ఒక్క అడుగైనా వేయకుము. ఎవడేని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్‌ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్‌ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. (13వ పేజిలో చదవండి)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం ఖుర్ఆన్ సూక్తుల కోణంలో..

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఏ కోణంలో నుండి చూసిన కూడ అది అందచందాలతో మరియు ఆకర్షణీయములతో నిండి ఉంటుంది. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభోపేతమైన వ్యక్తిత్వంను గూర్చి అల్లాహ్ తాలాయే తన ఆస్థానం నుండి **ల ఖద్ కాన లకుం ఫీ రసూలిల్లాహి ఉస్వతున్ హసనత** (అహ్‌జాబ్:22) అనగా నిశ్చయముగా మీ కొరకు అల్లాహ్ ప్రవక్తలో మంచి ఆదర్శమున్నది.

హుజూర్ (స) గారి శుభప్రదమైన వ్యక్తిత్వం అన్ని రకాల మానవ ధర్మాలు మరియు పరిపూర్ణతల సమ్మేళముగా, అన్ని విధాల అసమానమైన మరియు ఐక్యత కల్గినదిగా చెప్పుకోవచ్చును. హుజూర్ (స) జీవితంను గూర్చి ఖుర్ఆన్ షరీఫ్ **వ ఇన్నక లఅలా ఖుల్ఖిన్ అజీమ్** (ఖలమ్:5) అనగా నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావమును కల్గినవాడవు అని ఎంతో అద్భుతమైన సాక్ష్యాన్ని ఇచ్చింది. హుజూర్ (స) గారి సుగుణాలను గూర్చి మరియు సంపూర్ణ జీవనం గూర్చి ఈ ఆకాశ గ్రంథ సాక్ష్యము కంటే గొప్పగా మరే మానవుడు కూడ వర్ణించలేడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత భాగస్వామి అయిన హజ్రత్ ఆయిషా రజియల్లాహ అన్‌హా గారు కూడ " అల్లాహ్ ప్రీతికి అనుగుణంగానే హుజూర్ (స) గారు ప్రతి పని చేసేవారు. అల్లాహ్ ఆగ్రహానికి గురిచేయునట్టి ప్రతి పని నుండి హుజూర్ (స) దూరం ఉండేవారు'' అని సాక్ష్యాన్ని ఇచ్చారు.

(నవాదురుల్ ఉసూల్ ఫి అహ్‌దీసు ర్రసూ హకీం తిర్మిజి, సంపుటి 4, పుట 215, దారుల్ జీల్ బెహ్‌రూత్)

హజ్రత్ ఆయిషా రజి గారి ప్రత్యక్ష సాక్ష్యపు సారంశమేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలు ఖుర్ఆన్‌కు అనుగుణముగా ఉండేవి. దీని అర్థం ఈ విధముగా ఉండవచ్చును.

**మొదటిది:** ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడిన సుగుణాలన్నింటికి మరియు విశ్వాసపు వివిధ స్వభావాలన్నింటికి ప్రతిరూపం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వం. ఈ కారణం చేతనే ఖుర్ఆన్ యొక్క సుగుణవంతమై బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ హుజూర్ (స) ఎంతో గొప్ప అందమైన ఆచరణాత్మక ఆదర్శమును ప్రదర్శించారు. అందుకే అట్టి ఆదర్శమును ఖుర్ఆన్ కరీం చాలా గొప్ప ఆదర్శము అని నిర్ధారించినది.

**రెండవది:** ఖుర్ఆన్ కరీంలో ఇవ్వబడిన ఆదేశాలన్నింటిని హుజూర్ (స) పాటించి చూపారు. కావున ఒక విధముగా చెప్పదలచినచో హుజూర్ (స) నడుస్తున్న ఖుర్ఆన్‌కు ప్రతిరూపం.

ఖుర్ఆన్ షరీఫ్ అనేక చోట్ల హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు అనేక కోణాలను గూర్చి ఎంతో అందమైన ఒరవడిలో ప్రస్తావించింది. వాటిలో హుజూర్ (స) గారి లక్షణాలు, అలవాట్లు, విధానాలు, ఉన్నతమైన వ్యవహార శైలి వంటి అసంఖ్యా ఆంశాలను ప్రస్తావించింది. అవి హుజూర్ (స) దేవుని దాసుల హక్కులను చెల్లించు బాధ్యతతో కూడిన సున్నిత ఆంశాలే కావచ్చును, రోజువారి కార్యక్రమాలు, పనులు కావచ్చును, ఆరాధనలు కావచ్చును లేదా ప్రచార బాధ్యతలను నెరవేర్చడం కావచ్చును లేక హుజూర్ (స) గారి పవిత్రమైన సుగుణాలే కావచ్చును. మొత్తానికి జీవిత చరిత్రకు సంబంధించిన ఎన్నో అమూల్యమైన ఆంశాలను సంక్షిప్తముగా, వివరణాత్మకముగా ఖుర్ఆన్ కరీం ప్రస్తావించింది. అలా ముహమ్మదియ్య సమాజానికి ఒక సంపూర్ణమైన ఆదర్శమును అనుగ్రహించింది.

మానవుని జీవితం రెండు భాగాలలో విభజించవచ్చును. ఒకటి దేవుని హక్కులను చెల్లించు భాగం. రెండవది దేవుని దాసుల హక్కులను చెల్లించు భాగం. ఈ రెండు బాధ్యతలు ఎంత గొప్పగా, అద్భుతముగా నెరవేర్చడం జరుగుతుందో, అంతే అద్భుతముగా మానవుని జీవితం కూడ సంపూర్ణముగా మరియు అధ్వితీయముగా ఉంటుంది. కావున రండి! ప్రవక్తల నాయకుడైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవనంను ఖుర్ఆన్ కరీం దృష్ట్యా చూద్దాం. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

**లఖద్ జాఅకుమ్ రసూలున్ మ్మిన్ అన్ఫుసికుమ్ అజీజున్ అలైహీ మా అనిత్తుమ్ హారీసున్ అలైకుమ్ బిల్ ముఉమినీన ర ఊఫు ర్రహీమ్** (తౌబహ్:128) అనగా నిశ్చయముగా మీలో నుండే మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చేను. మీరు బాధలను భరించినచో అతనికి చాలా కష్టము కలుగును. అతడు మీ (మేలు కొరకు) ఆశపడును. విశ్వాసుల కొరకు అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి.

అల్లాహ్ తాలా తన ఉనికిని తన విశిష్టకార్యరూపాల ద్వారా బహిర్గతం చేస్తాడు అనే విషయం మన అందరికి తెలుసు. పైగా విశ్వాసులు కూడ తన విశిష్టతలను అలవర్చుకోవాలని, తన వలే వ్యవహరించాలని , తన సుగుణాలను అలవర్చుకోవాలని, అప్పుడే మీరు నా నిజమైన దాసులు అనబడుతారని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. అల్లాహ్ తాలా పేర్కొన్నటు వంటి ఇట్టి ఉన్నతమైన సుగుణాలకు ప్రతికగా కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండ మరెవరు లేరనుటలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకనగా హుజూర్ (స) గారే అల్లాహ్ తాలా యొక్క అతి ప్రియమైన దాసుడు. వారి (స) తేజస్సు వలనే ఈ ప్రపంచం అనుగ్రహించబడింది, అనుగ్రహించబడుతుంది. ఇన్షా అల్లాహ్ ప్రజలందరు తమ సృష్టి కర్తనుగుర్తించు వారకు ఈ అనుగ్రహం ఇలాగే అనుగ్రహించబడుతూనే ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన ఉనికిని గూర్చి ఒక రూపాన్ని ఇలా వెల్లడించారు. వారు (అ) ఇలా తెలిపారు:

"తమ ఉనికి ద్వారా, తమ సుగుణాల ద్వారా, తమ నడవడిక ద్వారా, తమ ఆచారవ్యవహారాల ద్వారా, నదుల వలే ఉప్పొంగుతున్న తమ ఆధ్యాత్మిక మరియు పరిశుద్ధ శక్తుల ద్వారా సంపూర్ణ మహత్యముల ఉదాహరణను విజ్ఞాపరంగా, కార్యరూపంగా, సత్యవంతముగా, నిలకడ రూపంలో ప్రదర్శించిన గొప్ప మహోన్నత మానవతవాది. అందుకే పరిపూర్ణ మానవుడిగా పిలువబడ్డారు...... అందరి కంటే ఎక్కువ సంపూర్ణత గలవారు, పరిపూర్ణ మానవులు, సంపూర్ణ ప్రవక్త, పరిపూర్ణ శుభములతో అవతరించి, ఆధ్యాత్మిక అవతరణ మరియు సమీకృతల వలన ప్రపంచంలో మొదటి ప్రళయాన్ని సృష్టించి నిర్జీవంగా పడి ఉన్న ఒక ప్రపంచాన్ని తమ అవతరణతో సజీవంగా మార్చిన'' ఆ ప్రళయదినమేమిటి? మృతులను సజీవులుగా మార్చడం " ఆ శుభప్రదమైన ప్రవక్త, హజ్రత్ ఖాతముల్ అన్బియా, పవిత్రుల నాయకులు, సందేశహరుల అధినాయకులు, ప్రవక్తలందరికి మహోన్నతులు గౌరవనీయులైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఓనా ప్రియమైన దైవమా! మా అభిమాన ప్రవక్తపై దరూద్‌లు మరియు కరుణను ఈ సృష్టి ప్రారంభమైననాటి నుండి నేటి వరకు మరెవరిపై పంపనంతగా పంపుము. ..... అల్లాహుమ్మ సల్లి వసల్లిమ్ వ బారిక్ అలైహి వ ఆలిహీ అస్‌హాబిహీ అజ్మయీన్ (అత్మామే హుజ్జత్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

మరల ఇలా తెలిపారు. " సత్పుర్షులు, సజ్జనులు, సాధుసంతులను అభిమానించుము, దుష్టులు, దుర్మార్గులను మన్నించుము అని మనకు ఖుర్ఆన్

బోధనలు పాఠాలను నేర్పుచున్నాయి. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **అజీజున్ అలైహి మా అనత్తుం హరీసున్ అలైకుం (తౌబహ్: 128)** అనగా ఓ అవిశ్వాసులారా! ఈ ప్రవక్త ఎంతటి కరుణామయుడనగా, మీ బాధలను, దు:ఖాలను చూసి తట్టుకోలేడు. మీరు అట్టి విపత్తుల నుండి బయటపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. " (నూరుల్ ఖుర్ఆన్ సంఖ్య 2, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 433)

**దేవుని హక్కులను చెల్లించుట...**

ఒకవేళ మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక జీవితంపై దృష్టి కేంద్రీకరించినచో హుజూర్ (స) గారి వ్యవహారశైలి ఈ కోణంలో అసాధారణమైన ఉదాహరణ అని చెప్పుకోవచ్చును. ప్రత్యేకించి ఒకవేళ దేవుని హక్కులను చెల్లించు అంశంను గూర్చి ప్రస్తావించదలచినచో హుజూర్ (స) గారి పావనమైన జీవితంను గూర్చి హుజూర్ (స) గారి మాటలలోనే ఎంతో అందమైన విధముగా ఖుర్ఆన్ కరీం ఒక చిత్రాన్ని గీసి చూపించింది. అనగా ఇన్న సలాతివ నుసుకీ వ మహ్యాయ వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (అన్ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము! నా ప్రార్థనలు, నా త్యాగాలు, నా జీవితం, నా మరణం అన్నియు ఆ సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కొరకే అంకితం.

మరొక చోట ఇలా గలదు: ఇన్న రబ్బక యఅలము అన్నక తఖూము అద్నా మిన్ సులుస యిల్లయిలి వ నిస్ఫహూ వ సులుసహు (ముజమ్మిల్:21) అనగా ఓ ముహమ్మద్ (స)! నీవు రాత్రివేళలలో కొన్నిసార్లు మూడింటిలో రెండు భాగాలు, కొన్నిసార్లు సగం రాత్రి, మరికొన్ని సార్లు మూడింటిలో ఒక భాగం నమాజ్ సల్పడం కోసం నిలబడుతున్నావు అని నీ దైవానికి తెలుసు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొన్నారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మొత్తం దైవాభిమానంలోనే లీనమై ఉన్నట్లుగా మనకు కనిపిస్తుంది. సమాజ పరంగా చాలా పెద్ద పెద్ద బాధ్యతలు ఉన్నప్పటికి రాత్రింభవళ్ళు వారు (స) ప్రార్థనలలోనే గడిపేవారు. అర్థ రాత్రి గడిచిన తరువాత వారు (స) నమాజ్ కోసం మేల్కొనేవారు, ఉదయం వరకు నమాజ్‌లు చేస్తూనే ఉండేవారు. ఈ క్రమంలో కొన్నిసార్లు హుజూర్ (స) పాదాలు ఉబ్బిపోయేవి. హుజూర్ (స)ను ఆ స్థితిలో చూసిన వారు హుజూర్ (స)పై జాలిపడేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒకసారి నేను అలాంటి స్థితిని చూసియే హుజూర్ (స)తో "ఓ రసూలుల్లాహ్ ! మీరు ముందు నుండే అల్లాహ్ సామీప్యంను పొందినవారు. అయినా కూడ మీరు మీ ప్రాణాలను ఎందుకింతగా బాధించుకుంటున్నారు?." అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) " ఓ ఆయిషా (రజి) **అఫలా అకూన అబ్దన్ షకూర** నీవు చేప్పినట్లుగా నేను అల్లాహ్ సామీప్యంను పొందాను ఇది సత్యమే. కాని అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో నాకు ఆ సామీప్యపు భాగ్యాన్ని కల్పించాడు. పొందాను. అలాంటప్పుడు నాకు సాధ్యమైనంత వరకు నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుకోవడం నా బాధ్యత కాదా?. చివరికి ఉపకారంకు ప్రతిఫలంగానే కృతజ్ఞతలు చూపించడం జరుగుతుంది" అని సమాధానం ఇచ్చారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 382)

**దైవాభిమానం:-**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు ప్రతిక్షణం దైవాభిమానంతోనే నిండి ఉన్నట్లుగా కనిపిస్తుంది. హుజూర్ (స)కు ఉన్నటు వంటి అట్టి అభిమానంకు అల్లాహ్ తాలా ఎంతగొప్ప స్థాయిని అనుగ్రహించాడు అనగా హుజూర్ (స)ను అనుసరించడం వలనే రాబోవు రోజులలో అల్లాహ్ అభిమానంను పొందుటకు మార్గంగా నిర్దేశించాడు.

ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బూనల్లాహ ఫత్తబిఊని యుహ్‌బిబ్‌కుల్లాహు (ఆలే ఇమ్రాన్:33) అనగా నీవిట్లనుము... నీవిట్లనుము ఒకవేళ మీరు అల్లాహ్ ప్రేమను పొందాలనుకున్నచో నన్ను అనుసరించండి. (ఫలితముగా) అతడు ( కూడ) మిమ్ములను ప్రేమిస్తాడు.

విధేయతతో కూడిన ప్రవక్తుత్వ మార్గంను అవలంభించు వారికి ప్రవక్తలు, సత్యవంతులు, అమరులు, సత్పురుషుల స్థాయి లభించునని ఖుర్ఆన్ కరీం శుభవార్తలను అందించింది. మరి కొందరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలలో (హదీస్‌లలో) బనీఇస్రాయీలలకు చెందిన ప్రవక్తలుగా, సంఘసంస్కర్తలుగా, మసీహ్ మరియు మహ్దీ వంటి నామములతో పిలువడం జరిగింది. ఈ క్రమంలో విధేయతతో కూడిన ప్రవక్తుత్వ మార్గంను అవలంభిస్తూ చాయ ప్రవక్తగా పేరు పొందిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియశిష్యుడు, వీరాభిమాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేటి కాలంలో దైవాభిమానపు అట్టి నిప్పు రవ్వలను ఎగిసిపడే అగ్ని కణాలలా చేశారు. దైవాభిమానపు అట్టి వ్యవహారాన్ని సులభతరం చేస్తూ ఇలా తెలిపారు.

"ఆ సంపద తీసుకొను యోగ్యమైనది. ఇందుకై ప్రాణాలు అర్పించ వలసి వచ్చినను. ఈ ముత్యం కొనుగోలుచేయు యోగ్యమైనది. ఇందుకై ఉ నికి మొత్తాన్ని కోల్పోయినను సరి. "

(కిస్తి నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21)

**దైవసందేశపు ప్రచార కర్తగా:-**

ప్రవక్తకు ఉన్నటు వంటి అత్యంత ప్రధానమైన బాధ్యతలలో ఒకటి దైవ సందేశాన్ని ప్రచారం చేస్తూ, ఏకేశ్వరారధనను స్థాపించడం. ప్రపంచంలో వచ్చినటు వంటి ప్రవక్తలందరు మానవులందరిని ఏకేశ్వరుడైన అల్లాహ్‌వైపు ఆహ్వానిస్తూ వచ్చారు. ఆ క్రమంలో అతనినే ఆరాధించాలని, అతని సుగుణాలన్నింటిని విశ్వసించాలని తెలిపారు.

మన ప్రియతమ నాయకులు, భక్తిశీలురు అయినా సయ్యదినా హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అసాధారణమైన, అద్వితియమైన విధానంలో ఎంతో అద్భుతముగా దైవ సందేశాన్ని ప్రచారం చేశారు. హుజూర్ (స) అవతరణకంటే ముందు ఉన్నటు వంటి ప్రపంచాన్ని చూసినచో అట్టి స్థితిగతులను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ **జహరల్ ఫసాదు ఫిల్ బర్రి వల్ బహ్ర** అనే రూపంలో చిత్రీకరించింది. ఆ ప్రపంచంలో అనేకానేక చెడులున్నాయి. అక్కడ ఉన్నటు వంటి అన్నిటికంటే పెద్ద చెడు ఏమిటనగా ఆనాటి ప్రజలు వందల సంఖ్యలలో విగ్రహాలను పూజించేవారు. అలాంటి పరిస్థితులను గూర్చియే ఖుర్ఆన్ మజీద్‌లో వవజదక జాల్లాన్ ఫహద (జుహ) అనగా వారి (హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ) హృదయం వారి (స) జాతి ప్రజల పట్ల ఉన్న ప్రేమాభిమానాల వలన తల్లడిల్లిపోయేది. అందుకే అల్లాహ్ తాలా వారి(స)ని వారి జాతి ప్రజల కోసం సంస్కరణ కర్తగా ఎన్నుకున్నాడు.

కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశాన్ని చేరవేయు క్రమంలో ఎదుర్కొన్న కష్టాలు, బాధలు ఎవరికి తెలియనివి కావు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నెమ్మది నెమ్మదిగా అల్లాహ్ తాలా ఆదేశానుసారం తమ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన కొద్ది వ్యతిరేకతతో కూడిన జ్వాలలు ఎగిసిపడసాగాయి. ఫలితముగా హుజూర్ (స) మరియు హుజూర్ (స) గారి కుటుంబ సభ్యులు 3 సంవత్సరాల వరకు అబూతాలిబ్ పేరుగల లోయలో తలదాచుకోవలసి వచ్చింది. చాలా సంవత్సరాల తరువాత అనగా ప్రవక్తుత్వ 10వ సంవత్సరంలో అత్యంత భయంకరమైన ఆ కట్టడి నుండి బయటికి రావడం జరిగింది. ఆ తరువాత నుండి హుజూర్ (స) మక్కాను విడిచి ఇతర ప్రాంతాల ప్రజలకు ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) తాయిఫ్ వైపు ప్రయాణం చేశారు. కాని ఆ తాయిఫ్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సంభవించిన అతి భయంకరమైన, సిగ్గుమాలిన ఘటనలను గూర్చి

తెలియని ముస్లింలు ఎవరైన ఉన్నారా?. ఇంతటి భయానక ఘటన చోటు చేసుకున్నా కూడ హుజూర్ (స) ఎంతో నిలకడగానే ఉన్నారు.

మొత్తానికి మక్కాకు చెందిన అవిశ్వాసులు ఇస్లాంను గాని లేదా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గాని నష్టాన్ని కల్గించాలని తమ సాయశక్తులను ఒడిచిపట్టి చివరివరకు ప్రయత్నించారు. కాని దైవసంకల్పం వారి ప్రతి ప్రయత్నాన్ని నిర్వీర్యం చేస్తూనే పోయింది. పొంగిపొరలుతూ ప్రవహిసున్న ఇస్లామీయ చెలిమను అడ్డుకోవడానికి వారు చివరి వరకు ప్రయత్నించారు. వారి ప్రయత్నం ఫలించకపోగా ఆ చెలిమ ప్రవాహం మదీనా వైపు మళ్ళింది. అలా వైభవోపేతమైన ఇస్లాంకు ఒక నూతన అధ్యాయం ప్రారంభమైనది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 13 సంవత్సరాల వరకు మక్కాలో ఎంతో నిలకడగా ఏకేశ్వర ఆరాధనపు సందేశాన్ని ప్రచారం చేశారు. ఆ తరువాత హుజూర్ (స) శాంతిసామరస్యతలతో కూడిన మదీనాలో ఉంటూ ప్రపంచానికి ఇస్లామీయ సందేశాన్ని అందజేయాలని చూశారు. కాని శత్రువులు హుజూర్ (స)గారి ఈ ప్రయత్నంను కూడ జీర్ణించుకోలేక పోయారు. ఫలితముగా మదీనాకు ప్రస్థానం చేసిన రోజు నుండి హుదేబియా ఒప్పందం వరకు హుజూర్ (స)కు అనేకానేక యుద్ధాలు చేయవలసిన పరిస్థితులు ఎదురైనాయి. ఏకేశ్వర ఆరాధనను ఆనవాళ్ళు లేకుండా నాశనం చేయాలని శత్రువులు అన్ని రకాలుగా ప్రయత్నించారు. ఈ క్రమంలో శత్రువులు సృష్టించిన యుద్ధమైదానాలను అల్లాహ్ ఏకేశ్వరవాదం కోసం మరియు ఏకేశ్వరుని స్థాపికుల కోసం వైభవోపేతమైన సంకేతాలుగా మార్చాడు. ఇవన్ని చోటు చేసుకున్నా కూడ హుజూర్ (స) పవిత్రమైన మనస్సు స్థితి మాత్రం ఖుర్ఆన్ కరీం పేర్కొన్నట్లుగా అనగా లఅల్లక బాఖిఉ న్నఫ్సక అల్లా యకూనూ మోమినీన్ (షురాఅ:4) అర్థం: వారు (ప్రజలు ) విశ్వసించడం లేదని నిన్ను నీవు నాశనం చేసుకుంటావా? కు అనుగుణంగా ఉండేది. అనగా అవిశ్వాసులు సత్యాన్ని తిరస్కరిస్తున్నారనే విషయాన్ని నీ పవిత్రమైన మనస్సు భరించడం లేదు. వారు కూడ సన్మార్గం పొందినచో ఎంత బాగుండునో అని నీ మనస్సు ఆకాంక్షిస్తున్నది.

**ఖుర్ఆన్ కరీం పట్ల అభిమానం:-**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఖుర్ఆన్ కరీం " రసూలున్ మ్మినల్లాహి యత్‌లూ సుహుఫన్ ముతహ్హరత (బయ్యిన:3) అనగా అల్లాహ్ యొక్క సందేశహరుడు పవిత్రమైన పుటలను పారాయణం చేసేవారు " అని పేర్కొన్నది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవవంతమైన మరియు మహాధ్భుతమైన పారాయణంను గూర్చి ఖుర్ఆన్ కరీం " అల్లజీన ఆతయినా హుముల్ కితాబ యత్‌లూనహు హఖ్ఖ తిలావతిహీ (బఖ్రాహ్:122) అనగా మేము గ్రంథమును అనుగ్రహించిన వారు పారాయణం చేయు హక్కును చెల్లించునట్లుగా పారాయణం చేస్తుంటారు.

హుజూర్ (స) అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఎంతో మధురముగా, భక్తిపారవశ్యం వెలువడునట్లుగా పారాయణపు హక్కును చెల్లించు విధముగా పారాయణం చేసేవారు. హజ్రత్ అనస్ రజిను " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పారాయణం ఎలా ఉండేది?" అని అడుగగా, అందుకు వారు రజి " హుజూర్ (స) సుదీర్ఘమైన పారాయణం చేసేవారు" అని తెలిపారు. ఆపై బిస్మిల్లా ను, ఆ తరువాత హిర్రహ్మా ను, ఆ తరువాత నిర్రహీం ను సుదీర్ఘముగా చదివి వినిపించారు.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖంచారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఏ ఆలికిడిని కూడ చెవిపెట్టి ప్రత్యేక శ్రద్ధతో ఆలకించడు కాని, దైవ ప్రవక్త (స) గారి మధురమైన స్వరంతో, నిండు గొంతుతో బిగ్గరగా ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు మాత్రం వింటాడు. రోజు మొత్తం వివిధ సమయాలలో , ప్రత్యేకించి నమాజ్‌లలో తాజాగా అవతరించిన ఖుర్ఆన్ సూక్తులను పదే పదే ప్రత్యేకంగా పారాయణం చేసే ఏర్పాట్లు కాకుండా, సాధారణముగా రాత్రివేళలలో కూడ ఎక్కువగా పారాయణం చేసేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రాత్రివేళ ఎప్పుడైన మేలుకువ వచ్చినచో ఆ సమయంలో కూడ హుజూర్ (స) అల్లాహ్ తాలా యొక్క వైభవోపేతమైన ఈ సూక్తి అనగా "**వమా మిన్ ఇలాహిన్ ఇల్లల్లాహుల్ వాహిదుల్ ఖహ్హార్ ం రబ్బు స్సమావాతి వల్ అర్జి వమా బయినహుమాల్ అజీజుల్ ఘప్ఫార్** (స్వాద్:66-67) అనగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అతడు ఒక్కడే. గట్టి పట్టుగలవాడు. భూమ్యాకాశములకు మరియు వాటి రెండింటి మధ్యలో ఉన్నవాటికి అతడే సంరక్షకుడు. అతడే సంపూర్ణ ఆధిపత్యం గలవాడు, పదే పదే క్షమించువాడు " ని ఉచ్చరిస్తూ మేల్కొనేవారు.

**వాగ్దానము మరియు ప్రమాణాలకు నిబద్ధత:-**

ఖుర్ఆన్ మజీద్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: యా అయ్యుహల్లజీన ఆమనూ అవ్‌ఫూ బిల్ ఉఖూది (మాఇద:2) ఓ విశ్వాసులారా! మీ వాగ్దానాలను మరియు మీ ప్రమాణాలను, మీరు ఇచ్చిన మాటలను పూర్తి చేయండి.

మరల ఇలా తెల్పినాడు: **వ అవ్‌ఫూ బిల్ అహది ఇన్నల్ అహద కాన మస్‌ఊల** (బనీ ఇస్రాయీల్:35) మీరు ఎల్లప్పుడు మీ వాగ్దానాలను, ప్రమాణాలను మరియు ఇచ్చిన మాటలను నెరవేర్చండి. ప్రళయదినమున ఇట్టి వాగ్దానాలు మరియు ప్రమాణాలను గూర్చి ప్రశ్నించబడునని గుర్తుంచుకోండి!.

కావున రండి! ఈ ప్రపంచంలో మన ప్రియతమ నాయకులు, ముహమ్మదే అరబి సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేసిన వాగ్దానాలను, ప్రమాణాలను, ఇచ్చిన మాటలను ఏ స్థాయిలో, ఎంతటి అసాధారణ స్థాయిలో నెరవేర్చినారో ఆయా సంఘటనలను ఒక్కసారి చూద్దాం.

ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ జీవితంలో నెరవేర్చిన వాగ్దానాలు, ప్రమాణాలు ఎంతో అద్భుతమైన రూపాన్ని వదిలాయి. అవి ప్రాంతాలకు, కాలానికి అతీతమైనవి మరియు అన్ని కోణాలలో మనస్సును సంతృప్తిని పర్చునవి. హుజూర్ (స) గారి జీవితం మొత్తం ఒక తెరిచిన గ్రంథము వలె మన ముందు ఉన్నది. ఆ గ్రంథములోని ఒక్కొక్క అధ్యాయము, ఒక్కొక్క పుట అత్యుత్తమ సుగుణాలతో నిండి ప్రకాశించుతున్నది. ఈ క్రమంలో వాగ్దానాలను నెరవేర్చు అధ్యాయమును చూసినచో హుజూర్ (స) యుక్త వయస్సులోకి అడుగుపెడుతున్న కాలంలో నెరవేర్చిన ఎన్నో అందమైన దృశ్యాలు నేటి కాలంలో కూడ మనకు కనువిందు చేస్తాయి. ఆ కాలంలో హుజూర్ (స) ను న్యాసవంతుడు, సత్యవంతుడు అని పిలిచేవారు. ఈ రెండు బిరుధులు వాగ్దానాలను నెరవేర్చు సుగుణాలతో చాలా సమీప మరియు ప్రాథమిక సంబంధాలను కల్గియున్నాయి. ఎవరి జీవితంలోనైతే ఏ కోణంలో నైన అసత్యపు చాయ పడదో వారిని సాధిఖ్ మరియు సిద్దీఖ్ అని అంటారు. మరియు ఎవరి మాటలు, ఎవరి చేతలు సత్యం మరియు న్యాసముతో నిండి ఉంటాయో వారినే అమీన్ అని పిలుస్తారు. ఈ రెండు సుగుణాలు వాగ్దానము మరియు ప్రామాణికాలతో ముడిపడి ఉన్నాయి. కావున ప్రవక్తుత్వ ప్రకటనకు చాలా కాలం ముందు నుండే మక్కా వాసులు హుజూర్ (స)ను ఈ రెండు పేర్లతో పిలవడం అనేది నిరూపించునదేమనగా అల్లాహ్ తాలా వాగ్దానాలను నెరవేర్చు సుగుణాలను హుజూర్ (స) ఉనికిలో అంతరంగిక భాగములుగా గోచరించు విధముగా ఇమిడ్చినాడు. ఫలితముగా ఆ అద్భుత దృశ్యాలు మనకు హుజూర్ (స) పావనమైన జీవితంలో అడుగడున కనిపిస్తుంటాయి.

హుజూర్ (స) యుక్త విషయంలో ఉండగా చోటు చేసుకున్న ఘటన ఏమిటనగా, కొంతమంది సద్భావన గల యువకులు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ సంఘంలో పాల్గొన్న మేధావులందరు ఎల్లప్పుడు దౌర్జన్యాన్ని అడ్డుకుంటామని, పీడుతలకు సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. ఈ

వార్తకు మక్కాకు చెందిన అమీన్ మరియు సిద్దీఖ్ యువకుడైన ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరగా హుజూర్ (స) కూడ ఎంతో ఉత్సాహంగా ఆ సంఘంలో చేరినారు. ఆ సంఘంలో ఎంతమందికి తాము చేసిన వాగ్దానాన్ని నెరవేర్చు భాగ్యము లభించిందో అల్లాహ్‌కు తెలుసు కాని, మన సంపూర్ణ మార్గదర్శకులైన సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మొత్తం "ఎల్లప్పుడు తమ మాటకు కట్టుబడి ఉండేవారు, వాగ్దానాలను నెరవేర్చేవారు " అనే సత్యంతో నిండియున్న ఈ వచనాలు కనిపిస్తుంటాయి. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం వారికి ఈ వాగ్దానంను కూడ నేరవేర్చు భాగ్యాన్ని కల్పించింది. హుజూర్ (స) యుక్తవయస్సులో కూడ ఈ వాగ్దానాలను నెరవేర్చినారు. మిగిలిన సభ్యులందరికంటే ఎక్కువగానే నెరవేర్చినారు. ఆపై ఈ పవిత్రమైన వాగ్దానమును జీవితం మొత్తం గుర్తుంచుకున్నారు. ఇలాంటి వాగ్దానం ఎన్నడు నెరవేర్చు అవకాశం వచ్చినా కూడ హుజూర్ (స) ఎంతో ధైర్యముగా పీడిత ప్రజలకు తోడుగా నిలిచారు.

### కృతజ్ఞత భావం మరియు సహకార దృక్పథంతో వ్యవహరించుట:

అల్లాహ్ తాలా తన విశ్వాసులను ఉద్దేశించి ఇలా తెలిపాడు. వారు దేవుని అనుగ్రహాలను, కరుణలను గుర్తుంచుకుంటూ ఎల్లప్పుడు కృతజ్ఞత భావంతో ఉండవలెను. ఈ క్రమంలోనే ఖుల్ బిఫజ్‌లి ల్లాహి బి రహ్మతిహీ ఫబిజాలిక ఫల్ యఫ్‌రహూ (యూనూస్:59) నీవిట్లనుము (ఇది) కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు కరుణ వలన ఇలా గలదు. కావున ఇందుకు హర్షిస్తూ ఉండవలెను.

మన రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. విశ్వాసుని స్థితి కూడ ఆశ్చర్యముగా ఉంటుంది. ఎప్పుడైన ఏదైన కష్టం వచ్చినచో అతడు సంతోషంగా సహనంను పాటిస్తాడు. అందుకు అల్లాహ్ తాలా ప్రతిఫలాన్ని అందిస్తాడు. ఎప్పుడైన అతనికి బహుమానం అనుగ్రహించ బడినచో అందుకు అతడు కృతజ్ఞతయుతంగా ఉంటాడు, అందుకు కూడ అల్లాహ్ నుండి ప్రతిఫలమును పొందుతాడు. మొత్తానికి ఒక విశ్వాసి ఎల్లప్పుడు సంతోషంగా, దేవుని ప్రీతికి అనుగుణముగా ఉంటాడు. కావున నిజమైన ఆనందం మరియు కృతజ్ఞతభావం కేవలం మానవుని ఆరోగ్యవంతమైన శరీరం మరియు మేథస్సు మరియు నైతిక విలవలను, గుణగణాలను సూచించే సంకేతాలే గాకుండా విశ్వాసపు సంకేతాలుగా కూడ నిలుస్తాయి. వాస్తవం కూడ ఇదే. ఆనందంగా ఉండడం కేవలం ఒక మానవునికే గాకుండా అతని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి పరిసరాలను కూడ ఆరోగ్యముగా ఉంచడానికి కారణమవుతుంది. మానసిక పరంగా కూడ చూసినచో చిరునవ్వు చిందించు వ్యక్తి ఎంత మందిని కలిసినా కూడ అంత మందికి అట్టి సంతోషపు క్షణాన్ని పంచిపెట్టి అలా చుట్టు ప్రక్కల ఉన్నవారి సంతోషానికి మరియు సంతృప్తికి కూడ కారకులు అవుతారు. ఇది కూడ ఒక ఆరోగ్యకరమైన సమాజానికి సంకేతం.

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కాకుండ మరెవరికి సంతృప్తికరమైన ఆత్మ మరియు దైవప్రీతిని పొందుఅత్యునత స్థానం లభించినది?. హుజూర్ (స) ఎంతో చురుకుగా ఉండేవారు. ఎల్లప్పుడు చిరునవ్వు చిందిస్తూ కనిపించేవారు. హుజూర్ (స) తమ అనుచరులకు కూడ ఈ విధముగా ప్రవచించారు. మీరు ఏ సత్కార్యమును కూడ చిన్నచూపుతో చూడకూడదు. అది చివరికి మీ సోదరుడిని ప్రేమతో ఆలింగనం చేసుకోవడం మరియు చిరునవ్వుతో ఆహ్వానించడమే అయినా.

(ముస్లిం కితాబుల్ అదబ్, బాబ్ 12)

### దేవుని దాసుల హక్కులను చెల్లించడం మరియు మానవ సేవా:-

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో దేవుని ప్రాణులందరికి వారు ఏ జాతికి చెందినవారైనను సేవా చేయాలని, వారి అవసరాలను తీర్చాలని, వారితో సానుభూతిగా వ్యవహరించాలని బోధిస్తుంది. ఈ క్రమంలోనే **వఅబుదుల్లాహ వలా తుష్‌రికూ బిహి షైయిఅన్ వ్వబిల్ వాలిదైని ఇహ్‌సాన వ బిల్ జిల్ ఖుర్బా వల్ యతామా వల్ మసాకీని వల్ జారిజిల్ ఖుర్బా వల్ జారిల్ జునిబి వస్సాహిబిల్ జన్‌బి వబినిస్సబీలి వమా మలకత్ అయిమానుకుమ్ ఇన్నల్లాహ లా యుహిబ్బు మన్ కాన ముఖ్‌తాలన్ ఫఖూర** (నిసా: 37) అనగా అల్లాహ్‌ను ఆరాధింపుడు, అతనితో ఏ దానిని చేర్చకుడు. తల్లిదండ్రుల పట్లను, బంధుమిత్రుల పట్లను, అనాధల పట్లను పేదల పట్లను, బంధువులైన పొరుగ వారి పట్లను, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసమునందున్న వారి పట్లను బాటసారుల పట్లను, మీ ఆధీనమున వున్న వారి పట్లను మిక్కిలి దయతో ప్రవర్తింపుడు. నిశ్చయముగా అల్లాహ్ గర్వితుని, దాంభికునిని ప్రేమించడు.

ఖుర్ఆన్ కరీం యొక్క ఇట్టి బోధనలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉన్నవి ఉన్నట్లుగా ఆచరించిచూపారు. తమ అనుచరులను కూడ ఆచరించి చూపమని ప్రోత్సహించేవారు. హజ్రత్ ఖదీజా రజియల్లాహ్ తాలా అన్‌హా గారు ప్రప్రథమ దైవవాణి అవతరించగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలకు సాక్ష్యాన్ని ఇచ్చారు. అవన్నియు హుజూర్ (స) గారి సానుభూతి పరమైన సేవా కార్యక్రమాలు. వారు (రజి ) ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ధైర్యానిస్తూ హుజూర్ (స)తో ఇలా అన్నారు. దేవుని ప్రమాణం!. అల్లాహ్ ఎన్నడు మిమ్ములను అవమాన పర్చడు. మీరు బంధువుమిత్రులను మిక్కిలి దయతో చూసుకుంటారు. సత్యం పలుకుతుంటారు. ప్రజల బాధలను, భారాలను తగ్గిస్తుంటారు. కనుమరుగైన ఎన్నో సుగుణాలు మీలో ఉన్నాయి. మీరు ఆతిథ్య మర్యాదలు చేస్తారు, అన్ని సంఘటనలలో సత్యానికి, నిజాయితికి బాసటగా నిలుస్తారు. (సహి బుఖారి, కితాబుల్ బదాఅల్ వహి, బాబ్ కైఫా కాన బదఅల్ వహి)

### అనుచరుల పట్ల ప్రేమాభిమానాలు, స్నేహ బంధాలు:-

అనుచరుల కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించే ప్రేమాభిమానాలు చిత్రవిచిత్రంగా ఉంటాయి. ఉత్తమముగా వ్యవహరించడం, ప్రేమగా పలకరించడం, తమ అవసరాలను ప్రక్కన పెట్టి అనుచరుల అవసరాలను మరియు సౌకర్యాలకు ప్రాధాన్యతను ఇవ్వడం వంటివి అద్భుతమైన ప్రత్యేక సుగుణాలు. వీటి విశ్వాస భరిత ఘట్టాలను మనం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో చూస్తుంటాము. వ యూసిరూన అలా అన్‌ఫిసిహిం వలౌ కాన బిహిం ఖసాసతు (అల్ హష్‌ర్:10) యొక్క ఆదేశపు అత్యున్నత ప్రామాణికము మనకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో కనిపిస్తుంది.

మరొక సందర్భములో అల్లాహ్ తాలా ఈ విధముగా సాక్ష్యామిచ్చాడు. ఫబిమా రహమతిన్ మ్మినల్లాహి లిన్‌త లహుం వలౌ కుంత ఫజ్జా ఘలీజల్ ఖల్‌బి లాన్‌ఫజ్జూ మిన్ హౌలిక (ఆలే ఇమ్రాన్:160) అనగా అల్లాహ్ విశేషానుగ్రహము వలన నీవు వారి పట్ల కనికరము చూపుతున్నావు. నీవు మొరటుగా, కఠినముగా ప్రవర్తించి యుండినచో వారు నీ చుట్టు ఉండక దూరముగా పోవువారు.

### కుటుంబ సభ్యులకు క్రమశిక్షణ ఇవ్వడం:

ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. యా అయ్యుహల్లజీన ఆమనూ ఖూ అన్‌ఫుసకుం వ అహ్‌లీకుం నారన్ వ్వ ఖూదుహన్నాసు వల్ హిజారతు (తహ్‌రీమ్:7) అనగా ఓ విశ్వాసులారా! మిమ్ములను మీరు మరియు మీ కుటుంబ సభ్యులను మానవులు మరియు విగ్రహాలు ఇంధనంగా ఉన్నటువంటి నరకం నుండి కాపాడుకోండి.

ఈ బాధ్యతను కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ప్రేమగా, మృదుస్వభావంతో నెరవేర్చినారు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 6 నెలల వరకు ఫజర్ నమాజ్‌కు వెళ్ళుచున్నప్పుడు హజ్రత్

ఫాతిమా రజి గారి గుమ్మం ముందు నుండి ఓ ప్రవక్త! కుటుంబీకులారా! నమాజ్ సమయమైనది అని గట్టిగా పలుకుతూ వెళ్ళేవారు. ఆ తరువాత ఈ సూక్తిని పారాయణం చేసేవారు. ఇన్నమా యురీదుల్లాహు లి యుజ్‌హిబ అన్‌కుము ర్రిజ్‌స అహ్‌లల్ బయితి వ యుతహ్హిరకుం తత్‌హీర (అహ్‌జాబ్:34) అనగా ఓ ప్రవక్త! కుటుంబికులారా! అల్లాహ్ మీ నుండి అన్ని రకాల చెడులను దూరం చేయాలని చూస్తున్నాడు. మిమ్ములను చాలా గొప్ప పవిత్రులుగా మార్చాలనుకుంటున్నాడు.

**అల్లాహ్‌పై పూర్తి నమ్మకం:-**

అల్లాహ్ తాలావట్ల ఉండే ప్రేమానురాగాల గాథలు అసంఖ్యాకముగా ఉన్నప్పటికి అల్లాహ్ తాలా ఉనికిపై సంపూర్ణ విశ్వాసం యొక్క ఆదర్శపు అత్యున్నత ప్రామాణికతనకు ఉదాహరణను కూడ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్థిరపరిచారు. ఈ అనుబంధంను గూర్చి అసంఖ్యామైన ఘటనలు గలవు. వాటిలో ఒక ఘటనను పాఠకుల కొరకు ఇక్కడ ప్రస్తావించడంను సముచితముగా భావిస్తున్నాను. ఈ క్రమంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

హజ్రత్ అబూబకర్ రజి ఇలా ఉల్లేఖించారు: ప్రస్థానం చేయుచున్న తరుణంలో సురాఖ గుర్రాన్ని స్వారి చేస్తూ మమ్ములను వెంబడిస్తూ మా సమీపానికి చేరుకుంటున్న సందర్భములో నేను "ఓ అల్లాహ్ సందేశహరుడా! మనలను పట్టుకోవడానికి వచ్చిన వ్యక్తి ఇప్పుడు మనకు అతిసమీపంలోకి వచ్చాడు. కావున నేను నా కోసం కాకుండ మీ కోసం ఆందోళన చెందుతున్నాను" అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) "లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా అనగా నీవు ఆందోళన చెందకుము. అల్లాహ్ నిశ్చయముగా మనకు తోడుగానే ఉన్నాడు" అని అన్నారు. అలా హుజూర్ (స) దుఆ చేయగానే సురాఖ గుర్రం కాళ్ళు ఇసుకలో పాతుకపోయాయి. అందుకు అతడు అభయాన్ని అందించమని విన్నవించుకున్నాడు. అప్పుడు హుజూర్ (స) సురాఖ పక్షంలో "సురాఖ కిస్రా చక్రవర్తి కడియాలను నీ చేతికి తొడిగినప్పుడు నీ పరిస్థితి ఎలా ఉండును?." అని ఒక గొప్ప భవిష్యవాణి చేశారు. ఈ భవిష్యవాణి కూడ తరువాత కాలంలో ఎంతో ఘనంగా పూర్తిగావించబడింది.

మరల హుజూర్ (స) గారి వీరత్వాన్ని చూడండి! శత్రువు హుజూర్ (స)కు ఒకే ఒక ఫీటు దూరంలో సమూహముగా, ఖడ్గాలను చేత పట్టుకొని ఉన్నా కూడ హుజూర్ (స) ఏ మాత్రం భయాందోళనలకు గురి కాలేదు. అల్లాహ్ తాలా ఉనికిపై ఎంతటి విశ్వాసం, ఎంతటి నమ్మకం, ఎంతటి దృఢ సంకల్పంమో చూడండి.

(జుమా ప్రసంగం 15 ఆగష్టు 2003, అల్ ఇస్లామ్ వెబ్‌సైట్)

మొత్తానికి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవనం ఖుర్‌ఆన్‌కరీం యొక్క బోధనలకు ప్రతిరూపంగా ఉన్నది. హుజూర్ (స) జీవనం అన్ని కోణాలలో ఆదర్శవంతమైనదే మరియు అనుసరణకు యోగ్యమైనదే. హుజూర్ (స) వ్యక్తిత్వమే అల్లాహ్ తాలా ప్రేమాభిమానాలను పొందుటకు ఆధారం. అట్టి హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవనపు గొప్పదనం, ప్రాధాన్యత, ఉన్నత స్థాయిని గూర్చి కొన్ని పుటలలో ప్రస్తావించడం అసాధ్యం. కావున ఇక్కడే ప్రశంసలతో మరియు దరూద్‌లతో నా ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

**అల్లాహుమ్మ సల్లె అలా సయ్యదినా ముహమ్మదిన్ వ అలా ఆలే సయ్యదినా ముహమ్మదిన్ అక్‌సర మిమ్మా సల్లయిత అలా అహదిన్ మ్మిన్ అన్‌బియాఇక వ బారిక్ వసల్లిమ్.**

(8వ పేజి తరువాత)

ఖుర్‌ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే."

(కిస్తియే నూహ్,రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 26-27)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విధముగా తెలిపారు. "మీ కొరకు ఒక ముఖ్యమైన హితోపదేశము నిచ్చుచున్నాను. అదేమనగా ఖుర్‌ఆన్‌ను వియోగుల వలే వదిలి వేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్‌ఆన్‌ను ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితముపై ఖుర్‌ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవుల మార్గదర్శనము కొరకు భూమండలంపై ఖుర్‌ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల ఆదర్శనమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరో ప్రవక్తగాని, మధ్యవర్తి గాని లేరు. కావున మీరు ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. వారిపై ఇతరులెవరికి ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశము నందు మీరు విముక్తి పరులుగా పరిగణించబడుదరు. మరల గుర్తుంచుకొనుము. మరణానంతరము లభించునది ముక్తి కాదు. అది అనగా నిజమైన ముక్తి ఈ ప్రపంచమునందే తమ కాంతిని ప్రజ్వరిల్లించును. ముక్తిపరులెవరు?. ఎవరైతే అల్లాహ్ సత్యవంతుడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ మరియు ప్రాణులందరి మధ్యవర్తి, సిఫారిసు కర్త అని, ఆకాశము క్రింద వారి సమస్థానము గల మరో ప్రవక్త లేదని, ఖుర్‌ఆన్ స్థానము నందుకొను మరో గ్రంథము లేదని నమ్మువారు ముక్తిపరులు. మరెవరిని కూడ సదా జీవించి ఉండాలని అల్లాహ్ కోరలేదు కాని, ఈ గౌరవప్రదమైన సందేశహరుడొక్కరే జీవించి ఉండాలని కోరెను. వారు సదా జీవించి వుండుటకు వారి ఆధ్యాత్మిక కార్యములను, శాసనాలను పునరుద్ధరణ దినము వరకు జారి చేస్తూ అల్లాహు పునాది వేసెను. ఫలితముగా వారి ఆధ్యాత్మిక అనుగ్రహ పరంపరతో ఇస్లామ్ భవన నిర్మాణంను తప్పని సరిగా పూర్తి చేయుటకై రావలసిన ఈ మసీహ్ మౌవూద్‌ను ప్రపంచమునకు పంపెను. అలా రావలసిన ఆవసరం ఎందుకనగా, మూసా (అ) పరంపరకు నొసంగిన విధముగా ముహమ్మద్ (స) పరంపరకు ఆధ్యాత్మిక రూపుదైన ఒక మసీహ్‌ని పంపనంత వరకు ఈ ప్రపంచం అంతము కాజాలదు. ఈ విషయమును గూర్చియే ఈ సూక్తి సూచిస్తున్నది. **ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం** (ఫాతిహ్:6-7)

(కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)

ముహమ్మదియ్య మసీహ్ ని విశ్వసించిన మనం మరియు మన పిల్లలు మరియు ప్రళయ దినము వరకు కొనసాగు మనం వారసులు ఖుర్‌ఆన్ కరీంను నిజముగా అభిమానిస్తూ ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించడం తమపై విధిగావించుకుంటూ, ఫలితముగా లభించే శుభముల నుండి ఎల్లవేళల అనుగ్రహాలను పొందుతూ జీవనంను గడిపే భాగ్యాన్ని అల్లాహ్ తాలా మనకు ప్రసాధించుగాకా!. (ఆమీన్).

# పవిత్ర ఖుర్‌ఆన్ మరియు మహిళల హక్కులు...

అల్లాహ్ తాలా మానవజాతి మార్గదర్శనం కోసం తమ ప్రవక్తలను ఈ ప్రపంచంలో అవతరింపజేశాడు. వారు మానవజాతిని అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడిపింపజేయడమే వారి ప్రధాన కర్తవ్యము. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్‌ను అవతరింపజేశాడు. తద్వారా మానవజాతి మొత్తానికి ఈ గ్రంథమే మార్గదర్శకముగా నిలవాలని తలచినాడు. అల్లాహ్ తాలా ఈ మానవజాతికి చేసిన అతిగొప్ప ఉపకారమేమనగా అతడు తన ప్రియప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖుర్‌ఆన్ వంటి గొప్ప గ్రంథాన్ని అనుగ్రహించాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మానవజాతి మొత్తానికి మార్గదర్శకమునకు కావలసిన సామాగ్రిని చేరవేయాలని కూడ తలచినాడు. ఖుర్‌ఆన్ కరీం స్త్రీ, పురుషులపై సమానమైన ఉపకారం చేసింది. మరొక కోణంలో చూసినచో మహిళలపైనే ఎక్కువ ఉపకారం చేసింది అని చెప్పవచ్చును. అనవసరమైన లోభిలో కూరుకపోయిన మహిళలలను ఇస్లాం బయటికి తీసింది.

ఖుర్‌ఆన్ మజీద్‌లో మహిళల ప్రాధాన్యత మరియు స్థాయిని గూర్చి ఎన్నో సూక్తులు ఉన్నాయి. మహిళలు వారు తల్లులు అయినా, చెల్లెలు అయినా, భార్య అయినా, కుమార్తె అయినా, ఇస్లాం వారిలో ప్రతి ఒక్కరి హక్కులను , బాధ్యతలను వివరముగా ప్రస్తవించింది. తల్లితో మర్యాదపూర్వకముగా వ్యవహరించడం, సత్కార్యములు చేయడం, , సేవ చేయడం వంటివి వారి ప్రత్యేక బాధ్యతలు. తండ్రి కంటే ఎక్కువగా తల్లితోనే మర్యాదగా వ్యవహరించడం, గుణవంతుడిగా నడుచుకోవడం వంటి విషయంలో ఎక్కువ హక్కు ఉంటుంది. ఎందుకనగా పిల్లలను జన్మించడం, క్రమశిక్షణతో పెంచడం వంటి విషయాలలో తల్లికే ఎక్కువ బాధలను భరించవలసి ఉంటుంది. ఇస్లాం ఈ బాధలన్నింటిని దృష్టియందుంచుకొని తల్లితో ఎక్కువగా మర్యాదపూర్వకముగా నడుచుకోవాలని నిర్ధారించింది. ఈ అంశం ఇస్లాం మహిళలపై చూపిన అతిగొప్ప ఉపకారమని తెలుస్తుంది. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో ఇలా తెలిపాడు.

**వవస్సయినల్ ఇన్‌సాన బివాఆలిదైహి ఇహ్‌సాన్ హమలత్‌హు ఉమ్ముహు కుర్‌హన్ వ్వ వజఅత్‌హు కుర్‌హన్ వ హమ్‌లుహు వ ఫిసాలుహు సలాసూన షహ్‌రన్ (అల్ అహ్‌ఖాఫ్:16)**

అనగా తల్లిదండ్రులకు మేలు చేయవలెనని మేము మానవునికి హెచ్చరించుచు ఉపదేశించితిమి. అతని తల్లి అతనిని కష్టముతో మేసెను. కష్టముతోనే అతనికి జన్మనిచ్చెను. ఆమే గర్భము, పాలు విడిపించు కాలము ముప్పది మాసములు.

ఖుర్‌ఆన్ కరీం అవతరణతో మహిళల జీవితము ఒక నూతన అధ్యాయములోకి ప్రవేశించింది. ఖుర్‌ఆన్ అవతరణకు పూర్వం వారి జీవితము చాలా భిన్నముగా ఉండేది. చాలా కాలం నుండి మహిళలు పీడితులుగా కొనసాగినట్లు చరిత్ర సాక్ష్యాన్నిస్తుంది. ఖుర్‌ఆన్ కరీం అవతరణకు పూర్వం అరబ్‌కు చెందిన తెగలలో మహిళలను మానవులుగా గాని, చివరికి ప్రాణులుగా గాని పరిగణించేవారే కాదు. వారిలో మానవ ఆత్మ ఉన్నదా? లేక దెయ్యపు ఆత్మ ఉన్నదా? అని కూడ పట్టించుకునేవారు కాదు. మొత్తానికి ప్రపంచంలోని ఈరాన్, ఈజిప్ట్, ఇరాక్, భారతదేశం, చైన వంటి అన్ని దేశాలలో అని జాతులలో ఎక్కడ చూసిన కూడ మహిళలపై దౌర్జన్యాలు కొనసాగుతుండేవి. ప్రజలు మహిళలను తమ శారీరక సుఖం కోసం కొనుగోలు చేసేవారు. విక్రయించేవారు. వారి పట్ల జంతువుల కంటే హీనముగా దురుసుగా ప్రవర్తించేవారు. ఎంతగా అంటే అరబ్‌కు చెందిన కొన్ని తెగల వారు మహిళల జన్మను అవమానంగా భావించేవారు. అందుకే ఆయా తెగల వారు బాలికలను బాల్యంలోనే సజీవ సమాది చేసేవారు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు.

**వ ఇజా బుష్షిర అహదుహుం బిల్ ఉన్‌సా జల్ల వజ్‌హుహు ముస్‌వద్దన్ వహువ కజీమ్ ం యతవరా మినల్ ఖౌమి మిన్ సూఇ మా బుష్షిర బిహీ అయుమ్‌సిక్‌హు అలా హూనిన్ అమ్ యదుస్సుహూ ఫి త్తురాబి అలా సాఅ మా యహ్‌కుమూన్ (అన్నహల్: 59-60)**

అనగా వారిలో ఎవరికైన బాలిక శుభవార్తను అందించినప్పుడు వారి ముఖము దు:ఖముతో నల్లబడును. అతడు (దానిని) ఓర్చుకొనుటకు ప్రయత్నించుచుండును. ం అతనికివ్వబడిన శుభవార్త బాధ వలన అతడు లోకులను తప్పించుక తిరుగును. అతనికి కలిగిన అవమానమునకు (అల్లాహ్ నొసంగిన) ఆ (మేలును) ఆపుకొనవలెనా? లేదా ఆమేను బూమిలో పూడ్చిపెట్టవలెనా? అని అతడు ఆలోచించును. జాగ్రత్తా! వారు చేయు నిర్ణయము చాలా దుష్టమైనది.

ఖుర్‌ఆన్ మజీద్ బోధనల ప్రకారం మహిళలు, కుమార్తే, చెల్లి, భార్య, తల్లి అందరు అన్ని విధాలుగా గౌరవనీయులే. కుమార్తేలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ కరుణఅని తెలిపారు. తల్లి పాదాల క్రింద స్వర్గం ఉనదన్ని తెలిపారు. భార్యతో ఉత్తమముగా వ్యవహరించు భర్తను ఉత్తమ మానవుడిగా ప్రశంసించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు అత్యున్నత ప్రాధాన్యతను కల్పించారు. మహిళ ఉనికిని ప్రేమకు ప్రతిరూపంగా పేర్కొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

**ఇన్నల్లాహ యూసీకుం బిన్నిసాఇ ఖైరన్ ఇన్నల్లాహ యూసీకుం బిన్నిసాఇ ఖైరన్ ఫిన్నహున్న అమ్మహాతుకుం వ బనాతుకుం వ ఖాలాతుకుం (రవల్ అల్బాని, ఫి సిల్‌సిలతు సహియ్యతు అనిల్ మఖ్దామి బిన్ మఅద్ యుక్రబుల్ కుంది, అసుఫహాతు అవ్ రఖమ్ 2871 సనద్ సహీ)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా మీకు విధిగా ఆదేశించునదేమనగా, మీరు మహిళల పట్ల ఉత్తమముగా వ్యవహరించుము. మహిళల పట్ల ఉత్తమముగా వ్యవహరించుమని మరల ఆదేశిస్తున్నాడు. నిశ్చయముగా వారు మీ తల్లులు, మీ కుమార్తేలు, మీ పిన్నమ్మలు అని తెలుసుకోండి.

హజ్రత్ ఆనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నా దృష్టిలో ఈ ప్రపంచంలో అందరి కంటే ఎక్కువ గౌరవనీయులు మహిళలు, మరియు నాకు ఎక్కువగాఇష్టమైనది సువాసన. కాని నా కన్నుల చల్లదనం మాత్రం నమాజ్ మరియు దైవాభిమానంలోనే ఉన్నది. **(సునన్ నిసాయి, కితాబుల్ అష్రతు న్నిసాఅ బాబ్ హుబ్బున్నిసాఅ)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఈ ప్రపంచం విలాసవంతమైన మరియు సుఖప్రదమైన సామాగ్రితో నిండియున్నది. కాని వాటి అన్నింటిలో కెల్ల అత్యంత ఉత్తమమైన వారు సంస్కరవంతులైన మహిళలు. **(సేకరణ: ముస్లిం, హదీస్ సంఖ్య 1467)**

## మానవపరం, సుగుణాల పరంగా, ధార్మిక పరంగా పురుషులు మరియు మహిళల హక్కులు సమానం:-

పురుషులను మరియు స్త్రీలను ఒకే జీవంతో పుట్టించడం జరిగింది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**వ మిన్ ఆయాతిహీ అన్ ఖలఖ లకుం మ్మిన్ అన్‌ఫుసికుం అజ్‌వాజన్**

**ల్లితస్కునూ ఇలైహీ వ జాఅల బయినకుం మ్మవద్దతన్ వ్వ రహమతన్ ఇన్న ఫీ జాలిక ల ఆయాతిన్ ల్లిఖమిన్ య్యతఫక్కరూన్ (రోమ్:22)**

అనగా మీరు తృప్తి పడుటకు వారి వైపు పోవలెనని అతడు మీ కొరకు మీలో నుండే జతలను సృష్టించినది కూడ అతని సంకేతములలోనిది. అతడు మీ మధ్య ప్రేమానుగ్రహమును పుట్టించెను. నిశ్చయముగా ఆలోచించు జాతి కొరకు దీనిలో పలు సంకేతములున్నవి.

మరల అన్నహల్ అధ్యాయములో ఈ విధముగా తెల్పినాడు:

**వల్లాహు జఅల లకుం మ్మిన్ అన్ఫుసికుం అజ్వాజన్ వ్వజఅల లకుం మ్మిన్ అజ్వాజికుం బనీన వ హాఫదతన్ వ్వరజఖకుం మ్మినత్తయ్యిబాతి అఫబిల్ బాతిలి యుఉమినూన వ బినిఅమతి ల్లాహి హుం యక్ఫురూన్ (అన్నహల్:73)**

అనగా: మీ కొరకు మీ జాతిలో నుండే జతలు పుట్టించిన వాడే అల్లాహ్. మీకు మీ జతలలో నుండే కుమారులను, మనుమలను ప్రసాదించెను. మీకు పరిశుభ్ర వస్తువులలో నుండి అహారము నొసంగెను. మరివారు అసత్యమును విశ్వసింతురా? అల్లాహ్ వరములను నిరాకరింతురా?.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా మహిళలు మరియు పురుషులు ఇరువురు సమానమే అని తెల్పినాడు.

### అల్లాహ్ తాలా సాన్నిహిత్యాన్ని పొందు మార్గములు కూడ ఇరువురికి సమానంగానే ఉన్నాయి:-

ప్రపంచంలో మానవుని యొక్క జన్మయొక్క ఉద్దేశమేమనగా అతడు అల్లాహ్‌ను ఆరాధించాలి మరియు అల్లాహ్‌తో తన అనుబంధాన్ని పెంచుకోవాలి. ఈ ఆంశంలో పురుషుల కంటూ ఎలాంటి ప్రత్యేకత లేదు. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహపు పొందుటకు ఉన్నటు వంటి మానవ జాతి లక్ష్యములు స్త్రీలకు మరియు పురుషులకు సమానంగా ఉన్నాయి. అల్లాహ్ దృష్టిలో గౌరవనీయతకు గల ప్రామాణికం నిష్టాపరత మాత్రమే.

**లితఆరఫూ ఇన్న అక్రమకుం ఇన్దల్లాహి అత్ఖాకుం ఇన్నల్లాహా అలీమున్ ఖబీరున్ (అల్ హుజ్‌రాత్:14)** అనగా నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్టాపరుడే, అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సదా జాగరూకుడు అని గుర్తుంచుకొనుము.

నిష్టాపరతను సాధించుకొనుటకు ప్రయత్నించు మార్గాలు ఇరువురికి సమానంగానే ఒకే విధముగానే ఉన్నాయి. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. **అన్ని లా ఉజీఉ అమల ఆమిలిన్ మ్మిన్ కుం మ్మిన్ జకరిన్ అవ్ఉన్సా (ఆలే ఇమ్రాన్:196)** నేను మీలో ప్రయత్నించువారి ఏ ప్రయత్నాన్ని కూడ వృధా చేయను. వారు పురుషులైనను, స్త్రీలు అయినను.

మరల ఇలా తెలిపాడు: **ఇన్నల్ ముస్లిమీన వల్ ముస్లిమాతి వల్ మూమినీన వల్ మూమినాతి వల్ ఖానితీన వల్ ఖానితాతి వస్సాదిఖీన వస్సాదిఖాతి వస్సాబిరీన వస్సాబిరాతి వల్ ఖాషిఈన వల్ ఖాషి ఆతి వల్ ముతసద్దిఖీన వల్ ముతసద్దిఖాతి వస్సాయిమీన వస్సాయిమాతి వల్ హాఫిజీన ఫురూజహుం వల్ హాఫిజాతి వజ్జాకిరీనల్లాహా కసీరన్ వజ్జాకిరాతి అఅద్దల్లాహు లహుం మఘ్ఫిరతన్ వ్వఅజ్‌రన్ అజీమా (అహ్‌జాబ్:36)** అనగా ముస్లిం పురుషులు, ముస్లిం స్త్రీలు, విశ్వాస పురుషులు, విశ్వాస స్త్రీలు, విధేయులైన పురుషులు, విధేయులైన స్త్రీలు, సత్యపురుషులు, సత్య స్త్రీలు, సహనమును అవలంభించు పురుషులు, సహనమును అవలంభించు స్త్రీలు, వినమ్రులైన పురుషులు, వినమ్రులైన స్త్రీలు, దానములు చేయు పురుషులు, దానములు చేయు స్త్రీలు, ఉపవాస నియమమును పాటంచు పురుషులు, ఉపవాస నియమమును పాటించు స్త్రీలు, తమ గుప్తాంగములను భద్రపరచుకొను పురుషులు, భద్రపరుచుకొను స్త్రీలు, అల్లాహ్‌ను తరుచుగా స్తుతించు పురుషులు, తరుచుగా స్తుతించు స్త్రీలు, వీరందరి కొరకు అల్లాహ్ నిశ్చయముగాఆ క్షమాపణ, గొప్ప ప్రతిఫలము సిద్ధము చేసియున్నాడు.

నిఖా సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నుకున్న సూక్తులలో కూడ భార్యభర్తల హక్కులను, బాధ్యతలను గూర్చి వివరముగా పేర్కొనడమైనది.

ఖుర్ఆన్ కరీంలో ఈ విధముగా గలదు: **యా అయ్యుహన్నాసు త్తఖూ రబ్బకుముల్లజి ఖలఖకుమ్ మ్మిన్ న్నఫ్సిన్ వ్వాహిదతిన్ వ్వ ఖలఖ మిన్హా జౌజహా వబస్స మిన్హుమా రిజాలన్ కసీరన్ వ్వ నిసాఅ వత్త ఖుల్లాహ ల్లజి తసాఅలూన బిహీ వల్ అర్హామ. ఇన్నల్లాహ కాన ఆలైకుం రఖీబ** (అన్నిసా:2) అనగా ఓ విశ్వాసులారా! మీ ప్రభువు ధర్మమును అనువర్తింపుడు. అతడు మిమ్ములను ఒక ప్రాణితో సృష్టించెను. దాని నుండి జతను సృష్టించెను. వారిరువురి నుండి పురుషులను స్త్రీలను అనేకములైన వారిని వ్యాపింజేసెను. అల్లాహ్‌కు భయపడుడు, అతని నామము ద్వారానే మీరు ఒకరితో నొకరు యాచించుదురు. గర్భముల (అవసరాలను) కూడ దృష్టిలో నుండుకొనుడు. నిశ్చయముగా అల్లాహ్ మిమ్ములను పర్యవేక్షించు చుండును.

అదే విధముగా " **యా అయ్యు హల్లజీన ఆమనూ త్తఖుల్లాహ వఖూలూ ఖౌలన్ సదీద ం యుస్లిహ్ లకుం అఅమా లకుం వ యఘ్ఫిర్‌ల కుం జునూబకుం వ మన్ య్యుతిఇల్లాహ వ రసూలహు ఫఖద్ ఫాజ ఫౌజన్ అజీమా** " (అహ్‌జాబ్:71-72) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుడు. స్పష్టమైన, సరియైన మాట మాటాడు చుండుడు. ం అతడు మీ కొరకు మీ కర్మలను సంస్కరించును. మీ పాపములను క్షమించును. ఎవడేని అల్లాహ్‌కు అతని ప్రవక్తకు విధేయుడైనచో నిశ్చయముగా అతడు గొప్ప విజయము పొందినవాడగును.

మరల చూసినచో " **యా అయ్యుహల్లజీన ఆమనూ త్తఖుల్లాహ వల్ తన్‌జుర్ నఫ్సున్ మ్మా ఖద్దమత్ లిఘదిన్ వత్తఖుల్లాహ ఇన్నల్లాహ ఖబీరున్ బిమా తఅమలూన్."** (హషర్:19) ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుడు. ప్రతి ప్రాణి రేపటి కొరకు ముందు పంపునదేమని దృష్టియందుంచు కొనవలెను. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ బాగుగా ఎరుగును.

ఓ విశ్వాసులారా! అని సంబోధించి పలకే పలుకులో పురుషులు మరియు స్త్రీలు ఇరువురు ఉన్నారు. ఈ సృష్టి కర్త ఒకే ప్రాణితో అనగా ఒక స్వభావ తత్వం గల పురుషులను మరియు స్త్రీలను ఒకే రకమైన మేథోశక్తిని, భావజాలములను, కోరికలను కల్గిన విధముగా మానవ రూపంలో సృష్టించాడు. ఆ తరువాత ఒకరు మరొకరి పట్ల శ్రద్ధ తీసుకోండి, బంధువు మిత్రులతో ఉత్తమముగా వ్యవహరించండి అని ఆదేశించాడు. ఆపై నిష్టాపరతను అవలంభించుము అని మరియు అల్లాహ్‌కు భయపడుడు అని కూడ ఆదేశించాడు.

కావున ప్రతి అహ్మదీయ పురుషులు స్త్రీలు ఈ ఆదేశాలను దృష్టి యందుంచుకొని అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు జీవితాన్ని ప్రారంభించ వలెను. అంతేగాకా నేను అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుచున్నాను. ఇందులో కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రీతియే ఉద్దేశమని ఆలోచించాలి. ఇలాంటి ఆలోచనలు కల్గియున్నచో ఇతరుల హక్కులను హరించి వేయడం లేదా ఇతరులపై దౌర్జన్యం చేయడం వంటి ఆలోచనలు రావు. ఒకరు మరొకరి యోగక్షేమాలను గూర్చి ఆలోచించినచో వ్యక్తిగతంగా మరియు సామాజిక పరంగా శాంతియుత జీవినం గడుపవచ్చును. ఫలితముగా రాబోవు తరాల వారు కూడ సంస్కరణ దృక్పథంతో జన్మించుతారు.

### పురుషులు స్త్రీలు ఒకరు మరొకరికి దుస్తువుల వంటి వారు:-

ఖుర్ఆన్ మజీద్‌లో ఇలా గలదు. **హున్న లిబాసుల్లకుమ్ వ అన్‌తుమ్**

**లిబాసుల్ల హున్న** (బఖ్రాహ్:188) అనగా మీరు వారికి దుస్తువుల వంటి వారు, వారు మీకు దుస్తువుల వంటి వారు. దుస్తువులు లోపాలను కప్పిపుచ్చు తుంటాయి. మానవున్ని సౌందర్యవంతముగా కనిపించేలా చేస్తాయి. చలి మరియు వేడి నుండి కాపాడుతాయి.

నిఖా ఒప్పందం తరువాత పురుషులు, స్త్రీలు ఒక బంధనంలో బంధించబడుతారు. ఈ బంధాన్ని కాపాడుకోవడం ఇరువురి బాధ్యత. ఈ బంధం పరస్పర నమ్మకంతో కొనసాగుతుంది. కావున భర్తలు భార్యల నమ్మకాన్ని వమ్ము చేయకూడదు, భార్యలు భర్తల నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. అప్పుడే కుటుంబం సంతోషంగా ఉంటుంది. ఒకరు మరొకరి గొప్పత్యలకు న్యాసవంతులు, రక్షకులుగా ఉండవలెను. ఇరువురు ఒకరి పట్ల మరొకరు ఉన్నతమైన విలువలతో వ్యవహరించవలెను. అలా వ్యవహరించడం వలనే సమాజంలో ఇరువురికి గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఎవరికి కూడ ఎలాంటి ఆరోపణలు చేయుటకు అవకాశం లభించదు. ఒకరిని మరొకరు భరించాలి. ఒకరి తప్పిదాలను మరొకరు మన్నించాలి, పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఒకరు మరొకరికి తోడుగా నిలవాలి. ఇవే ఖుర్ఆన్ బోధనలు. ఇందుకోసం సహనంతో, వ్యవహార అవగాహనను కల్గి ఉంటూ కోపాన్ని తప్పకుండా అణుచుకోవాలి. మిమ్ములను మీరు అదుపు చేసుకోలేనప్పుడు ఒకరు మరొకరిపై ఆరోపణలు చేసుకోవడం, ఒకరు మరొకరి తప్పులను ఎత్తిచూపడం వంటివే జరుగుతాయి. ఫలితముగా సమాజంలో చులకనైపోతారు. ఇలాంటి వ్యవహారము అల్లాహ్‌కు ఏ మాత్రం ఇష్టముండదు.

హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. “ **ఇన్న మిన్ అఅజమిల్ అమానతి ఇన్‌ద ల్లాహి యౌమల్ ఖియామతి ర్రజుల యుఫ్జి ఇలా ఇమ్‌రఅతిహీ వ తుఫ్జీ ఇలైహి సుమ్మ యన్‌షురు సిర్రహా ” (సుననున్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫీ నఖ్‌లిల్ హదీస్)** అనగా ఒకరు తన జీవిత భాగస్వామితో ఒకవైపు జీవనం కొనసాగిస్తూ మరోవైపు తన జీవిత భాగస్వామి లోపాలను ఇతరులకు తెలియ జేయువారు అల్లాహ్ దృష్టిలో ప్రళయ దినమున ద్రోహులుగా పరిగణించబడుతారు.

కావున తమ కుటుంబ మరియు వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పకుండా జాగ్రతగా ఉండాలి. కొన్ని సార్లు తల్లిదండ్రులు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి గుచ్చి గుచ్చి అడుగుతుంటారు. అలా వారు భార్యభర్తల జీవితంలో తలదూర్చుతారు. ఫలితముగా వ్యవహారాలు ఇంకా తప్పుదారి పడుతాయి. అందుకే భార్య భర్తలు ఇరువురి భాధ్యత ఏమిటనగా తమ విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇతరులు కూడ మరొకరి విషయాలను గుచ్చి గుచ్చి అడుగకూడదు. ఫలితముగా దుస్తువులు చిరిగిన పరిస్థితి ఏర్పడుతుంది.

## ఖుర్ఆన్ కరీం స్త్రీలకు కూడ పురుషుల వలే జీవించే హక్కును కల్పిస్తుంది:-

ఇస్లాంకు పూర్వం ఆడపిల్ల జన్మించడంను చాలా చెడుగా భావించేవారు. కొన్ని సందర్భాలలో కొన్ని తెగల వారు తమ ఆడపిల్లలను సజీవ సమాధి చేసేవారు. ఖర్చుల పెరుగుదల మరియు బాధ్యతల దృష్ట్యా ఆడపిల్లను భారంగా భావించేవారు. అల్లాహ్ తాలా ఆడపిల్లలను హత్య చేయకూడని ఆదేశించాడు. ఆడసంతానాన్ని దేవుని కరుణగా, స్వర్గమునకు మార్గమునిసేవారు అని శుభవార్తను అందించాడు. ఖుర్ఆన్ ఆదేశం ఈ విధముగా ఉన్నది.

**వలా తఖ్‌తులూ అవ్‌లాదకుం ఖష్‌యత ఇమ్‌లాఖిన్ నహను నర్‌జుఖు హుం వ ఇయ్యాకుం ఇన్న ఖతలహుం కాన ఖిత్‌అన్ కబీర**

(బనీ ఇస్రాయీల్:32)

అనగా తమ సంతానమును పేదరికం భయముతో చంపకుడు. వారికి మరియు మీకు ఆహారం అనుగ్రహించువారము మేమే కదా! వారిని చంపుట నిశ్చయముగా పెద్ద నేరము.

హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆడపిల్లల జననంను కీడుగా కాకుండా శుభసూచికముగా నిర్ధారించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరి ఇంటిలోనైన ఆడపిల్ల జన్మించినచో అల్లాహ్ వారి ఇంటికి దేవదూతను పంపించగా వారు ఆ కుటుంబీకులతో మీకు శుభములు కల్గుగాకా! అని ఆశీర్వదిస్తూ ఆ బాలికను తమ రెక్కల చాయలోకి తీసుకుంటారు. ఆ బాలిక తలపై చేతితో నిమిరుతారు. ఆపై ఒక బలహీన ప్రాణం నుండి జన్మించిన మరొక బలహీన ప్రాణం ఈ బాలిక అని అంటారు. ఎవరైతే ఆ బాలికను పెంచి పోషిస్తుంటారో, వారికి ప్రళయదినమును అల్లాహ్ సహాయ సహకారములు అందుతాయి. ” **(తిబ్రానీ, ఫిస్సఫీరి)**

## బాలికలకు ఉన్నతమైన విద్యాబుద్ధులను నేర్పించడం వారి ప్రాథమిక హక్కు:-

విద్యను అభ్యసించడం ప్రతి ముసల్మాను పురుషుడు, ప్రతి ముసల్మాను స్త్రీ యొక్క బాధ్యత అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. బాలికలను విద్యను నేర్పించడం పుణ్యకారముగా భావించడం జరుగును. బాలికలకు విద్యను నేర్పువారికి స్వర్గపు శుభవార్తను అందించడం జరిగింది. ఖుర్ఆన్ మజీద్ పురుషులకు మరియు స్త్రీలకు ఈ దుఆను నేర్పించింది. అనగా రబ్బి జిద్‌ని ఇల్‌మా (తాహా:115) ఓ నా సంరక్షకుడా! నీవే మాకు విద్యను నేర్పించుము.

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు:

**అన్ అబ్దుల్లాహి ఇబ్నే మస్‌వూదిన్ రజియల్లాహ్ అన్‌హు ఖాలా ఖాలతి న్నిసాఉ లి న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లమ ఘలబనా అలైక ర్రిజాలు ఫజ్‌అల్ లనా యౌమన్ మ్మిన్ నఫ్‌సిక ఫవఅద హున్న యౌమన్ ల ఖియహున్న ఫీహి ఫవఅఝుహున్న వ అమర హున్న** (సహి బుఖారి. )

ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళ విద్య మరియు క్రమశిక్షణ తరగతుల కోసం ఒక రోజును కేటాయించేవారు. ఆ రోజు వారిని ఉద్దేశించి ప్రసంగించేవారు. మరియు వారి ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చేవారు.

**మన్ ఉలిదత్ లహు ఇబ్‌నతున్ ఫలం యిద్‌హా వలం యుహిన్‌హా వలం యూసిర్ వలదహు అలైహా యఅని అజ్జకర అద్‌ఖలహు ల్లాహు బిహాల్ జన్నత** (అహ్మద్, వ సహిహుల్ హాకిం, వ వాఫిఖ జ్జహబి)

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరి ఇంటిలోనైతే బాలిక జన్మించినచో వారు ఆ బాలికను హత్య చేయకుండా, ఆ బాలికను తక్కువచేసి చూడకుండా, ఆ బాలికపై తమ కుమారులకు ప్రాధాన్యతను ఇవ్వకుండా పెంచినచో అల్లాహ్ తాలా ఆ బాలిక ద్వారా ఆ కుటుంబ సభ్యులకు స్వర్గమునకు మార్గంను తెరుచును.

ఖుర్ఆన్ కరీం బోధనలను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శజీవితంను చూసినచో “బాలికలకు మంచి విద్యా బుద్ధులను నేర్పించడం, మంచి క్రమశిక్షణను ఇప్పించడం, వారి అవసరాలన్నింటిని తీర్చడం ” ప్రతి ముసల్మాను వ్యక్తి బాధ్యత అని అర్థమవుతుంది.

## మహిళల మనోభావలను కాపాడడం కూడ మహిళల హక్కుయే:-

ప్రపంచంలోని అనేక సమాజాలలో మహిళలతో ఎంత దురుసుగా ప్రవర్తిస్తారనగా నిజానికి వారికి మనోభావాలు, ఆత్మన్యూన్యతే లేదనట్లుగా వ్యవహరిస్తారు. ఉచిత వస్తువుగా భావిస్తుంటారు. కొనుగోలు అమ్మకాలకు అనువైన వ్యక్తిగా, వాటాలో భాగంగా భావించేస్తుంటారు. మహిళలను మానవులుగానే భావించరు. కొందరు మహిళలను ఒక ఆట బొమ్మగా

చూస్తుంటారు. అంతేగాని ఆమే అదృష్టాన్ని మార్చుదామని ఎవరు ఆలోచించరు.

కాని ఖుర్ఆన్ కరీం మాత్రం మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించింది. మహిళలకు గౌరవప్రదమైన స్థానమును కల్పించింది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలను మృదుస్వభావికులుగా, బలహీనులగా పేర్కొన్నారు. వారిపట్ల జాగ్రతగా వ్యవహరించాలని, వారితో ఉత్తమముగా నడుచుకోవాలని ఆదేశించారు. అంతేగాకా ఏ పిల్లవాడైన ఏడుస్తున్నచో నమాజ్‌ను సంక్షిప్తం చేయాలని తద్వారా తల్లికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని ఆదేశించారు.

**(బుఖారి కితాబుల్ అజాన్, బాబ్ మన్ అఖఫ అస్సల్వాత్)**

హుజూర్ (స) ఏదేని ప్రాంతానికి ప్రయాణించినచో తమ శ్రీమతులను కూడ తోడుగా తీసుకవెళ్ళేవారు. ఈ క్రమంలో బృంద సభ్యులను నెమ్మదిగా నడమని సూచించేవారు. ఒకసారి ఒక ప్రయాణంలో అనుచరులు గుర్రాలపై, ఒంటెలపై వేగంగా ప్రయాణిస్తుండగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

రిఫ్ఖన్ బిల్ ఖవారీర అనగా నెమ్మదిగా ప్రయాణించండి! తోడుగా మహిళలు ఉన్నారు. ఒకవేళ మీరు ఇలా వేగంగా ఒంటెలను పరిగెత్తించినచో వాటిలపై ఉన్నటు వంటి అద్దాలు పగిలిపోతాయి. (మహిళలు పడిపోతారు)
**(బుఖారి కితాబుల్ అదబ్, బాబుల్ మ ఆరిజ్ మన్‌దూహత అనిల్ కజ్బ)**

### ఇస్లాం పురుషుల వలే మహిళలకు కూడ శుభకార్యాలయాలలో పాల్గొనే అవకాశాన్ని కల్పించింది:-

ఖుర్ఆన్ కరీం ఎంతో పటిష్టముగా మహిళల హక్కులను మరియు వారి స్థాయిని సమాజంలో నిలబెట్టింది. సమాజంలో చేపట్టె ప్రతి కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని సూచించింది. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పండుగ మరియు పర్వదినములలో మహిళలను మరియు పిల్లలను ఇస్లామీయ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు. అదే విధముగా ఏ మహిళ వద్దనైన లేదా ఏ బాలిక వద్దనైన ముసుగులనిచో వారు ప్రక్కవారిని బదులు అడిగి తీసుకోవాలని, అంతేగాకా నమాజ్ చదవలేని స్థితిలో ఉన్న మహిళలు కూడ పండుగ రోజున చేయునట్టి సామూహిక దుఆలో తప్పకుండా పాల్గొనాలని కోరినారు.

**(బుఖారి కితాబుల్ ఈదైన్)**

### ఖుర్ఆన్ మజీద్‌లో మహిళల హక్కులను గూర్చి ప్రత్యేకమైన ఆదేశాలు మరియు సూచనలు:-

ఖుర్ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:
" ఓ విశ్వాసులారా! స్త్రీల ఆస్తిని వారి అంగీకారము లేకుండ సంక్రమింప జేసుకొనుట ధర్మ విరుద్ధము. వారికి ఇచ్చిన దానిలోనే కొంతైనా తిరిగి తీసికొనుటకు వారిని కష్టపెట్టుట కూడ ధర్మ విరుద్ధము. వారు స్పష్టముగా అవినీతికి గురైనప్పుడు ఇట్లు చేయవచ్చును. వారితో సత్ప్రవర్తనతో వ్యవహరించుచు జీవనం సాగించవలెను. మీరు వారిని ఇష్టపడినచో మీరు ఇష్టపడని దానిలో అల్లాహ్ మేలును, మంచిని పెట్టి ఉండవచ్చును.

**(అన్నిసా: 20)**

ఖుర్ఆన్ బోధనల ప్రకారం తల్లికి ఆమే పిల్లల ఆస్థి నుండి భాగం నిర్ధారించబడింది. అదే విధముగా భార్య భర్త ఆస్థిలో నుండి, కూతురికి తండ్రి ఆస్థిలో నుండి భాగాన్ని నిర్ధారించబడింది. కొన్ని సందార్భలలో సోదరిని సోదరుడికి వారసురాలిగా కూడ నిర్ధారించింది.

### మహిళల నుండి సలహాల తీసుకోవడం కూడ ముఖ్యమే:-

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: కొన్ని ముఖ్యమైన విషయాలలో తప్పకుండా మహిళల అభిప్రాయాలను, సలహాలను తీసుకోవాలి. స్వయముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలాగే సలహాలు తీసుకునేవారు. హజ్రత్ ఉమర్ రజి కాలంలో జరిగిన కొన్ని ప్రముఖ ఘట్టాలలో ఇస్లాం మహిళల నుండి అభిప్రాయాలను సేకరించినట్లుగా తెలుస్తుంది.

హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! మేము మూర్ఖత్వపు కాలంలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యతను ఇచ్చేవారము కాదు. కాని అల్లాహ్ తాలా మహిళల హక్కులను ఖుర్ఆన్ కరీంలో ఆదేశాల రూపంలో పొందుపరిచాడు. అంతేగాకా ఆస్థులలో కూడ మహిళలకు భాగాలను కేటాయించాడు.

**(బుఖారి కితాబుల్ తఫ్సీర్, తహరీమ్ అధ్యాయం)**

### మహిళలతో మృదువుగా వ్యవహరించవలెను:-

మహిళలను శిక్షించుటకు అనుమతి ఇచ్చింది అని కొందరు ఇస్లాంపై ఆరోపణలు చేస్తుంటారు. కాని వాస్తవమేమనగా ఈ అనుమతి కూడ కుటుంబ వ్యవస్థను కొనసాగించడం కోసమే అని, ఇందుకు కూడ కొన్ని నిబంధనలను


## బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పినారు:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక ఉర్దూ, హిందీ, బెంగాళీ, తెలుగు, మలయాలం, తమిళం, కన్నడం, ఒరిస్సా వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 9915379255 e-mail:managerbadrqnd@gmail.com MANAGER

నిర్ధారించడం జరిగిందనే విషయాన్ని కూడ తెలుసుకోవాలి. అంతేగాని ఇట్టి అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోవడానికి మాత్రం కాదు. హుజూర్ (స) ఇలా తెలిపారు: **లా తజ్రిబూ ఇమాఅల్లాహి** అనగా మహిళలు అల్లాహ్ తాలా యొక్క భక్తిపరురాల్లు. కావున వారిపై చేయి చేసుకోకూడదు.

మహిళలతో కఠినముగా వ్యవహరించేవారిని గూర్చి హుజూర్ (స) ఇలా తెలిపారు: **లయిస ఉలాఇక బి ఖియారికుం** (సునన్ అబూ దావూద్, కితాబున్నిఖా బాబ్ ఫి జరబున్నిసా) అనగా ఇలాంటి వారు మీ సమాజంలో ఉత్తమమైన వారు కారు.

హజ్రత్ ముఆవియా బిన్ హిందా ఇలా ఉల్లేఖించారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా ప్రశ్నించాను. ఓ రసూలుల్లాహ్! మాపై మా భార్యలకు ఉన్న హక్కులు ఏమిటి?. అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా మీకు అనుగ్రహించిన అహారమునే మీరు వారికి కూడ వడ్డించండి. మీరు ధరించు విధముగానే వారికి కూడ దుస్తువులను ఏర్పాట్లు చేయండి. వారిని కొట్టవద్దు, వారిని తిట్ట వద్దు, వారిని మీ ఇళ్ళ నుండి బలవంతముగా పంపించవద్దు.

(అబూదావూద్)

మహిళల యొక్క అన్ని రకాల హక్కులను కాపాడినటు వంటి ధర్మ శాస్త్రము ఈ ప్రపంచంలో ఖుర్ఆన్ ఒక్కటే. అంతేగాకా మహిళలతో మృదువుగా నడుచుకోవాలని, సత్ప్రవర్తనతో మెలగాలని కూడ ఆదేస్తుంది. ఈ విషయాన్నే ఖుర్ఆన్ కరీం **వ ఆషిరూహున్న బిల్ మాఅరూఫి** (అన్నిసా:20) అనగా వారితో సత్ప్రవర్తనతో వ్యవహరిస్తూ జీవనంను సాగించుము.

ఆయా బోధనలను అనుసరించే మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు. **ఖైరుకుం ఖైరుకుం లి అహ్లిహి వ అనా ఖైరుకుం లి అహ్లి** (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫజల్ అజ్వాజు న్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం) అనగా తమ కుటుంబ సభ్యులతో బాగుగా వ్యవహరించువారే మీలో ఉత్తములు. కుటుంబ సభ్యులతో ఉత్తమముగా వ్యవహరించే విధానంలో నా ఆదర్శం మీ అందరి కన్న ఉత్తమమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

అశ్లీలతకు పాల్పడినప్పుడు తప్ప మిగిలిన సందర్భములో చోటు చేసుకునే మహిళ అలకలు, మొహం చాటు చేసుకోవడాలను పురుషులు భరించాలి..... పురుషుడై ఉండి మహిళలతో గొడవపడడంను విన్నచో నాకు చాలా ఆశ్చర్యమేస్తుంది. అల్లాహ్ తాలా మనలను పురుషులుగా పుట్టించాడు. వాస్తవానికి ఇది మనపై అతని అతి గొప్ప ఉపకారం. ఇందుకు కృతజ్ఞత ఏమిటనగా మనం మహిళల పట్ల మృదువుగా, సున్నితముగా వ్యవహరించ వలెను.

ఒకసారి ఒక మిత్రుడి కఠినస్వభావం మరియు దుర్భాషణలను గూర్చిన ప్రస్తావన వచ్చింది. తన భార్యను హింసిస్తున్నట్లుగా ఫిర్యాదు కూడ అందింది. హుజూర్ (అ) ఆ విషయాన్ని వినగానే చాలా అయిష్టతను ప్రదర్శించారు. ఆపై ఇలా తెలిపారు. మన జమాఅత్ సభ్యులు ఇలా వ్యవహరించకూడదు ..... ఈ విషయంలో నా పరిస్థితి ఎలా ఉంటుందనగా, ఒకసారి నేను నా భార్యను పెద్దగా పిలిచాను. ఆ తరువాత ఆలోచించి చూడగా నేను పెద్దగా పిలవడంలో కోపం కూడ కలిసింది అని అర్థమైనది. వాస్తవానికి నేను బాధించునట్లుగా లేదా అసభ్యపదజాలంను కూడ పలుక లేదు. అయినా కూడ నేను చాలా సమయం వరకు ఇస్తిగ్ఫార్ పఠించాను. చాలా భయభక్తులతో నవాఫిల్ నమాజ్‌లు చదివాను. కొంత సద్కా (దానధర్మములు) కూడ చేశాను. నా భార్యను పెద్దగా పిలిచినందుకు అల్లాహ్ ఎక్కడ ఆగ్రహిస్తాడో అని ఆందోళన చెందాను. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 307, ఎడిషన్ 1988)

మరల ఇలా తెలిపారు “ భార్యభర్తల మధ్య ఉండవలసిన సంబంధం , అన్యోన్యత ఒక స్వచ్ఛమైన, నిజమైన మిత్రుల మధ్య ఉన్నట్లుగా ఉండవలెను. మానవుని ఉత్తమ గుణగణాలను గూర్చి మరియు అల్లాహ్ తాలా ఉన్నటు వంటి అనుబంధాన్ని గూర్చి ప్రథమ సాక్ష్యమునిచ్చువారు ఈ మహిళలే. ఒకవేళ వారితోనే నీ ప్రవర్తన సరిగా లేనిచో మరి అల్లాహ్ తాలా మీతో సంధి ఎలా చేసుకోగలడు?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. **ఖైరుకుం ఖైరుకుం లి అహ్లిహి** అనగా మీలో మీ కుటుంబ సభ్యుల పట్ల ఉత్తమముగా వ్యవహరించువారే మీలో ఉత్తములు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 300, ఎడిషన్ 2003)

## నిశ్చితార్థం, వివాహం, విడాకులు, విడిపోవడంలో మహిళల అభిప్రాయాన్ని కూడ పరిగణలోకి తీసుకోవాలి:-

ఇస్లామీయ బోధనల ప్రకారం తల్లిదండ్రులు యువతికి సంరక్షకుడి హోదాలో యువతులకు అనువైన సంబంధంను అన్వేషించాలి. ఆ తరువాత సంబంధం కుదుర్చుకొను విషయంలో తప్పకుండా యువతి అభిష్టాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

ఒక దుష్టుడు, తిరుగుబోతు, ఇష్టంలేని వ్యక్తిని భర్తగా తిరస్కరించు, విడాకులు తీసుకొను, వివాహాన్ని రద్దుచేసుకొను విశేష హక్కులను ఇస్లాం మహిళలకు అనుగ్రహించింది. వితంతువులకు మరియు విడాకులు పొందిన మహిళలకు తిరిగి వివాహం చేసుకొను సువర్ణ అవకాశాన్ని కూడ ఇస్లాం కల్పించింది. ఈ క్రమంలో హుజూర్ (స) ఇలా తెలిపారు. **“ మహిళ తన వ్యక్తి గత జీవితంను గూర్చి నిర్ణయం తీసుకోవడంలో తన సంరక్షకుడి కంటే ఎక్కువ హక్కును కల్గి యుంటుంది”**. (బుఖారి, కితాబుల్ న్నిఖా)

మరల ఇస్లాం మహిళలకు కన్యాశుల్కపు హక్కును కూడ కల్పించింది. ఇస్లాం 1400 సంవత్సరాలకు పూర్వమే ఈ హక్కును మహిళలకు కల్పించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. “ ఒకరు ఒక యువతిని వివాహం చేసుకోవడానికి కన్యాశుల్కాన్ని నిర్ణయించి ఆ తరువాత దానిని చెల్లించకూడదనే సంకల్పంతో జీవనాన్ని కొనసాగించువాడు వ్యభిచారుడు. అదే విధముగా తిరిగి ఇవ్వకూడదనే ఉద్దేశంతో అప్పుతీసుకొని ముఖము చాటేసిన వ్యక్తి దొంగతో సమానం.

(మజ్మూఅ జవాఇద్, సంపుటి 4, పుట 131)

## మహిళ హక్కులను కాలరాసేవారికి హెచ్చరిక:-

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. హక్కులను చెల్లించని ఓ ప్రజలారా! దౌర్జన్యం చేస్తూ హక్కులను కాలరాసే ఓ ప్రజలారా! ఎల్లప్పుడు గుర్తుంచుకోండి! మీపై ఒక సర్వశక్తివంతుడు, గొప్పవాడైన అల్లాహ్ పర్యవేక్షకుడిగా ఉన్నాడు. అతని ఆదేశాలను పాటించకుండ, వివకంతో నిండి ఉన్నఆయా ఆదేశాలకు అనుగుణముగా ఆచరించకుండా మీరు శాంతి సామరస్యములతో, ప్రేమానురాగాలతో నిండిన సమాజాన్ని స్థాపించలేరు. ఇలాంటి వ్యవహారాలు అల్లాహ్ తాలాకు ఎట్టి పరిస్థితులలో ఇష్టం ఉండదు. కావున శ్రద్ధను చూపించండి!. వివేకంతో నడుచుకోండి, హక్కులను చెల్లించుటకు ముందుకు రండి. తద్వారా కరుణామయుడైన మరియు దయామయుడైన అల్లాహ్ మిమ్ములను కూడ కరుణించును. మీ పక్షంలో కూడ అతడు తన సుగుణాలను వర్షింపజేయును.

(ఖుత్బాజుమా 16, నవంబర్, 2007, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్‌నేష్నల్ 9 నవంబర్ 2007)

## పవిత్ర ఖుర్‌ఆన్ – దైవ ప్రవక్త (స) ప్రవచనాలు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాల ఆధారముగా.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఖుర్‌ఆన్ కరీం అనుగ్రహాలను గూర్చి వివరిస్తూ ఒకచోట ఇలా తెలిపారు. “దీని అనుగ్రహాలు, శుభముల ద్వారములు ఎల్లప్పుడు తెరిచే ఉంటాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో నిలిచినట్లుగా ఇది అన్ని కాలములలో ప్రత్యేకముగా, అమూల్యమైనదిగా నిలుస్తూనే ఉంటుంది. ” (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 57, ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. “వాస్తవమేమనగా, ముసల్మానులలో అధికులు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను వీడినారు. అయినా కూడ ఖుర్‌ఆన్ షరీఫ్ తేజస్సు, శుభములు, ప్రభావములు ఎల్లప్పుడు సజీవంగా, తాజగానే ఉంటూ వస్తున్నాయి. ఈ కావున నేను కూడ ఈ సాక్ష్యాన్ని ఇవ్వడానికే ఈ కాలంలో పంపబడ్డాను. అంతేగాక దీని పక్షమున నిలుచుటకు, సహాయ సహకారములు అందించుటకు అల్లాహ్ తాలా ఎల్లప్పుడు తమ దాసులను సమయానుకూలముగా పంపుతూనే ఉన్నాడు. ఎందుకనగా అతడు ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర వ ఇన్నా లహు లహాఫిజూన్ (అల్ హుజర్: 10) అనగా నిస్సందేహాముగా మేమే ఈ గ్రంథాన్ని (ఖుర్‌ఆన్‌షరీఫ్) అవతరింపజేశాము. కావున మేమే దీనిని సంరక్షిస్తుంటాము. అని వాగ్దానం చేశాడు. ” (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 116-117, ఎడిషన్ 1984)

కావున నేటి కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యదాసున్ని ఖుర్‌ఆన్ కరీం బోధనలను విస్తరింపజేయుటకు అవతరింప జేశాడు. ఖుర్‌ఆన్ కరీంను కాపాడుటకు పంపించాడు. ప్రజలకు తెలియని ఎన్నో విజ్ఞానాంశాలను నేర్పించాడు. హుజూర్ (అ) ద్వారా ఖుర్‌ఆన్ కరీం అనుగ్రహాల ఒక చెలిమనే కొనసాగించాడు. హుజూర్ (అ) ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలను ప్రపంచంలో సుస్థిరపర్చుటకే వచ్చారు.

కాని దురదృష్టవశాత్తు పేరుగాంచిన ఉలమాలు మాత్రం హుజూర్ (అ) వాగ్దానం చేసిన మొదటి రోజు నుండే హుజూర్ (అ)ను వ్యతిరేకించడంను తమ లక్ష్యముగా మార్చుకున్నారు. విజ్ఞతతో కూడిన ఎలాంటి ఆధారాన్ని వినడానికి కూడ సిద్ధముగా లేకున్నారు. అంతేగాకా సాధారణ ప్రజానికాన్ని కూడ తప్పుద్రోవ పట్టిస్తున్నారు. వారు స్వయముగా విద్య, విజ్ఞానంలకు దూరం ఉండడమే గాకుండా , ఎవరినైతే అల్లాహ్ తాలా ఈ కార్యమును నెరవేర్చుటకు అవతరింపజేశాడో అతని మార్గంలో కూడ ఆటంకాలను, అవరోధాలను కల్గించుటకు ప్రయత్నిస్తున్నారు. పైగా దీనినే వారు ఖుర్‌ఆన్ కరీంకు సేవచేయడంగా భావిస్తున్నారు.

నేటికాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బోధనల ఆధారంగానే మనకు ఖుర్‌ఆన్ కరీం విద్య, విజ్ఞానంలను అవగాహన కల్గుతుంది. అహ్మదియ్య జమాఅత్‌యే నేడు ప్రపంచంలో ఈ బాధ్యతను చేపట్టుతున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు ఖుర్‌ఆన్ కరీం ప్రాధాన్యతను, వైభవాన్ని, గౌరవాన్ని, స్థాయిని గూర్చి తమ రచనలలో కూలంకుశంగా తెలిపారు. అందించారు. వాటిని నేడు మీ ముందు ప్రస్తావించుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఖుర్‌ఆన్ బోధనలు సంపూర్ణమైనవి, పరిపూర్ణమైనవి అని పేర్కొనుచు ఇలా తెలిపారు. “నా సిద్ధాంతమేమనగా, ఖుర్‌ఆన్ తమ బోధనల పరంగా పరిపూర్ణమైనది. దీనిని మించిన సత్యం మరొకటి లేదు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ నజ్జల్‌నా అలైకల్ కితాబ తిబ్‌యానన్ లి కుల్లి షైయిన్ (అన్నహల్ : 90) అనగా మేము నీపై అన్ని ఆంశములను గూర్చి ప్రస్తావించబడిన ఎంత గొప్ప గ్రంథాన్ని అవతరింపజేశాము. మరల ఇలా తెల్పుచున్నాడు. మా ఫర్రత్‌నా ఫిల్ కితాబి మిన్ షైయిన్ (అన్ ఆమ్: 39) అనగా మేము ఈ గ్రంథములో ఏ ఆంశాన్ని కూడ ప్రస్తావించడాన్ని మర్చిపోలేదు. కాని దీనితో పాటు ” మరల ఇలా తెలిపారు. “ఖుర్‌ఆన్ కరీం ద్వారా అన్ని రకాల ధార్మిక సమస్యలను పరిష్కరించడం, తొలిగించడం మరియు అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు అన్ని రకాల సూక్తులను వాస్తవమైన విధముగా వివరించడం అనేవి ప్రతి దాసునికి, ప్రతి మౌల్వీకి సాధ్యమయ్యే పనికాదని కూడ నేను భావిస్తున్నాను. ” ఆయా సూక్తులను వివరించు, విశ్లేషించూ నేర్పును, వాటి ఆంతర్యమును గ్రహించి ఆయా విద్యలను, విజ్ఞానమును ముత్యాల వలే వర్ణించు ప్రావీణ్యతను అందరికి కల్పించబడలేదు. మరల ఇలా తెలిపారు. “ఈ ప్రత్యేక కార్యక్రమము దైవవాణి ద్వారా ప్రవక్తుత్వం లేదా దైవజనికం లభించి, సహకరించిన బడినవారే చేపట్టెదరు. కావున ఖుర్‌ఆన్ విజ్ఞానమును విశ్లేషించు, వర్ణించు సామర్థ్యం లేని వారు విశ్లేషించు, వివరించు కార్యక్రమమును వీడి క్రమంగా బోధిస్తు వస్తున్న మన పూర్వీకుల ఖుర్‌ఆన్ బోధనలను ఎలాంటి నిర్లక్ష్యం, అశ్రద్ధ చూపకుండా వాటికి అనుగుణముగా ఆచరించడమే ఉత్తమం. ”

అల్లాహ్ తాలా ఎవరికైతే ఈ సామర్థ్యములను, ఈ విద్యను, ఈ విజ్ఞానంను అందించలేదో వారు చేయవలసిన పని ఏమిటనగా పూర్వపు విశ్లేషకులు, మన పూర్వపు ఇమాంలు, మహాత్ములు, నిష్టాపరులు లిఖించినటు వంటి విశ్లేషణలను తమ దృష్టియందుంచుకొని వాటికి అనుగుణముగా నడుచుకోవాలి. తమకు ఉన్నంత ఖుర్‌ఆన్ విజ్ఞానంనకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించవలెను. అంతేగాని స్వీయముగా తప్పుడు అర్థాలను, భావాలను వ్యక్తపర్చరాదు.

మరల ఇలా తెలిపారు. “ ఎవరైతే దైవవాణులను, దైవజనికంను పొందుతారో మరియు పరిశుద్ధులుగా పరిగణించబడుతారో వారిపై అల్లాహ్ తాలా నిస్సందేహముగా సమయాను కులంగా ఖుర్‌ఆన్ బోధనల ఆంతర్యపు ద్వారాలను తెరుస్తుంటాడు. ” ఎవరైతే అల్లాహ్ ప్రత్యేక దాసులవుతారో, వారికి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ ఆంతర్య బోధనలను అందిస్తాడు. “అంతేగాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వైపు నుండి ఎలాంటి బోధనలు అందించలేదనే విషయాన్ని కూడ నిరూపిస్తాడు. ” కొందరు హదీసులు ఉన్నాయని అంటు ఉంటారు. కాని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీం విద్యను, విజ్ఞానంను అనుగ్రహించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్‌ఆన్ కరీం విద్యను కాకుండా మరేవిద్యను బోధించలేదని అర్థమవుతుంది. మరల ఇలా తెలిపారు. “ విశ్వసనీయ హదీసులలోని వాక్యములు, సంకేతాలు కూడ ఖుర్‌ఆన్ కరీం యొక్క వివరణలే. ఈ వాస్తవాన్ని గ్రహించడం వలన ఖుర్‌ఆన్ కరీం మహత్యములు కూడ వారిపై తెటతెల్లమవుతాయి. ” హదీసులలో మనకు లభించే కొన్ని వివరణల ద్వారా కొన్ని సూక్తుల విశ్లేషణలు మన లభిస్తాయి. వివరణలు లభిస్తాయి. ఖుర్‌ఆన్ కరీం బోధనలు వారికి అధికముగా తెలుస్తాయి. మరల ఇలా తెలిపారు. “పైగా ఆయా స్పష్టమైన సూక్తుల సత్యత వారిపై తెరువబడుతుంది. ఖుర్‌ఆన్ కరీంలో పేర్కొనబడిని ఆంశమే లేదని వైభవోపేతుడైన అల్లాహ్ తెల్పుచున్నాడు.” (అల్ హఖ్ ముబాహిసా లుధియాన, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 80-81)

నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు

వస్సలాంకు అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ విద్యను విజ్ఞానంను అనుగ్రహించుటకే అవతరింపజేశాడు.

మార్గదర్శనం పొందుటకు గల మొదటి మార్గం ఖుర్‌ఆన్‌యే అనే విషయాన్ని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " మీ మార్గదర్శనమునకై అల్లాహ్ మీకు మూడు వరములను ప్రసాదించినాడని నా విశ్వాసం. వాటిలో మొదటిది పవిత్ర ఖుర్‌ఆన్. ఇందులో అల్లాహ్ ఏకత్వం, అతని వైభవము, గొప్పదనమును గూర్చి చర్చించబడినది. యూదులు క్రైస్తవుల మధ్య గల భేదాభిప్రాయాల పరిష్కారము కూడ ఇందులో చూపబడింది. మరియమ్మ కుమారుడైనా ఏసు సిలువ ద్వారా మరణించబడ్డాడు. కావున అతడు శాపగ్రస్థుడు. ఇతర ప్రవక్తల వలే వారు ఉన్నత స్థాయిని పొందలేదనునది వారి తప్పిదములలో, భేదాభిప్రాయాలలో ఒకటి." అనగా అల్లహ్ తాలా హజ్రత్ ఈసా కు తన అనుగ్రహాన్ని అనుగ్రహించలేదని యూదుల అభిమతం. కాని ఇలా తెలిపాడు. " అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో నీవు అల్లాహ్‌ను కాకుండా మరెవ్వరిని ఆరాధించకుమని తెలుపబడింది." మొదట హజ్రత్ ఈసా పై మోపిన ఆరోపణలు సరైనవి కావని ప్రకటించింది. ఆ తరువాత ఖుర్‌ఆన్‌లో అల్లాహ్‌ను కాకుండా మరెవ్వరిని ఆరాధించకుము అని తెలుపబడింది." మానవులను గాని, జంతువులను గాని, సూర్య చంద్రులను గాని, నక్షత్రాలను గాని, మరే ఇతర మాధ్యమాలను గాని, మీ అంచంచల కోరికలు గల మనస్తత్వమును గాని. " అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో అన్ని రకాల అన్యారాధనలను నిషేదించాడు. ఈ విషయంలో హెచ్చరించాడు. ఎంతో స్పష్టముగా తెలిపినాడు. " కావున మీరు జాగ్రతపడుడు. దేవుని బోధనలకు గాని, పవిత్ర ఖుర్‌ఆన్ మార్గదర్శనమునకు గాని విరుద్ధముగా ఒక్క అడుగైనా వేయకుము. ఎవడేని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్‌ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము." ఖుర్‌ఆన్ ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. " దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి " మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి దైవవాణి ద్వారా ఇలా తెలిపాడు. "**అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్‌ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు."

ఖుర్‌ఆన్ మీకు పరోక్షముగా కూడ మార్గదర్శనము చూపుతుంది. మార్గదర్శనము కొరకు , ధార్మిక మార్గదర్శనం కొరకు ఖుర్‌ఆన్ సహకారం తప్పనిసరి అవసరం. ఇలాంటి బోధనలు ఉన్నటు వంటి, ఇలాంటి ఆలోచనలు ఉన్నటు వంటి, తమను అనుసరించువారికి ఇలాంటి హితోపదేశం చేయునట్టి ఖుర్‌ఆన్‌లో ఏ విధమైన మార్పులు చేర్పులు ఉంటాయా?. ప్రజలు కొంచమైన బుద్ధితో ఆలోచించాలి.

మరల ఇలా తెలిపారు. "ఖుర్‌ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది." ఒక రక్తపు మాంసం వలే ఉండేది. " పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. ఇంజీల్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ ఒక పావుర రూపంలో అవతరించినది. అది బలహీనమైన, శక్తిహీనమైన ఒక పక్షి. " పావూరం రూపంలో హజ్రత్ జిబ్రాయిల్ హజ్రత్ ఈసా అలైహిస్సలాం వద్దకు వచ్చేవారు అని అంటూ ఉంటారు కదా!. అది చాలా బలహీనమైన పక్షి. " దానిని పిల్లి కూడ పట్టుకోగలదు. అందుకోసమే క్రైస్తవులు రోజురోజుకు బలహీనతలకు లోనవుచున్నారు. వారిలో ఆధ్యాత్మికత కనుమరుగైనది." ఇప్పుడు వారి పరిస్థితి ఎలా ఉన్నదనగా మన ముందుకు వస్తున్న సంఖ్యలను, లెక్కలను చూసినచో క్రైస్తవులలో అధికులు క్రైస్తవంను వ్యతిరేకిస్తున్నారు. క్రైస్తవాన్ని వదిలి వేస్తున్నారు. అందుకే వారిలో ఆధ్యాత్మికత కనుమరుగు అవుతుంది. ముసల్మానుల దురదృష్టమేమనగా, ఖుర్‌ఆన్ ఉన్నప్పటికి కూడ దానికి అనుగుణముగా అనుసరిస్తూ ఆధ్యాత్మికత నుండి ప్రయోజనాన్ని పొందడం లేదు. పైగా ఖుర్‌ఆన్ విద్యను, విజ్ఞానమును వ్యాపింప జేయుటకు అవతరించిన వ్యక్తిని కూడ స్వీకరించకుండా వ్యతిరేకిస్తున్నారు. " ఎందుకనగా వారి విశ్వాసపు సుస్థిరత కేవలం పావురముపైనే ఆధారపడి యుండెను. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ మాత్రము భూమిపై నుండి ఆకాశము వరకు విస్తరించిన ఒక వైభవోపేతమైన రూపములో అవతరించి, తన ఉనికి స్వభావమును భూమ్యాకాశములలో నింపెను. కనుక ఆ పావురపు సామర్థ్యము ఎక్కడా? ఈ వైభవోపేతుని ప్రకాశములు ఎక్కడా?. ఈ ప్రస్తావన పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ గలదు. ఒకవేళ ఆధ్యాయములు, అర్థముల నుండి దూరముండనిచో పవిత్ర ఖుర్‌ఆన్ మానవున్ని కేవలం ఏడు రోజులలోనే పరిశుద్ధున్ని చేయగలదు."

ఒకవేళ సరైన విధముగా చూసుకున్నచో, ఈ గ్రంథ ఆదేశాలను అనుసరించినచో ఒక వారం రోజులలోనే మానవున్ని పరిశుద్ధున్ని చేయగలదు. " ఒక చేడు ఉద్దేశంగాని లేదా స్వార్థప్రయోజనాలు గాని లేకుండా ఉండి, మీరు స్వయముగా ఖుర్‌ఆన్ నుండి దూరముగా పారిపోకున్నచో అది మిమ్ములను సందేశహరుల వలే తీర్చిదిద్ద గలదు." అనగా సంపూర్ణ స్థాయిలో ఖుర్‌ఆన్ కరీం బోధనలను అనుసరించినచో, దాని ప్రతి ఆదేశాన్ని పాటించినచో ప్రవక్తల స్వభావ రీత్య మానవుల స్వభావంను మార్చగలదు. ఇది చాలా అత్యున్నత స్థాయి. ఈ స్థాయి నుండే మానవుడు ఖుర్‌ఆన్ కరీం శుభములనఱు పొందగలడు.

మరల ఇలా తెలిపారు. " పవిత్ర ఖుర్‌ఆన్ కాకుండా మరే ఇతర గ్రంథము తనను పఠించువారి కొరకు ప్రారంభములోనే **ఎహ్‌దిన స్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం** (ఫాతిహా: 6-7) అనే దుఆను నేర్పించి నమ్మకమును కల్పించింది. అనగా పూర్వికులకు చూపిన నీ వరముల మార్గము మాకు చూపుము. ఆ వరములు ప్రవక్తృత్వం, సత్యవాదుత్వం, అమరత్వం, సంస్కర్తత్వం." మరల ఇలా తెలిపారు. " అందుకే సహసించి ముందడుగు వేయుము మరియు పవిత్ర ఖుర్‌ఆన్ ఆహ్వానాన్ని తిరస్కరించకుము. మీ పూర్వీకులకు ఇచ్చిన వరములనే అది మీకు ఇవ్వదలిచినది."

(కిస్తియే నూహ్, రూహానిఖజాయిన్ సంపుటి 19, పుట 26-27)

అదే విధముగా ఖుర్‌ఆన్ తరువాత రెండవ మార్గదర్శనమునకు మార్గంగా వారు (అ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయం అని తెలిపారు. అదే విధముగా మూడవ మార్గంగా హదీసును పేర్కొన్నారు. ఎందుకనగా అది చాలా కాలం తరువాత , కొన్ని సంవత్సరాల తరువాత ఒక విధముగా చెప్పదలచినచో 100 సంవత్సరాల తరువాత వెలుగులోకి

వచ్చాయి. పైగా ఆ హదీసులు ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు భిన్నముగా ఉండకూడదు.

ఖుర్ఆన్ కరీం గౌరవ మర్యాదలను గూర్చి ఉపదేశిస్తూ మరల వారు (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్‌ను గౌరవించువారు ఆకాశం నందు గౌరవించబడుతారు.

దీనిని వివరించుచూ వారు (అ) మరల ఇలా తెలిపారు. "మీ కొరకు ఒక ముఖ్యమైన హితోపదేశము నిచ్చుచున్నాను. అదేమనగా ఖుర్ఆన్‌ను వియోగుల వలే వదిలి వేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్ఆన్‌ను ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు."

ఖుర్ఆన్ కరీం నుండి పూర్తిగా దూరంగా పారిపోకుము. దానిని అనుసరించడంను వదిలి వేయకుము. ఏ మాత్రం ఆచరించకుండ ఉండకూడదు. దానిని చదువుము. నిరంతరం చదువుము. దాని హితోపదేశములను ఆచరించుము. ఎందుకనగా " ఎవరైతే ఖుర్ఆన్‌ను ఆదరించుతారో వారే ఆకాశమందు గౌరవించ బడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితముపై ఖుర్ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవుల మార్గదర్శనము కొరకు భూమండలంపై ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల ఆదర్శనమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరో ప్రవక్తగాని, మధ్యవర్తి గాని లేరు. కావున మీరు ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. వారిపై ఇతరులెవరికి ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశము నందు మీరు విముక్తి పరులుగా పరిగణించబడుదురు. మరల గుర్తుంచుకొనుము. మరణానంతరము లభించునది ముక్తి కాదు. అది అనగా నిజమైన ముక్తి ఈ ప్రపంచమునందే తమ కాంతిని ప్రజ్వరిల్లించును."

విశ్వాసం ఎంత పటిష్టముగా మారుతుందనగా ఈ ప్రపంచంలోనే మానవునికి దాని తేజస్సు కనిపిస్తుంది. అన్ని రకాల అంధాకారములను ఎదురించుటకు మానవుడు సిద్ధముగా ఉంటాడు. ఇందుకు తాజా ఉదాహరణ కొన్ని రోజుల క్రితం బూకినాఫాసూకు చెందిన మన సోదరుల అమరత్వం నుండి మనకు లభిస్తుంది.

మరల వారు (అ) ఇలా తెలిపారు. "మోక్షపరులెవరు?. ఎవరైతే అల్లాహ్ సత్యవంతుడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ మరియు ప్రాణులందరి మధ్యవర్తి, సిఫారిసు కర్త అని, ఆకాశము క్రింద వారి సమస్థానము గల మరో ప్రవక్త లేదని, ఖుర్ఆన్ స్థానము నందుకొను మరో గ్రంథము లేదని నమ్మువారు ముక్తిపరులు. మరెవరిని కూడ సదా జీవించి ఉండాలని అల్లాహ్ కోరలేదు కాని, ఈ గౌరవప్రదమైన సందేశహరుడొక్కరే శాశ్వతముగా జీవించి ఉండాలని కోరెను."

(కిస్తియే నూహ్ ,రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)

మనం నవూజు బిల్లాహ్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమాన పరుస్తున్నాము అనే మరొక ఆరోపణను కూడ ఇందులో ఖండించడమైనది.

మరల ఖుర్ఆన్ షరీఫ్ ఖాతముల్ కుతుబ్ అనే అంశమును గూర్చి వారు (అ) ఇలా తెలిపారు. " ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ మరియు ఖుర్ఆన్ షరీఫ్ ఖాతముల్ కుతుబ్. కావున ఇక మరెలాంటి కలిమా లేదా మరో రకమైన నమాజు అంటూ ఏమి ఉండదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినటువంటి వాటిని మరియు ఆచరించినటువంటి వాటిని మరియు ఖుర్ఆన్ షరీఫ్‌లో ఉన్నవాటిని విడిచినచో మోక్షం లభించదు. వాటిని వదిలివేసిన వారు నరకానికి వెళుతారు. ఇదే మా సిద్ధాంతం, ఇదే మా విశ్వాసం. కాని వీటితో పాటు గుర్తుంచుకోవలసిన దేమనగా, ఈ సమాజం కొరకు దైవసంభాషణల మరియు దైవవాణుల ద్వారం తెరువబడేయున్నాయి. " అల్లాహ్ తాలా మాట్లాడుతాడు, సంబోధిస్తాడు. ఈ ద్వారాలు తెరిచే యున్నాయి. మూసివేయలేదు. " ఈ ద్వారము ఖుర్ఆన్ మజీద్ సత్యతకు మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఎల్లప్పుడు తాజా తాజా సాక్షాధారముగా నిలుచును. ఇందుకోసమే అల్లాహ్ తాలా ఫాతిహ్ అధ్యాయంలో ఈ దుఆను నేర్పించాడు. ఇహ్‌దినా స్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీనా అన్అమ్‌త అలైహిం (ఫాతిహ :6-7) " తెలిపారు. " అన్అమ్‌త అలైహిం మార్గం కోసం దుఆను నేర్పించడం జరిగింది. ఇందులో ప్రవక్తల అలైహిముస్సలాంల ప్రావీణ్యతలను సాధించుకొనుటకు సంకేతము గలదు. ప్రవక్తలకు అనుగ్రహించినటు వంటి విశిష్టతలు నిజానికి దైవజ్ఞానపు సంపూర్ణతలతో కూడి ఉన్నాయి. ఈ అనుగ్రహం వారికి సంభాషణలు, సంబోధనల పరంపర వలన లభించింది అని స్పష్టముగా తెలుస్తుంది. కావున మీరు కూడ వీటినే సాధించు క్రమంలో ఉండండి. ఈ అనుగ్రహాన్ని పొందుటకు ఖుర్ఆన్ షరీఫ్ ఈ దుఆను గూర్చిన మార్గదర్శనం చేస్తుంది. కాని దాని ఫలములు మాత్రం ఏమియు లభించవు లేదా ఆ స్థానము ఈ సమాజంలో ఏ వ్యక్తికూడ లభించదు అని భావించకుము. " ఒకవైపు ఈ దుఆలు చేస్తారు. మీరందరు దుఆలు చేయండి, ఫలితముగా మీలో ఎవరైతే ఈ స్థాయిని చేరుకోగలరో వారు ఈ స్థాయికి చేరుకోగలరు అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. వారు (అ) తెల్పుచున్నారు. కాని ముసల్మానుల విచిత్రకరమైన పరిస్థితి ఏమనగా, అల్లాహ్ తాలా ఈ దుఅను నేర్పించాడు. కాని ముసల్మానులు మాత్రం ఏ వ్యక్తికూడ చాలా మందిని ప్రక్కన పెట్టుము. ఏ ఒక్క వ్యక్తికూడ స్థాయి లభించదు. ఈ సమాజంలో ఏ ఒక్క వ్యక్తి కూడ ఆ స్థాయికి చేరుకోలేడు అని మాట్లాడుతుంటారు. మరల ఇలా తెలిపారు. "ప్రళయదినము వరకు ఈ ద్వారము మూయబడింది. " వారి దృష్టిలో. " ఇలాంటి వాటి వలన ఇస్లాం మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు అవమానములు జరుగుతున్నాయా? లేదా ఏదేని ప్రత్యేకత నిరూపించబడుతుందా? చెప్పండి. " మాపై నిందలు మోపుతున్నారు. ఇప్పుడు మీరే చెప్పండి. ఇది అల్లాహ్ తాలా నేర్పించిన దుఆ. అయినా కూడ మీరు ద్వారాలు మూసివేస్తున్నారు. ఇప్పుడు వారిని అవమానించు వారు ఎవరు? మీరా? లేదా మేమా?. మరల ఇలా తెలిపారు. "నేను సత్యం తెల్పుచున్నాను. ఏ వ్యక్తి అయితే ఇలాంటి అభిమతాన్ని కల్గిఉంటాడోఅతడు ఇస్లాంకు తలవంపులు తెచ్చినవాడు అగును. అతడు ధర్మశాస్త్రఆవశ్యకతను అర్థమేచేసుకోలేదు. మానవుడు కేవలం నోటితో వాదహు లా షరీక అని మాత్రమే చదవకుండా దాని వాస్తవాన్ని అర్థం చేసుకోవడం, స్వర్గ నరకాలు ఊహాలే అని గాకుండా వాస్తవానికి కూడ ఈ జీవితంలోనే స్వర్గస్థితిని అనుభవించడం కూడ ఇస్లాం లక్ష్యాలలో ఒకటి. " జీవితం స్వర్గసీమ వలే తలపించునట్టి సత్కార్యములను ఆచరించవలెను. "పాపాలలో చిక్కుకునే అజ్ఞాన మానవ జీవితం నుండి మోక్షమును పొందవలెను." మరల ఇలా తెలిపారు. "ఇస్లాం ఇంత గొప్ప లక్ష్యాన్ని కల్గియుండెను, కల్గియున్నది కూడ. పైగా ఇది ఎంతగొప్ప పవిత్రమైన, పరిశుద్ధమైన లక్ష్యమనగా మరే ఇతర ధర్మాలవారు ఇందుకు ఉదాహరణను తమ మతాలలో చూపించలేరు. ఇందుకు ఆదర్శమును చూపలేదు. చెప్పడానికి అందరు చెప్పుతూ ఉంటారు. కాని ఆదర్శమును ప్రదర్శించువారు ఎవరు?. ' ( లెక్చర్ లుధియానా, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 285-286, ఎడిషన్ 2021)

మొత్తానికి నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు ఈ ప్రామాణికంను పొందుకు ప్రయత్నించవలెను. అంతేగాకా అహ్మదీయులు కేవలం పురాతన గాధలనే ప్రబోధించరు, పైగా నేడు కూడ సజీవ గ్రంథాన్ని, సజీవ ప్రవక్తను విశ్వసించు వారిపై అల్లాహ్ తాలా అనుగ్రహాలు వర్షింపబడుతాయి అనే నమ్మకాన్ని కల్గియుంటారు. అదే విధముగా నేడు కూడ అల్లాహ్ తాలా సంభాషిస్తుంటాడు అని ప్రపంచానికి చాటి చెప్పవలసిన అవసరం ఉన్నది. మనపై అవిశ్వాస ఫత్వాలను జారి చేయువారికి చూపించవలసిన అవసరం ఉన్నది.

మరల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా మనకు ఖాతముల్ మోమినీను (స), ఖాతముల్ ఆరిఫీన్ (స), ఖాతమున్నబియ్యీన్ (స) వంటి గొప్ప ప్రవక్తను అనుగ్రహించాడు. అదే విధముగా వారిపై అన్ని దైవ గ్రంథాల సమ్మేళనమును, సంపూర్ణ దైవ గ్రంథమును అవతరింప జేశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ (స). వారి (స) పై ప్రవక్తుత్వం ముగిసిపోయింది. కాని ఈ ప్రవక్తుత్వం ఒకరు గొంతునొక్కి చంపినట్లుగా ముగిసిపోలేదు. ఇలా ముగిసిపోయినచో ఇందులో గర్వించడానికి ఏమి యున్నది?. రసూలుల్లాహ్ సల్లల్లాహుఅలైహి వసల్లంపై ప్రవక్తుత్వం ముగిసి పోయింది అనగాస్వాభావికముగా హుజూర్ (స)పై ప్రవక్తుత్వ ప్రావీణ్యతలు, విశిష్టతలన్నియు పరిపూర్ణతకు చేరుకున్నాయి. అనగా ఆదం (అ) నుండి మసీహ్ ఇబ్నే మరియం (అ) ప్రవక్తల వరకు ఒక్కొక్కరికి అనుగ్రహించిన ఒక్కొక్క విశిష్టతను , ఒకరికి ఒకటి మరొకరికి మరొకటి వాటినన్నింటిని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుగ్రహించాడు. ఈ విధముగా స్వాభావికముగా హుజూర్ (స) ఖాతమున్నబియ్యీన్‌గా నిలిచారు. అదే విధముగా వివిధ దైవ గ్రంథాలలో బోధించబడిన బోధనలు, ఉపదేశాలు, వివేకములన్నియు ఖుర్ఆన్ షరీఫ్‌లో ఏకీకృతం చేయడమైనది. ఇలా ఖుర్ఆన్ షరీఫ్ కూడ ఖాతముల్‌కుతుబ్‌గా నిలిచింది. "

(మల్ఫూజాతు సంపుటి 1, పుట 341-342, ఎడిషన్ 1984)

మరల వారు (అ) ఇలా తెలిపారు: " ఖాతమున్నబియ్యీన్ అనే పదాన్ని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఉచ్చరించడం జరిగింది. ఆ పదమే స్వయముగా కోరునదేమనగా స్వాభావికముగా చూసినచో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన గ్రంథము కూడ ఖాతముల్ కుతుబే అయ్యి ఉండాలి. అన్ని రకాల విశిష్టతలు అందులో పేర్కొనబడాలి. నిజానికి కూడ ఆ విశిష్టతలన్నియు ఆ గ్రంథములోనే ఉన్నవి.

ఎందుకనగా దైవవాణి అవతరించుటకు గల ఒక సాధారణ నిబంధన మరియు విధానమేమనగా, ఏ వ్యక్తిపైన దైవవాణి అవతరిస్తుందో ఆ వ్యక్తిలో ఎంత మేరకు దైవశక్తి మరియు అంతరంగిక పరిపూర్ణత ఉంటుందో ఆ స్థాయిలోనే, అంతే వైభవముగా ఆ దైవవాణి అవతరిస్తుంది. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవశక్తి, అంతరంగిక పరిపూర్ణత అత్యున్నత స్థాయికి చేరుకున్నందునే, ఆ స్థాయిని నేటి వరకు మరే మానవుడు చేరుకోలేదు, రాబోవు కాలంలో కూడ చేరుకోవడం జరుగదు. " అంతటి అత్యున్నతమైన విశిష్టతలు గలవారు గతంలో జన్మించలేదు, ఇక ముందు కూడ జన్మించరు (అనేది మన నమ్మకం) . కాని నవూజుబిల్లాహ్ మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాముకు హుజూర్ (స)పై ప్రాధాన్యతను ఇస్తున్నామని, ప్రవక్తను కించపరుస్తున్నామని ఆరోపణలు చేస్తుంటారు. నవూజు బిల్లాహ్. ఈ పదాల తరువాత ఏ వివేకవంతుడైనా, న్యాయబద్ధుడైనా అహ్మదీయులు ఏ విధముగా కూడ ప్రవక్తను కించపరుస్తున్నామని అనలేదు. మరత ఇలా తెలిపారు. " అందుకే ఖుర్ఆన్ షరీఫ్ కూడ గత దైవ గ్రంథాల కంటే, పవిత్రమైన ప్రతుల కంటే ఎంతో గొప్ప అత్యున్నత స్థాయికి చేరుకున్నది. నేటి వరకు ఆ స్థాయికి మరే గ్రంథము కూడ చేరుకోలేదు. ఎందుకనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సామర్థ్యం, ధైవశక్తి అందరి కంటే గొప్పది. అన్ని రకాల పరిపూర్ణతలు హుజూర్ (స)తోనే ముగిసిపోయాయి. హుజూర్ (స) అత్యున్నతమైన స్థాయికి చేరుకున్నారు. ఆ స్థాయిలో ఉండగా ఖుర్ఆన్ షరీఫ్ హుజూర్ (స)పై అవతరించినందున ఆ గ్రంథము కూడ పరిపూర్ణతకు చేరుకున్నది. ప్రవక్తుత్వ మహత్యములు హుజూర్ (స)పై పరిసమాప్తం చేందినట్లే దైవవాణి వైభవము, ఘనత కూడ ఖుర్ఆన్ షరీఫ్‌పై పరిసమాప్తం చేందినది. హుజూర్ (స) ఖాతమున్నబియ్యీన్‌గా నిలిచారు. మరియు హుజూర్ (స) పై అవతరించిన గ్రంథము ఖాతముల్ కుతుబ్‌గా నిలిచింది. "

మరల ఇలా తెలిపారు. "దైవవాణికి ఉండునట్టి స్థాయిలు, వైభవాల దృష్ట్యా చూసినచో హుజూర్ (స)పై అవతరించిన గ్రంథము అత్యున్నత స్థాయికి చేరుకున్నది." ఒక దైవవాణికి ఎంతటి ప్రాధాన్యత, గౌరవం, ఘనత ఉంటుందో అవన్నియు ఈ గ్రంథములో గలవు.

''అనగా వివరణాత్మకముగా, అనర్గాళముగా, ఆంశాల క్రమబద్ధీకరణగా, విద్యాపరంగా, బోధనల మహత్యముల పరంగా, బోధనల ఉత్తమ ఫలితాల పరంగా, మొత్తానికి ఏ కోణంలో చూసిన ఆ కోణంలో ఖుర్ఆన్ షరీఫ్ పరిపూర్ణముగా కనిపిస్తుంది. అంతేగాకా ఆ గ్రంథ వైభవము కూడ నిరూపించబడుతుంది. ఈ కారణం చేతనే ఖుర్ఆన్ షరీఫ్ ఏ ప్రత్యేక ఆంశంను ఉదాహరణగా కోరలేదు. సాధారణమైన ఉదాహరణనే కోరింది. అనగా ఎటువైపు నుండి దాడి చేయాలను కుంటున్నావో దాడి చేసుకో, వివరణాత్మకముగానైనా మరియు అనర్గాళముగానైన" ప్రత్యేక ఆంశాన్ని కోరలేదు. ఎటువైపు నుండి దాడి చేసిన చేయుము. ఖుర్ఆన్ షరీఫ్‌లో అన్ని రకాల ఆంశాలు గలవు. "వివరణాత్మకముగానైనా, అనర్గాళముగానైన, భావపరంగానైన, లక్ష్యపరంగానైన, బోధనల పరంగానైన, భవిష్యవాణు పరంగానైన, రహస్యముల పరముగానైన అన్ని ఖుర్ఆన్ షరీఫ్‌లో ఉన్నాయి. మొత్తానికి ఏ కోణంలో చూసిన కూడ ఇదొక మహోద్భుతం. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 36-37, ఎడిషన్ 1984)

మరొక సమావేశంలో హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఇది ఎన్నటికి మర్చిపోలేనటు వంటి విషయం. అనగా ఖాతముల్ కుతుబ్ అయినా ఖుర్ఆన్ షరీఫ్ నిజానికి గాథల సంకలనం కాదు. ఎవరైతే తమ తప్పుడు భావనల వలన, సత్యాన్వేషణ లేని కారణముగా ఖుర్ఆన్ షరీఫ్‌ను గాథల సంకలనం అని పేర్కొన్నారో వారు వాస్తవాలను గ్రహించునట్టి స్వాభావికాన్ని పొందలేదు. నిజానికి చూసినచో ఈ పవిత్రమైన గ్రంథము గత గాథలను కూడ ఒక తత్వ శాస్త్రంగా మల్చింది. " ఏయే గాథలు వర్ణించబడ్డాయో వాటిని కూడ ఒక తత్వశాస్త్రముగా ప్రస్తావించినది. వాటిలో ఒక గుణపాఠం ఉన్నది. ఒక నిగూఢత ఉన్నది. మరల ఇలా తెలిపారు. "ప్రవక్తలందరిపై, దైవ గ్రంథాలన్నింటిపై ఈ గ్రంథము ఒక గొప్ప ఉపకారం చేసింది. " ఆ గాథలను కూడ తాత్విక శాస్త్రముగా పేర్కొన్నది. "లేనిచో ఆ విషయాలను చదివి నవ్వుకునేవారు. ఇది కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం. నేటి విజ్ఞాన కాలంలో, అది కూడ నేటి ప్రపంచపు పుట్టుపూర్వోత్తరాలను గూర్చిన విజ్ఞానం అభివృద్ధి చెందిన కాలంలో అతడు ఆకాశా పరిజ్ఞానంతో, సత్యస్వప్నాల కొరకు ఒక పరంపరను స్థాపించింది. "

గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు జన్మించారు. అనేక రంగాలకు చెందిన సమాజిక శాస్త్రాలకు చెందిన ఆంశాలను రచించారు. ఇతర ఆంశాలు


## ప్రత్యేక ప్రార్ధనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***


| **ఖుర్ఆన్ దుఆ.** | **ఓ మాప్రభువు! నిశ్చయముగా మేము విశ్వసించితిమి. కనుక మమ్ములను క్షమించుము. మా పాపములను మన్నింపుము. మమ్ములను నరకాగ్ని శిక్ష నుండి రక్షింపుము. (ఆలే ఇమ్రాన్:17)** |
|---|---|

**SUFI AHMAD, Penugonda,**
**Dist: West Godawari (Andhra Pradesh)**

కూడ ఉన్నాయి. ప్రపంచం అభివృద్ధి చెందుతున్నది. ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇందుకోసం కూడ ఒక పరంపరను స్థాపించింది. ఈ క్రమంలోనే మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ గ్రంథపు వివరణాత్మక ఆంశాల ద్వారానే విజ్ఞానంను పెంపొందించుకొని, ఆయా ఆంశాలను అధ్యాయణం చేసి సామాజిక శాస్త్రానికి, ధర్మానికి ఏ విధముగా ఒకే పోలిక ఉన్నది అనే విషయాన్ని విడమర్చి చెప్పారు. మరల తెలిపారు. "నేటి కాలంలో ఆ బోధనలన్నింటిని ఒక సాధారణ గాథలుగా భావిస్తూ, నేటి సైన్స్ కాలంలో వాటిని చూసి నవ్వుకోసాగారు. " మరల ఇలా తెలిపారు. "అలాంటి వాటిని విజ్ఞానపరంగా ఒక తాత్వికశాస్త్రముగా పేర్కొన్నారు. " నాటి అంధాకరపు కాలంలో, ఒక మూర్ఖత్వపు కాలంలో ఇస్లాంకు చెందిన ఉలమాలు ఒక్కరిద్దరు మాత్రమే కనిపించేవారు. ఆ కాలంలో ఈ విషయాలు విస్తరించగా వీటిని చూసి ఇవి ఏమి బోధనలు అని ప్రజలు, శాస్త్రవేత్తలు నవ్వుకునేవారు. కాని హుజూర్ (అ)ను అవతరింపజేయగా వారు (అ) వాటి వాస్తవికతలను, వాటి విశ్లేషణలను, వాటి విజ్ఞానాన్ని వివరిస్తూ ప్రపంచానికి అందించారు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 153, ఎడిషన్ 1984)

ముసల్మానులు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయాలి. ఎందుకనగా అతడు ఈ కాలంలో తన వాగ్దానం ప్రకారం ఖుర్ఆన్ కరీం నిజమైన బోధనలను చాటి చెప్పడం కోసం తన ఒక దైవజనుడిని అవతరింపజేసి, ఇస్లాం బోధనలపై చేయబడిన మూర్ఖత్వపు ఆరోపణలను దూరం చేశాడు.

మరల ఖుర్ఆన్ కరీంను విశ్వసించడం, దానిని అనుసరించడంను హుజూర్ (అ) ఎంతో ఆవశ్యకతగా భావించేవారు. దీనిని కూడ విశ్వాసపు భాగంగా భావించేవారు. దీనిని గూర్చి వివరముగా తెల్పుచూ హుజూర్ (అ) ఇలా అన్నారు. " నేను ఖుర్ఆన్ కరీం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ నుండి కొద్దిగా అటు ఇటు కదిలినా కూడ దానిని అవిశ్వాసంగానే భావిస్తాను. ఎవరైతే ఈ ఆంశంను కొద్దిగా వదిలిపెట్టినా కూడ అతడు నరకస్తుడే అని నమ్ముతాను. " మరల ఇలా తెలిపారు. " ఈ అభిమతాన్ని కేవలం ఉపన్యాసాలలోనే గాకుండా సుమారు 60కి పైగా తమ పుస్తకాలలో కూడ ఎంతో వివరణాత్మకముగా పేర్కొన్నారు. రాత్రింభవళ్ళు నాకు ఈ చింతనే, ఈ ఆలోచనే ఉంటుంది. "

(లెఖ్చర్ లుధియానా, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 259)

మరల వారు (అ) ఇలా తెలిపారు. మన శత్రువులు మనపై త్వరగా అవిశ్వాస ఫత్వాను జారి చేస్తారు. ఒకవేళ మన గురించి ఏదేని మాటను విన్నపుడు, న్యాయబద్ధముగా వారు చేయవలసిన దేమనగా, దైవభీతిని పెంచుకుంటూ మీరు ఈ విధముగా మాట్లాడినారా? లేదా? అని మనలను అడగాలి. ఒకవేళ మాట్లాడినచో ఇది ఇస్లాం బోధనలకు అనుకూలంగా లేదు. కావున దీనికి వివరణ ఇవ్వుము అని అడగాలి. కాని అలా అడగడం లేదు. మరల ఇలా తెలిపారు. వారికి ఏమి పట్టనట్లుగా ఉంటున్నారు. కేవలం అవిశ్వాస ఫత్వాలను జారి చేయుటలోనే ముందుంటున్నారు.

(లెఖ్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 259)

కావున మేము ప్రస్తావించినది ఇస్లాం మరియు ఖుర్ఆన్ బోధనల ఆధారముగానే బోధిస్తున్నాము. ఇదే మా అభిమతం. ఇందుకు అనుగుణముగానే మేము నదుచుకుంటాము.

ఖుర్ఆన్ షరీఫ్ మరియు సృష్టి ధర్మముల పరస్పర సంబంధాలను గూర్చి తెల్పుచూ వారు (అ) ఇలా అన్నారు. " పవిత్రమైన పరిపూర్ణమైన బోధనలు ఖుర్ఆన్ షరీఫ్వి. అవి మానవ వృక్షపు ప్రతి కొమ్మను కాపాడుతుంటాయి. ఖుర్ఆన్ షరీఫ్ కేవలం ఒకే ఆంశంను గూర్చి ఆదేశించదు. కొన్ని సార్లు క్షమించమని, మన్నించమని బోధిస్తుంది. కాని ఆ క్షమించడం వలన అతనిలో మార్పు వచ్చునట్లు ఉండవలెను. మరికొన్ని సార్లు సమయ సందర్భానుసారంగా దోషులకు శిక్షించమని ఆదేశిస్తుంది. " కొన్ని క్షమించమని బోధిస్తుంది, కొన్నిసార్లు శిక్షించమని ఆదేశిస్తుంది. " కావున నిజానికి ఖుర్ఆన్ షరీఫ్ అల్లాహ్ తాలా యొక్క సృష్టి ధర్మానికి ప్రతిరూపంగా ఉన్నది. ఈ విషయం ఎల్లప్పుడు మా దృష్టిలో ఉంటుంది. ఇది చాలా సమంజసమైన విషయం. దేవుని వాక్యములు, వ్యవహారములు రెండు అనుకూలంముగా ఉండవలెను. అనగా ఏ విధముగానైతే, ఏ రకముగానైతే ఈ ప్రపంచములో దేవుని వ్యవహారం మనకు కనిపిస్తుందో దేవుని సత్య గ్రంథములో కూడ అతని వ్యవహారానికి అనుకూలంగానే ఉండాలి. " సాధారణ సృష్టి ధర్మాన్ని మనం చూస్తునే ఉన్నాము. అల్లాహ్ తాలా కొన్ని సార్లు క్షమిస్తాడు. కొన్ని సార్లు శిక్షిస్తాడు. కొన్ని వదిలి పెడుతుంటాడు. అలాంటి విధానాలే అతని ధార్మిక బోధనలలో కూడ ఉండాలి. తన ధార్మిక గ్రంథములో కూడ ఉండాలి. అందుకే ఖుర్ఆన్ షరీఫ్లో ఉన్నాయి. మరల ఇలా తెలిపారు. "అంతేగాని వ్యవహారం ద్వారా ఒకటి బహిర్గతం కాకూడదు, మాటల ద్వారా మరొకటి బహిర్గతం కాకూడదు. దేవుని వ్యవహారంను మనం ఎల్లప్పుడు చూస్తూనే ఉన్నాము. ఎల్లప్పుడు సున్నితముగా, క్షమాగుణంతో ఉండదు. అతడు దోషులను రకరకాలుగా శిక్షిస్తుంటాడు. అతడు విధించే శిక్షలను గూర్చి ేపూర్వ గ్రంథాలలో కూడ ప్రస్తావన గలదు. మన దేవుడు కేవలం సున్నిత స్వభావుడే కాదు, అతడు వివేకవంతుడు, ఉగ్రరూపాన్ని దాల్చువాడు. అతని సృష్టి ధర్మానికి అనుగుణముగా ఉన్నటు వంటి గ్రంథమే సత్య గ్రంథము. అతని వ్యవహారానికి భిన్నముగా లేనిదే అతని సత్య వాక్కు అనబడుతుంది. అల్లాహ్ తాలా తన ప్రాణుల పట్ల ఎల్లప్పుడు సున్నితముగా, క్షమాగుణంతో వ్యవహరించినట్లు, ఎలాంటి శిక్షలు విధించకుండా ఉన్నట్లు మనకు ఎక్కడ కనిపించదు. నేడు కూడ దుష్టస్వభావం గల ప్రజలకు అల్లాహ్ తాలా నా ద్వారా ఒక భయంకరమైన, అతి పెద్దదైన భూకంపాన్ని గూర్చిన సమాచారంను అందించాడు. అది వారిని నాశనం చేయును. "

(చశ్మయే మసీహ్, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 346-347)

ఇది హుజూర్ (అ) భూకంపంను గూర్చి భవిష్యవాణి చేసిన సమయం నాటి విషయం.

మరల వారు (అ) ఇలా తెలిపారు. " ప్రపంచములో ఈ ఖుర్ఆన్ ఒక్కటే అల్లాహ్ తాలా యొక్క ఉనికిని, అతని విశిష్టతలనుగూర్చి, అతని సృష్టి ధర్మాన్ని గూర్చి మనకు తెలిపింది. ఈ ప్రపంచంలో కొనసాగుతున్న దేవుని వ్యవహారంను గూర్చి, అదే విధముగా మానవుని స్వభావంలో ఉన్నదానిని మరియు మానవ మనస్సాక్షిలో ఉన్న దాగినది కూడ.

క్రైస్తవుల దేవుడు కేవలం ఇంజీల్ పుటలలోని దాగి ఉన్నాడు. ఎవరి వరకైతే ఇంజీల్ అందలేదో వారికి ఆ దేవుని గూర్చిన సమాచారమే లేదు కాని ఏ దేవున్ని ఖుర్ఆన్ ప్రవేశపెడుతుందో అతనిని గూర్చి ఏ


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)


| ప్రవక్త (స) ప్రవచనము | ఏ వ్యక్తి అయితే స్వచ్ఛమైన మనస్సుతో అమరుడు కావాలని కోరుకుంటాడో అల్లాహ్ తాలా అట్టి వ్యక్తిని అమరులలోనే పరిగణిస్తాడు. నిజానికి అతడు మంచంపైనే మృతి చెందినా కూడ. (ముస్లిం) |
|---|---|

దువా ఆశించువారు: Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)

వివేకవంతుడు అజ్ఞానంగా లేడు. అందుకే ఖుర్ఆన్ ప్రవేశపెట్టినట్టి దేవుడే నిజమైన దేవుడు. " ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారైన, ఏ మతానికి చెందిన వారైన, నాస్తికులైన, వారు కూడ ఈ ప్రపంచపు నిర్మాణాన్ని చూసి ఏదో ఒక స్థాయి వరకు దేవుడు ఉన్నాడని నమ్ముతారు. అధికులు తమతమ జాతిపరమైన సిద్ధాంతాల వలన కూడ నమ్మకాన్ని కల్గియున్నారు. మొత్తానికిహుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం ప్రవేశపెట్టినట్టి దేవుడు తనకు తానుగా స్వయముగా బహిర్గతం అవుతాడు. " అతనికి నిదర్శనం మానవ స్వభావం మరియయు సృష్టి ధర్మం ఇస్తుంది. " క్రైస్తవుల వలే మాత్రం కాదు.

(చశ్మయే మసీహ్, రూహానీ ఖజాయిన్, సంపుటి 20, పుట 350, అనుబంధం)

మరల ఇలా తెలిపారు: " నేటి కాలంలో కూడ దేవుడు వింటాడు, మాట్లాడుతాడు అని నిరూపించునదే సత్యధర్మము. మొత్తానికి సత్య ధర్మంలో దేవుడు తన సంభాషణలు, సంబోధనల ద్వారా తన ఉనికికి తానే నిదర్శనంను ప్రదర్శిస్తాడు. దేవుడిని గుర్తించడం చాలా కష్టంతోకూడిన పని. ప్రాపంచిక విజ్ఞానవేత్తలు, తత్వవేత్తల పని కూడ దేవున్ని గుర్తించడం కాదు. ఎందుకనగా ఈ భూమ్యాకాశములను చూసినచో ఈ వివేకవంతమైన విధానాలు, విస్తరణలను చూసి దీనిని సృష్టించిన వాడు ఒకడు ఉన్నాడు మాత్రమే నమ్మగల్గుతారు కాని నిజానికి ఒక సృష్టి కర్త ఉన్నాడు అని మాత్రం నిరూపించలేరు. ఉండాలి మరియు ఉన్నాడులో చాలా వ్యత్యాసం గలదు. కావున ఆ ఉనికిని గూర్చి నిజమైన సమాచారాన్ని కేవలం ఖుర్ఆన్ షరీఫ్ మాత్రమే ఇస్తుంది. కేవలం దేవున్ని గుర్తించమని చెప్పడమే గాకుండా స్వయముగా దేవున్ని చూపిస్తుంది. ఇలాంటి గోప్యమైన ఉనికిని గూర్చిన సమాచారంను ఇచ్చునట్టి మరే ఇతర గ్రంథము కూడ ఆకాశం క్రింద లేదు."

(చశ్మయే మసీహ్, రూహానీ ఖజాయిన్సంపుటి 20, పుట 352)

ఇంజీల్మరియు ఇతర గ్రంథాలపై ఖుర్ఆన్ కరీంకు ఉన్నటు వంటి ప్రాధాన్యతను గూర్చి నిరూపిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ ఒక సంపూర్ణమైన మరియు మహోన్నతమైన సజీవ గ్రంథం. దాని వాక్యములు ఎంతటి అద్భుతాన్ని కల్గియున్నాయనగా, అంతటి అద్భుతం వలన అవి ఏ కాలంలో కూడ పూరతణమైనవిగా భావించబడవు. వాటిని నాశనం చేయు చేతి కూడ లేదు. హజ్రత్మూసా అలైహిస్సలాం గారి మహత్యములను నేడు చూడాలనుకున్నచో అవి ఎక్కడ కనిపిస్తుంటాయి?. యూదుల వద్ద వారి కర్ర ఉన్నదా?. నేడు ఆ కర్ర పాముగా మారునట్టి మహత్యమును కల్గియున్నదా? మొ॥నవి. మొత్తానికి ప్రవక్త లందరితో ప్రదర్శించబడిన మహత్యములన్నియు చివరికి వారితోనే కనుమరుగు అయినాయి. కాని మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహత్యములు అన్ని కాలములలో, అన్ని వేళలా తాజా తాజాగా మనకు అందుబాటులోనే ఉంటాయి. ఆ మహత్యములు నేటికి సజీవంగా ఉండడం. వాటిని నాశనం చేయునట్టి ఏ హస్తం లేకపోవడం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే సజీవ ప్రవక్త అనే విషయానికి సాక్ష్యాన్నిస్తుంది. నిజమైన జీవితం హుజూర్ (స)కు అనుగ్రహించబడినదే. ఇలాంటి జీవితం మరెవరికి కూడ లభించలేదు. హుజూర్ (స) గారి బోధనలు ఎందుకు సజీవ బోధనలనబడుతాయనగా, వాటి ఫలములు, శుభములు గత 13 వందల సంవత్సరాల క్రితం లభించినట్లుగానే నేటికి కూడ లభిస్తుంటాయి. మరే ఇతర బోధనలు మన ముందు నేడు అందుబాటులో లేవు. వాటిని అనుసరించు వారు ఎవ్వరు కూడ నేటికి నాకు ఆయా ఫలములు, శుభములు, అనుగ్రహాలు లభిస్తున్నాయని, నేను దేవుని ఒక సంకేతమును అని వాగ్దానం చేయలేదు. కాని మనం అల్లాహ్ తాలా దయానుగ్రహాలతో ఖుర్ఆన్ షరీఫ్ బోధనల ఫలములకు, శుభములకు ఉదాహరణలను నేటికి కూడ చూపించగలము. ఆయా సంకేతాలన్నియయు, అనుగ్రహాలన్నియు మనకు మన ప్రియ ప్రవక్తను నిజాయితితో అనుసరించడం వలన లభిస్తాయి, నేటికి లభిస్తున్నాయి.

ఇందుకోసమే అల్లాహ్ తాలా ఈ పరంపరను స్థాపించాడు. తద్వారా అతడు ఇస్లాం సత్యమైనది అని నిరూపించుటకు ఒక సాక్షిగా నిలుచును. ఆపై ఆ శుభములు, సంకేతాలు నేటి కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను పూర్తి స్థాయిలో అనుసరించడం వలన 13వందల సంవత్సరాలకు పూర్వం బహిర్గతం అయ్యినట్లుగా బహిర్గతం కావడంను చూడవచ్చును.

కావున నేటికి కొన్ని వందల సంకేతాలు బహిర్గతం అయినాయి." హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహిర్గతమైన ఈ సంకేతాలను తమ కొన్ని పుస్తకాలలో లిఖించారు. జమాఅతుపై రానున్న ప్రతి రోజు హుజూర్ (అ) చేసిన భవిష్యవాణులు ఏ విధముగా పూర్తి గావించ బడుతున్నాయి అనుటకు సాక్ష్యమునిస్తున్నది.

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " మీరు మాకు పోటిగా నిలబడి మీమీ సత్యనిదర్శనాలను ప్రదర్శించమని ప్రతి జాతి, ప్రతి మతపెద్దకు మేము ఆహ్వానంను పంపాము. కాని ఏ ఒక్కరు కూడ తమ మత సత్యతను ఆచరణాత్మకు చూపడానికి ముందుకు రాలేదు.

మేము అల్లాహ్ తాలా వాక్యములను సంపూర్ణమెన అద్భుతాలుగా భావిస్తాము. మరే ఇతర గ్రంథము ఈ గ్రంథానికి పోటిగా నిలువదని మేము నమ్ముచున్నాము, వాగ్దానం చేస్తున్నాము.

నేను చాలా స్పష్టమైన అవగాహనతో మీకు తెల్పునదేమనగా, ఖుర్ఆన్ షరీఫ్ లోని ఏ అంశంను చూసిన అది ఆ ప్రాంతంలో ఒక సంకేతముగా, ఒక అద్భుతముగా కనిపిస్తుంది.

ఉదా॥ బోధనలను చూసినా కూడ అవి మహాద్భుతాలుగా మనకు కనిపిస్తుంటాయి. నిజానికి అవి మహాద్భుతాలే. ఎంతోగొప్ప వివేకవంతమైన వ్యవస్థ. మనస్థత్వానికి అనుగుణముగా ఉన్నాయి. మరే ఇతర బోధనలు వీటితో ఏ మాత్రం పోటి పడలేవు. ఖుర్ఆన్ షరీఫ్ బోధనలు పూర్వ కాలపు బోధనలన్నింటికి పరిసమాప్తం మరియు పరిపూర్ణమైనవి. ఇప్పుడు నేను ఆ బోధనలలో ఒకే ఒక కోణాన్ని ప్రస్తావించుతూ ఖుర్ఆన్ షరీఫ్ బోధనలు చాలా ఉన్నతమైనవి, మహత్యములను కల్గియున్నవి అని నిరూపిస్తాను. ఉదా" తౌరాత్ బోధనలను చూసినచో " ఇలా తెలిపారు "(నేటి పరిస్థితుల దృష్ట్యా లేదా నేటి అవసరాల దృష్ట్యాగాని)" తౌరాతు బోధనలను చూసినచో "వాటి శ్రద్ధయంతయు ప్రతికారం, పరిహారంపైనే ఉన్నవి. ఉదా॥ కన్నుకు బదులుగా కన్ను, దంతానికి బదులుగా దంతము, ఇందుకు భిన్నముగా

| హదీస్ | " నిలబడి నమాజ్ను సలపండి. ఒకవేళ నిలబడు శక్తి లేనిచో కూర్చొని నమాజ్ను సలపండి. ఒకవేళ కూర్చునే శక్తి లేనిచో ఒక ప్రక్కకు పడుకొని నమాజ్ను సలపండి. (సహి బుఖారి, కితాబుల్ జుమఅత్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యము. | ఎప్పుడైతే మీరు ఒకే వ్యక్తిలా భావించుకుంటారో అప్పడే మీరు మేము మా మనస్సును పవిత్రము చేసుకున్నాము అని చెప్పకోగలరు. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 407) |
|---|---|

దుఆ ఆశించువారు : *Muhammad Nazeer Ahmad sb, Zila warangal, (Telangana)*

ఇంజీల్ బోధనలు గలవు. " దీనిలో " పూర్తి శ్రద్ధయంతయు క్షమించడం, సహనంను పాటించడం, మన్నించడం వంటివాటిపైనే ఉన్నాయి. వాటిలో ఎంతగా బోధించడం జరిగిందనగా, ఒకవేళ ఎవరైన ఒక చెంపపై కొట్టినచో నీవు అతనికి రెండవ చెంపను కూడ చూపుము. ఒకవేళ ఎవరైన గజం మీ భూమి ఆక్రమించినచో నీవు అతనికి రెండు గజాల భూమిని ఇవ్వుము. చొక్కను అడిగినచో కోటును ఇవ్వుము. ఈ విధముగా చూసినచో తౌరాత్ మరియు ఇంజీల్‌లోని అన్ని భాగాలలో తౌరాత్ కఠినత్వపు కోణమును ఎంచుకోగా, ఇంజీల్ సున్నితత్వపు కోణమును ఎంచుకున్నట్లుగా మనకు కనిపిస్తుంది. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం అన్ని సందర్భాలలో, అన్ని వేళలో విజ్ఞతతో, న్యాయబద్ధతతో కూడిన బోధనలను బోధిస్తున్నది. ఎక్కడ చూసిన , ఏ అంశంను చూసిన ఖుర్ఆన్ కరీం బోధనలపై దృష్టి కేంద్రీకరించిన అవన్నియు సమయ సందర్భాలకు అనుగుణముగా బోధిస్తున్నాయని అర్థమవుతుంది. ఒకవేళ మనం అన్ని మతాల బోధనల సారాంశం ఒక్కటే అని నిజంగా ఒప్పుకున్నా కూడ తౌరాత్ మరియు ఇంజీల్‌లు మాత్రం ఒక్కొక్క భాగంలో ఒక్కొక్క అంశంపై ఒత్తిడిని పెంచాయని ఏ ఒక్కరు కూడ తిరస్కరించలేరు. కాని మానవ మనస్థత్వానికి అనుగుణముగా కేవలం ఖుర్ఆన్ షరీఫ్ బోధనలు మాత్రమే ఉన్నాయి అనడం మాత్రం వాస్తవం. అంతమాత్రమున తౌరాత్ బోధనలు సున్నితత్వముగా ఉన్నాయి కావున అవి దేవుని బోధనలు కావు అని మాత్రం మనం అనలేము. తౌరాత్ బోధనలు కూడ దేవుని వైపు నుండి అవతరించినవే. వాస్తవం ఏమిటనగా నేటి కాలము దృష్ట్యా ఇలాంటి బోధనలను నిరూపయోగమైనవి. తౌరాత్ మరియు ఇంజీల్ బోధనలను కొంత పరిమిత కాలానికి మాత్రమే చెందినవి. " అనగా ఆయా కాలములకు అనుగుణమైన బోధనలు. అవి నేటి కాలములో పనికి రావు. ఆ కాలంలో తౌరాత్‌లో బోధించిన బోధనల అవసరమే ఉండేది. తౌరాత్ మరియు ఇంజీల్‌లు ఆయా కాలములకు అనుకూలముగా, అనుగుణముగా ఉండేవి. ఇంజీల్ మరియు తౌరాత్ బోధనలు ఆయా సందర్భాలు, ఆయా కాలానికి మాత్రమే పరిమితం. " అందుకే ఆయా బోధనలలో ఇతర అంశాలను గూర్చి జాగ్రతలు తీసుకోలేదు. కాని ఖుర్ఆన్ షరీఫ్ అన్ని కాలములకు మరియు ప్రపంచపు మొత్తానికి, ప్రపంచ ప్రజలందరి కోసం అవతరించినందున ఈ బోధనలను మానవ మనస్థత్వమునకు అనుగుణముగా బోధించబడ్డాయి. ఇది విజ్ఞత. ఎందుకనగా విజ్ఞత అనగా వజ్ఉ షైయి ఇ ఫి మహల్లిహీ అనగా ఏదేని వస్తువును దాని స్థానంలో దాని అవసరానికి అనుగుణముగా ఉపయోగించడం. కావున ఈ విజ్ఞతను ఖుర్ఆన్ షరీఫ్‌యే మనకు నేర్పించినది.

తౌరాత్‌ను గూర్చి ముందుగానే తెల్పడం జరిగింది. అనవసరమైన కఠినత్వమును బోధించినది. ప్రతీకారం తీర్చుకునే ఉత్సాహంను పెంచింది. అందుకు భిన్నముగా చూసినచో ఇంజీల్ అవసరానికి మించిన సున్నితత్వమును బోధించినది. ఖుర్ఆన్ షరీఫ్ ఈ రెండు విధానాలను కాకుండా మనకు బోధనలను నేర్పించింది. జజాఅవూ సయ్యిఅతిన్ సయ్యిఅతున్ మిస్‌లుహా ఫమన్ అఫా వ అస్‌లహ ఫ అజ్‌రుహూ అల ల్లాహి (షురాఅ: 41) అనగా చెడు అంతే సమానమైన చెడు. కాని ఏ వ్యక్తి అయితే మన్నిస్తాడో, అతని మన్నించడం వలన ఎదుటువారి సంస్కరణ జరుగుచున్నచో అందుకు ప్రతిఫలం అతని దేవుని వద్ద ఉన్నది. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 37-40, ఎడిషన్ 1984)

ఈ దేశాన్ని ఆంగ్లేయులు పాలిస్తున్న కాలంలో హుజూర్ (అ) ఇంతటి సహనంతో మరియు నిదర్శనాలతో ఖుర్ఆన్ కరీం అన్ని మతాల గ్రంథాలకంటే గొప్పదని నిరూపించారు. చర్చీల పరిపాలన జోరుగా ఉండేది. అయినా కూడ హుజూర్ (అ) ఖుర్ఆన్ కరీం గొప్పదనంను గూర్చి బహిరంగముగా చాలెంజ్ చేశారు. ఏ లాంటి భయాందోళనలకు గురి కాలేదు. ఎందుకనగా హుజూర్ (అ) అల్లాహ్ తాలా అవతరింపజేసిన దైవజనులు. వారిని అల్లాహ్ తాలా నేటి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యరికంలో అవతరింపజేశాడు. ఈ బోధనలను విస్తరింపజేయుటకే వీరిని అవతరింపజేశాడు.

ఈ విషయమే మనకు హుజూర్ (అ) గారి రచనలలో, లెటరేచర్‌లలో కనిపిస్తుంది. వీటినే నేడు మనం, అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు ఇతరుల వరకు అందిస్తున్నాము. అహ్మదియ్యా జమాఅత్‌పై ఆరోపణలు చేయువారు మాత్రం అహ్మదీయులు ఖుర్ఆన్ కరీంలో మార్పు చేస్తూ, అవమానిస్తున్నారు అని అంటున్నారు.

ఖుర్ఆన్ కరీం యొక్క అవసరాన్ని, ఆవశ్యకతను గూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ యొక్క అవసరంను గూర్చిన మరొక గొప్ప ఆధారం ఏమిటనగా, పూర్వపు గ్రంథాలన్నియు అనగా మూసా గ్రంథమైన తౌరాత్ నుండి ఇంజీల్ వరకు అన్ని ఒక ప్రత్యేకమైన జాతి కొరకు అనగా బనీ ఇస్రాయీల్‌ను ఉద్దేశించి సంబోధించినవే. ఆ గ్రంథాలే ఎంతో స్పష్టమైన, వివరణాత్మకమైన పదాలలో ఈ మార్గదర్శకాలు ఇతరుల ప్రయోజనాల కోసం కాదు, కేవలం బనీ ఇస్రాయీల వరకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి అని తెల్పుచున్నాయి. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం ప్రపంచం మొత్తాన్ని సంస్కరించుట కోసమని, ఏదేని ఒక ప్రత్యేక జాతి కొరకు కాదని, మానవ జాతి మొత్తానికి, ప్రతి ఒక్కరి సంస్కరణ లక్ష్యముగా అవతరించినట్లుగా ఎంతో స్పష్టముగా తెల్పుచున్నది.

కావున ఉద్దేశించిన దృష్ట్యా చూసినచో తౌరాత్ మరియు ఖుర్ఆన్ బోధనలలో చాలా పెద్ద వ్యత్యాసం ఉన్నది. ఉదా॥ తౌరాత్ రక్తపాతాన్ని సృష్టించకండి అని గలదు. ఖుర్ఆన్‌లో కూడ రక్తపాతాన్ని సృష్టించకండి అనియే గలదు. చూడడానికి ఖుర్ఆన్ కూడ తౌరాత్‌లోని ఆ ఆదేశాన్నే మరల ఆదేశించినట్లు కనిపిస్తుంది. వాస్తవానికి అది తిరిగి చెప్పబడిన ఆదేశం కాదు. తౌరాత్ చేసిన ఈ ఆదేశం కేవలం బనీ ఇస్రాయీల్ జాతి వారికి మాత్రమే. బనీ ఇస్రాయీలను మాత్రమే హత్య చేయకూడదని తెల్పడమైనది. ఇతరులను గూర్చి తౌరాత్‌కు ఎలాంటి పట్టింపు లేదు. కాని ఖుర్ఆన్ షరీఫ్ ఈ ఆదేశాన్ని ప్రపంచీకులందరిని ఉద్దేశించి చేస్తున్నది కావున మీరు అనవసరముగా హత్యలు చేయకండి అని బోధిస్తుంది. ఈ విధముగా చూసినచో ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ముఖ్యోద్దేశం సామాన్య ప్రజల సంస్కరణయే. కాని తౌరాత్ ఉద్దేశం మాత్రం కేవలం బనీఇస్రాయీల వరకే పరిమితం. "

(కితాబుల్ బరియ్యా, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పుట 85)

మరల ఇలా తెలిపారు. " ఫాద్రీలు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారు. " ఖుర్ఆన్ కరీం దైవారాధన మరియు ఆదేశాల దృష్ట్యా తౌరాత్‌లో లేని ఎలాంటి నూతన ఆదేశాలను తీసుకవచ్చింది?. " బహిరంగముగా చూసినచో ఒక తెలివి తక్కువ వాడు తౌరాత్‌ను చూసి ఇందులో దైవారాధన కూడ ఉన్నది మరియు ప్రార్థనల ఆదేశాలు, దాసుల హక్కులను గూర్చి కూడ ఉన్నది. అలాంటప్పుడు ఖుర్ఆన్ ద్వారా ఏయే ఏయే నూతన ఆదేశాలు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

ఆవిర్భవించాయి అని మోసపోవచ్చును. కాని ఇలా ఖుర్ఆన్ షరీఫ్‌ను ఎన్నడు శ్రద్ధతో చూడని వారే మోసపోవచ్చును. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దైవారాధనకు చెందిన అనేక అంశాలను గూర్చి తౌరాత్ ఏ మాత్రం సూచన ప్రాయంగా కూడ ప్రస్తావించలేదు. అందుకే తౌరాత్‌లో దైవారాధనను గూర్చి సూక్ష్మమైన స్థాయిలను గూర్చి ఎక్కడ ప్రస్తావించలేదు. కాని ఖుర్ఆన్ మాత్రం దైవారాధన అనగా విగ్రహాలను, మానవులను, జంతువులను, సాధనాలను, వస్తువులను, గ్రహాలు, నక్షత్రాలను పూజించకుండా దూరంగా ఉండడం కాదని, దైవారాధన మూడు స్థాయిలలో విభజించబడిందని తెల్పుచున్నది. మొదటి స్థాయి సాధారణ ప్రజానీకం కోసం. అనగా దేవుని కోపతాపాల నుండి దూరంగా ఉండాలని చూసేవారికోసం. రెండవ స్థాయి ప్రత్యేకమైన ప్రజానీకం కోసం. అనగా సాధారణ ప్రజానీకం కంటే ఇంకా ఎక్కువ స్థాయిలో దేవుని అనుగ్రహాన్ని పొందాలని చూసేవారి కోసం. మూడవ స్థాయి ప్రత్యేకమైన వారి కంటే ప్రత్యేకత కల్గినవారి స్థాయి ఇది. వీరు దైవానుగ్రహపు అత్యున్నత స్థాయిని చేర్చుకోవడానికి ప్రయత్నించు వారు. మొదటి స్థాయికి చెందిన దైవారాధన అనగా అల్లాహ్‌ను కాకుండా ఇతరులను పూజించకుండా ఉండడం. ప్రతి వస్తువు, ప్రాణిని అవి భూమిపై ఉన్నను, ఆకాశంపై ఉన్నను వాటిని పూజించకుండా దూరంగా ఉండడం. రెండవ స్థాయి దైవారాధన అనగా తమ మరియు ఇతరుల అన్ని వ్యవహారాలలో అల్లాహ్ తాలా యొక్క ప్రభావాన్ని గుర్తించడం. ఆయా వస్తువులు, పరికరాలపై అల్లాహ్‌కు సమానులుగా చేయునంతగా శ్రద్ధను చూపించక పోవడం. ఉదాహరణకు జైద్ లేకున్నచో నాకు నష్టం వాటిల్లేది, బకర్ లేనిచో నేను నాశనం అయ్యేవాడిని అని అనడం. " ప్రజలపై ఆధారపడడం కూడ అన్యారాధనే అనబడుతుంది. ఇది దైవారాధన పద్ధతికి విరుద్ధం. " ఒకవేళ ఈ పదాలను జైద్ మరియు బకర్‌లే సర్వస్వం అని భావనతో పలికినచో ఇది కూడ అన్యారాధనయే అనబడుతుంది. మూడవ స్థాయి దైవారాధన అనగా అల్లాహ్ తాలాపై ఉన్నటు వంటి ప్రేమలో తమ మనోవాంచనలను, కోరికలను అంతమొందించుకోవడం. తమ ఉనికిని అంతటి మహోన్నతునిలో మమేకం చేసుకోవడం. ఇలాంటి దైవారాధన మనకు తౌరాత్‌లో ఎక్కడ కనిపిస్తుంది. అంతేగాకుండా మనకు తౌరాత్‌లో స్వర్గము నరకములను గూర్చి ఎక్కడ కనిపించదు. బహుశా ఎక్కడో అక్కడ సూచన ప్రాయంగా కనిపించవచ్చును. అదే విధముగా తౌరాత్‌లో మనకు అల్లాహ్ తాలా సుగుణాలను గూర్చి సంపూర్ణముగా ఎక్కడ కనిపించవు. ఒకవేళ ఖుర్ఆన్ షరీఫ్‌లో ఉన్నట్లుగా తౌరాత్‌లో ఎక్కడైన ఈ అధ్యాయం ఉన్నచో అనగా ఖుల్ హువ అల్లాహు అహద్ అల్లాహు స్సమద్ లం యలిద్ వలం యూలద్ వలం యకున్‌ల్లహు కుఫువన్ అహద్ (ఇఖ్లాస్:2-5) క్రైస్తవులు ఇలా ప్రాణులను పూజించడంను వదిలి వేసేవారు. అదే విధముగా తౌరాత్ హక్కులను గూర్చి పూర్తి స్థాయిలో ప్రస్తావించలేదు. కాని ఖుర్ఆన్ మాత్రం ఈ బోధనలను పరిపూర్ణ స్థాయిలో ప్రస్తావించింది. ఉదా॥ ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితాఇ జిల్ ఖుర్బా (అన్నహల్: 91) అనగా మీరు న్యాయబద్ధముగా నడుచుకోండి, అంతకు మించిమీరు ఉపకార దృక్పథంతో నడుచుకోండి, అంతకు మించి మీరు ప్రజలకు మీ సమీప బంధువుల కంటే ఎక్కువ ఉత్సాహంతో సేవ చేయండి అని ఆదేశిస్తుంది. అనగా మానవ సమాజం పట్ల మీరు చూపించే సానుభూతి స్వాభావికంగా ఉండాలి. అంతేగాని ఉపకారపు భావనలను చూపించునట్లుగా ఉండకూడదు. తల్లి తన పిల్లల పట్ల సానుభూతి చూపుతుంది. అదే విధముగా తౌరాత్‌లో అల్లాహ్ తాలా ఉనికి, అతని ఏకత్వం, అతని సంపూర్ణ సుగుణాలను గూర్చిన ఆధారాలను విజ్ఞాన పరంగా నిరూపించలేదు. కాని ఖుర్ఆన్ షరీఫ్ అన్ని సిద్ధాంతాలను, దైవవాణుల ఆవశ్యకతను, ప్రవక్తుత్వ ఆధారాలను విజ్ఞాన పరంగా నిరూపించి చూపింది. అన్ని చర్చలను తాత్వికముగా ప్రస్తావించింది. సత్యాన్వేషకులు అర్థం చేసుకోనునట్లుగా సులువుగా వర్ణించింది. ఇలాంటి ఆధారాలన్నియు ఖుర్ఆన్ షరీఫ్‌లో మనకు పూర్తి స్థాయిలో లభిస్తాయి. మరే ఇతర గ్రంథాలలో ఇవి మనకు కనిపించవు. ఉదా॥ దేవుని ఉనికిని గూర్చి ఖుర్ఆన్ షరీఫ్‌లో లేని ఒక నిదర్శనాన్ని ప్రదర్శించుము.


ఇవియే కాకుండా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఆవశ్యకతను గూర్చి మరొక పెద్ద ఆధారమేమనగాపూర్వ గ్రంథాలలో తౌరాత్ నుండి ఇంజీల్ వరకు కేవలం ఒక జాతి ప్రజలను అనగా బనీ ఇస్రాయీల్‌ను మాత్రమే ఉద్దేశించి సంబోధించడం జరిగింది. మరియు స్పష్టమైన సులువైన పదాలలో ఈ ఆదేశాలు సాధారణ ప్రజానికానికి కాదు, కేవలం బనీ ఇస్రాయీల వరకే మాత్రమే పరిమితం అని చెప్పింది. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం ప్రపంచ ప్రజలందరి సంస్కరణను దృష్టియందుంచుకొన్నది. అది ఒక ప్రత్యేక జాతిని ఉద్దేశించలేదు. అది ప్రజలందరి కోసం, ప్రతి ఒక్కరి సంస్కరణ లక్ష్యముగా అవతరించినట్లుగా ఎంతో స్పష్టముగా పేర్కొన్నది. "

(కితాబుల్ బరియ్యా, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పుట 83-85)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" ఖుర్ఆన్ షరీఫ్ గ్రంథము తన మహోన్నతులను వివేకాలను సత్యతలను మరియు తన సమయోచిత సంభాషణలు, విజ్ఞాన మార్గ దర్శకాలు మరియు తన ఆధ్యాత్మిక కాంతులను గూర్చి తానే స్వయముగా ప్రకటించింది. మరియు ఆయా సుగుణాలలో దానికి సాటి మేటి లేదని స్వయముగా నిరూపించింది. దీని సుగుణాలను మరియు అద్భుతాలను కేవలం ముసల్మానులు మాత్రమే కనుగొనలేదు. దాని అద్భుతాలను తానే స్వయముగా ప్రకటిస్తున్నది. మరియు తనకు సాటి మేటి లేదన్నది విశ్వమంతటికి సాటి చెప్పుచున్నది. అంతేగాకా హల్ మిన్ మహారిజ్ అని గట్టిగా ఢంకా మ్రోగించుచున్నది. మరియు ఎవరైనా దాని సుక్ష్మాంశాలు మరియు సత్యాలు కేవలం రెండు మూడే ఉన్నాయేమోనని ఏ అవివేకి అయినా సందేహించవచ్చు. అందుకే దాని సుక్ష్మాంశాలు, సత్యాలు పూర్తిగా నిండి ఉన్న సముద్రం వలే ఉప్పొంగుతూ ఆకాశ నక్షత్రాల వలె ఎటు చూసిన కనిపిస్తుంది. "

( బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహానీ ఖజాయిన్ సంపుటి1, పుట 662-663) పాద పీఠిక 11).


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

(1వ పేజి తరువాత) అన్యారాధనయే గాకుండా అల్లాహ్‌కు కుమారుడు ఉన్నాడు అనే అభిమతం చాలా చెడ్డది మరియు లోపముగలది. అందుకే అల్లాహ్ తాలా ఈ అభిమతాన్ని చాలా తీవ్రంగా ఖండిస్తూ ఈ విధముగా తెలిపాడు.

అనగా : వారు ఇట్లందురు. "దయామయుడు కుమారుడిని చేసికొని యున్నాడు. " నిశ్చయముగా మీరు ఒక పెద్ద నిరుపయోగ మాటను సృష్టించి తెచ్చిరి. దీని వలన సమీపములోనే ఆకాశములు పగిలి పడవచ్చును. భూమి పగిలిపోవచ్చును. పర్వతములు కంపించుచు పడిపోవచ్చును. వారు దయామయునికి కుమారుడిని ప్రకటించినందులకు దయామయుడు ఒకడిని కుమారునిగా చేసికొనుట అతని ఘనతకు వాస్తవమునకు తగినది కాదు. నిశ్చయముగా భూమ్యాకాశములలో నున్న ప్రతివాడు దయామయుని సన్నిధిలో ఒక దాసునిగా రానున్నాడు. (మర్యమ్:89-94)

మానవుడు అతని వారసత్వం మరియు వంశం కొనసాగాలని, కాపాడబడాలని కుమారుడి ఆకాంక్షను పెంచుకుంటాడు. ఎందుకనగా ప్రతి తండ్రికి ఒక రోజు అంతం ఉంటుంది. అందుకే అతడు తన ప్రాతినిధ్యం ను కొనసాగించాలనుకుంటాడు. అలా ఆ కుమారుడు తండ్రి బాధ్యతలను నెరవేర్చుతాడు. ఆస్థులను చూసుకుంటాడు. తండ్రికి తోడుగా నిలుస్తూ పనిలో సహాయమును అందిస్తాడు. వృద్ధాప్యంలో తండ్రికి సేవ చేస్తుంటాడు. కాని అల్లాహ్ తాలా ఆలాంటి ప్రక్రియల నుండి పవిత్రుడు. ఎవరి సహాయం అవసరం లేనివాడు. అందుకే అల్లాహ్‌ను గూర్చి అల్లాహ్‌యే అల్లాహు స్సమద్ అని తెల్పినాడు. అనగా ఎవరి అవసరం లేనివాడు. నిజానికి ప్రతిది అతని ఆధీనంలోనే ఉన్నది. అలాంటప్పుడు అతనికి కుమారుడి అవసరం ఎందుకు ఉంటుంది?. అల్లాహ్ తాలా ఉనికి అంతమయ్యేది కాదు. కావున అతనికి కుమారుడి అవసరమే లేదు. అల్లాహ్ సృష్టి ప్రారంభానికి పూర్వము నుండే ఉన్నాడు. అంతం తరువాత కూడ ఉంటాడు. .. అలాంటప్పుడు అతడిని కుమారుడి అవసరం ఎందుకు ఉంటుంది?.

విగ్రహారాధన కాకుండా ఎంత పెద్ద పాపమునైన ఎవరి పాపమైన ఒకవేళ అల్లాహ్ కోరుకున్నచో అల్లాహ్ క్షమించివేస్తాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా మరొక చోట ఈ విధముగా తెలిపాడు.

ఖుల్ యా ఇబాది యల్లజీన అస్‌రఫూ అలా అన్‌ఫుసిహిం లా తఖ్‌నతూ మిన్ ర్రహమతిల్లాహి ఇన్నల్లాహ యఘ్‌ఫిరు జ్జునూబ జమీఅ ఇన్నహు హువల్ ఘఫూరు ర్రహీం (జుమర్:54)

అనువాదం: నీవు ఇట్లనుము. నా దాసులారా! తన ప్రాణాలకు అన్యాయము చేసిన వారు అల్లాహ్ అనుగ్రహముతో నిరాశపడరాదు. సర్వపాపములను అల్లాహ్ నిశ్చయముగా క్షమించగలడు. నిశ్చయముగా అతడే క్షమాగుణ ప్రపూర్ణుడు. పరమ కారుణ్యమూర్తి.

కుల్లు షైయిన్ హాలికున్ ఇల్లా వజ్‌హహు అనగా ప్రతి వస్తువు నాశనపు అంచులోనే ఉన్నది. ఒక అల్లాహ్ తప్ప.

కావున అల్లాహ్ ఉనికియే అంతం లేనిది. అందుకే అతనికి కుమారుడి అవసరం ఏమాత్రం ఉండదు. అల్లాహ్ అనాధిగా ఉన్నాడు, ఉంటాడు. ఈ విషయాన్నే హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" దైవ ఏకత్వపు రెండవ భాగం ఏమిటనగా ఏ విధముగానైతే అల్లాహ్ ఉనికి లేకుండా ఏ వస్తువు ఉనికిలోకి రాదో అదే విధముగా అల్లాహ్ ప్రమేయం లేకుండా ఏ వస్తువు కూడ తనను తాను అంతం చేసుకోవడం, కనుమరుగైపోవడం కూడ సాధ్యం కాదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో కుల్లు షైయిన్ హాలికున్ ఇల్లా వజ్‌హహు అనగా ప్రతి వస్తువు వినాశనపు అంచులో ఉన్నది, నశించిపోతుంది. కాని అల్లాహ్ ఉనికికే మరణం లేదు. అతడు పవిత్రుడు. అదే విధముగా మరొక చోట మరొక సూక్తిలో ఈ విధముగా తెల్పినాడు. కుల్లు మన్ అలైహా ఫానిన్ అనగా భూమండలంపై ఉన్న ప్రతిది చివరికి అంతమైపోవలసిందే. కావున అల్లాహ్ తాలా తెల్పిన విధముగా ఈ సూక్తిలో వ ఖలఖ కుల్ల షైయిన్ లో కుల్ల అనే పదానికి ఉన్న పరిధిని చూసినచో తన ఉనికిని కాకుండా ప్రతి ఒక్క ప్రాణికి వర్తింపజేశాడు. అదే విధముగా కుల్ అనే ఆపదంతో పాటు ఈ సూక్తిలోని కుల్లు షైయిన్ హాలికున్ ఇల్లా వజ్‌హహు కూడ గలదు. పైగా ఈ సూక్తిలో కుల్లు మన్ అలైహా ఫానిన్ అనగా అల్లాహ్ ఉనికి తప్ప ప్రతి ప్రాణికి తప్పకుండ మరణాన్ని నిశ్చయించడం జరిగింది.

(చశ్మయే మాఅరిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 165)

ఖుర్‌ఆన్ కరీం దైవ ఏకత్వపు ఆంశంతో నిండియున్నది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా మరొక చోట ఈ విధముగా తెల్పుచున్నాడు.

వ మిన్ ఆయాతిహి ల్లయిలు వన్నహారు వ ష్షమ్‌సు వల్ ఖమరు లా తస్‌జుదూ లి శ్శంసి వలా లిల్ ఖమరి వస్‌జుదూ లిల్లాహి ల్లజి ఖలఖహున్న ఇన్ కున్‌తుం ఇయ్యాహు తఅబుదూన్ (ఫుస్సిలత్:38)

అనువాదం: అతని సంకేతాలలో నుండి ఒకటి రాత్రి కూడ ఉన్నది. పగలు కూడ ఉన్నది. సూర్యుడు కూడ ఉన్నాడు, చంద్రుడు కూడ ఉన్నాడు. సూర్యుడికి మోకరిల్లకుము, చంద్రుడికి మోకరిల్లకుము. ఒకవేళ నీవు స్వచ్ఛమైన భక్తుడివి అయినచో. కేవలం ఆ రేండింటిని పుట్టించిన అల్లాహ్ ముందు మాత్రమే మోకరిల్లుము.

ప్రవక్తలందరు తమతమ జాతి ప్రజలందరికి ప్రప్రథమముగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదని బోధించేవారు. అల్లాహ్ తాలా తనకు కాకుండా మరొకరిని ఆరాధించడాన్ని చూసి చాలా ఆశ్చర్యపోతుంటాడు, విచారిస్తుంటాడు. హ॥జత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తమ జాతి ప్రజలతో ఇలా అన్నాడు. మీరు అల్లాహ్‌ను కాకుండా మీకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చని మరియు ఎలాంటి నష్టాన్ని కల్గించని వస్తువులను ఆరాధిస్తున్నారా?. మీ చర్యపై, అదే విధముగా మీరు అల్లాహ్‌ను కాకుండా ఆరాధించేవారిని చూసి మేము ఆశ్చర్యపోతున్నాము. మీరు వివేకంతో ఆలోచించరా?. (అన్బియా:68)

అదే విధముగా అస్సాఫాత్ అధ్యాయములో హ॥జత్ ఇబ్రాహీం అలైహిస్సలాము తమ జాతి ప్రజలతో ఇలా అన్నట్లుగా గలదు. మీరు మీ చేతులతో తయారు చేసిన దానిని ఆరాధిస్తున్నారా?. విగ్రహారాధకుల ఇట్టి చర్య ఆశ్చర్యకరముగా మరియు హాస్యస్పదముగా, విచారించదగినట్లుగా ఉంటుంది. ఒక ఆకారాన్ని వారే స్వయముగా తమ స్వహస్తాలతో తయారు చేస్తారు. ఆ తరువాత దాని ముందే వారు తమ తలలను వంచుతారు. ఆ తరువాత వాటిని తీసుకవెళ్ళి నీటిలో పడవేస్తారు. అదే విధముగా మర్యమ్ అధ్యాయములో హ॥జత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన తండ్రితో ఇలా అన్నట్లుగా గలదు. ఓ నా తండ్రి! వినికిడి శక్తిలేని, చూసేశక్తిలేని, మీకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చని వాటిని మీరు ఆరాధిస్తున్నారా?. మొత్తానికి ఒక విగ్రహారాధకుడు అల్లాహ్‌ను కాకుండా ఎవరిని పిలిచిన, ఎంతగా ఆరాధించిన అతని పిలుపులు, ఆరాధనలు అతనికి ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చలేవు. ఎందుకనగా అతడు ఆరాధించునవి వినలేవు, చూడలేవు. ఎవరికి ఏ విధముగా సహాయ పడలేవు. కావున విగ్రహారాధకుల ప్రయత్నాలన్నియు, ఆరాధనలన్నియు, విన్నపాలన్నియు వృధా అయిపోతుంటాయి. వమా దుఆఉల్ కాఫిరీన ఇల్లా ఫి జలాలిన్. అనగా అవిశ్వాసుల అరుపులు, పిలుపులు అన్ని వృధా అయిపోతుంటాయి.

(అర్రాద్:15)

అల్లాహ్ తాలాపై హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్సులో గల అమిత ప్రేమాభిమానాలు కేవలం తమ వరకే పరిమితం కాకుండా ఆ ప్రేమాభిమానాల జ్యోతి ఇతరులలోను ప్రజ్వరిల్లాలని ఆకాక్షించేవారు. కావున వారు (అ) తమ కిష్తియే నూహ్ పుస్తకములో ఇలా పేర్కొన్నారు. " తనకు సర్వ శక్తి వంతుడైనా ఒక దైవం గలడని ఇప్పటికి

తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. మనదైవమే మన స్వర్గం. మన అత్యున్నత అభిరుచులన్ని మన దైవంలోనే ఉన్నాయి. ఎందుకంటే ఆయన్ను దర్శించినాము. మరియు ప్రతి సౌందర్యాన్ని ఆయన యందే పొందినాము. ఈ ధనాన్ని ప్రాణం ఇచ్చి సంపాదించవలసి వచ్చిన సంపాదించ వలసిందే. మరియు ఈ వైదుర్యాన్ని కొనేందుకై తనకు తాను కోల్పోవలసి వచ్చినను దీనిని కొనవలసిందే. ఓ అభాగ్యులారా! మీరు ఈ చెలిమను చేరండి. ఇది సత్య జీవపు చెలిమ. ఇది దాహాన్ని తీర్చి మిమ్ము రక్షిస్తుంది. నేను ఏం చేయను?. ఈ శుభవార్తను హృదయాలలో ఎలా నిలుపను?. ఏ ఢంకాను మ్రోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని ప్రజలకు తెలుపను?. వీరి చెవులు వినబడుటకు ఏ మందుతో వైద్యం చేయను?. ఒకవేళ మీరు దైవంతో దృ సంబంధాన్ని ఏర్పర్చుకుంటే దైవం ఖచ్చితముగా మీవాడేనని గుర్తించండి."

(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

"నాలుకతో లాఇలాహ ఇల్లల్లాహ్ ప్రకటించుచు హృదయములో వేలాది విగ్రహాలు గుమికూడుట ఏకత్వ వాదము కాదు. ఎందుకనగా ఒకరు అల్లాహ్‌కివ్వవలసిన గౌరవము తన కార్యము, కుట్ర, మోసము, ఉ పాయముకు ఇచ్చినచో, లేదా అల్లాహ్‌ను నమ్మవలసినంత ఒక మానవునిని నమ్ముట, లేదా అల్లాహ్‌కు సమానముగా తన మనస్సుకు గౌరవమిచ్చినచో ఇవన్ని సందర్భాలలో అల్లాహ్ దృష్టిలో అతడు విగ్రహారాధకుడగును. బంగారము, వెండి, రాగి లేదా రాయితో సిద్ధము చేసి, వాటిని నమ్ముట మాత్రమే విగ్రహారాధన కాదు, అల్లాహ్‌కు సత్సమానముగా గౌరవమివ్వబడు ప్రతి మాట, కార్యము కూడ అల్లాహ్ దృష్టిలో అన్యారాధనే అగును........మోక్షముతో కూడిన అంగీకారము లేదా మనము అంగీకరించాలని అల్లాహ్ కోరు స్వచ్ఛమైన ఏకత్వ వాదము ఏమనగా అల్లాహ్ ఉనికిని ప్రతి భాగస్వామి, విగ్రహము, మానవుడు, సూర్య చంద్రాదులు లేదా మన మనస్సు లేదా ఉపాయము, కుట్ర, మోసముతో పవిత్రమైనదిగా భావించవలెను. అతనికి ఎదురుగా ఎవరిని శక్తిమంతుడిగా ఊహించకూడదు. ఎవరిని ఆహారమిచ్చు వాడిగా నమ్మకూడదు. గౌరవమిచ్చువాడు, అగౌరవపర్చు వాడు అని ఎవరిని భావించరాదు. సహాయకుడు, ఆసరానిచ్చువాడిగా ఒప్పుకోకూడదు. మరొకటేమనగా తన ప్రేమను అతనికే అంకితం చేయవలెను. తన ఆశలను అతనితోనే ప్రత్యేకించవలెను. అతనితోనే భయపడవలెను. ఈ మూడు రకాల ప్రత్యేకతలు తప్ప మరో ఏకత్వ వాదము లేదు. **ఒకటి** ఉనికి పరంగా ఏకత్వము. అనగా అతని ఉనికి ముందు మిగతా వాటన్నిటిని శూన్యము, నాశనమగు, అవాస్తవమైనవిగా భావించవలెను. **రెండవది** లక్షణముల పరంగా ఏకత్వము. అనగా పోషణ, ఆరాధన లక్షణములను అతనికి మాత్రమే ఒప్పుకొనవలెను. బాహ్య రూపములో కనిపించుచున్న వివిధ పోషకులు, లబ్ధిచేకూర్చు వారిని అతనే ఏర్పరచిన వ్యవస్థగా నమ్మవలెను. **మూడవది** తన ప్రేమ, సత్యము, స్వచ్ఛత పరంగా ఏకత్వ వాదము. అనగా ప్రేమానురాగము మొ॥ ఆరాధన మర్యాదలలో ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా అంగీకరించక అతనికే అంకితమగుట." (సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలోఁకా జవాబ్ - రూహానీ ఖజాయిన్ సంపుటి 12, పుట 349, 350)

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

దేవుడు నన్ను అవతరింపజేసిన కార్యమేమనగా !దైవం మరియు అతని ప్రాణకోటిలో గల అనుబంధములో ఏర్పడిన వైశమ్యాలను దూరం చేసి, ప్రేమాభిమానాల అనుబంధాన్ని మరల స్థిరపర్చెదను. మరియు సత్యాన్ని అవలంభిస్తూ యుద్ధాలను అంతం చేసి సంధికి పునాది వేయుదును. ప్రపంచ కనులలో నుండి కనుమరుగైన ధార్మిక వాస్తవాలను మరల బహిర్గత మొనర్చెదను. తుచ్ఛ కోరికల క్రింద నలిగిపోతున్న ఆధ్యాత్మికతకు ఒక ఉ దాహరణగా నిలుచుదును. అదే విధముగా మానవునిలో అంతర్లీనమై ప్రత్యేక శ్రద్ధను కనబర్చు లేదా దుఆల వైపు ఆసక్తిని పెంచుకున్నప్పుడు బహిర్గతమయ్యే దైవ శక్తులను, కేవలం మాటలలోనే గాకా నేడు కూడ బహిర్గతమొనర్చి వాటి వాస్తవికతను గూర్చి వివరించెదను. అన్నింటిని మించి ప్రపంచము నుండి కనుమరుగైన స్వచ్ఛమైన, తేజోవంతమైన మరియు అన్ని రకాల విగ్రహారాధనల నుండి పవిత్రమైన ఏకేశ్వరో పాసనంను మరల సమాజంలో శాశ్వతముగా సుస్థిర పర్చెదను. ఈ పనులన్ని నా శక్తి సామర్థ్యాలతో గాకుండా భూమ్యాకాశములలో సర్వ శక్తివంతుడైన దైవ శక్తులతోనే పూర్తియగును. ఒకవైపు అల్లాహ్ తాలా తన హస్తముల ద్వార నాకు శిక్షణనిస్తూ, తన సువార్తల ద్వారా నా హృదయంలో ఇలాంటి కార్యముల కొరకు నిలబడు ఉత్తేజమును కల్పించడను నేను చూస్తున్నాను. మరో వైపు నా ఉ పదేశములను ఆచరించుటకు సహృదయులను కూడ సిద్ధము చేయుచున్నాడు. అంతేగాకా దేవుడు నన్ను అవతార పురుషునిగా ఈ ప్రపంచమునకు అవతరింప జేసిన నాటి నుండి ప్రపంచములో ఒక గొప్ప విప్లవము కొనసాగడను నేను చూస్తున్నాను. యూరప్, అమెరికాలలో హజ్రత్ ఈసాను దైవంగా భావించే ఎందరో ప్రజలు పరిశోధనలు జరిపిన తరువాత వారు ఆయా సిద్ధాంతాలను వీడుచున్నారు. తాత ముత్తాతల నుండి విగ్రహారాధన చేయువారు, దేవతలను పూజించు వారు, విగ్రహాలలో ఎలాంటి సామర్థ్యం లేదని గ్రహించ గలుగుచున్నారు. మరి కొందరికి ఆధ్యాత్మిక వాస్తవికత తెలియకున్నను కేవలం నామ మాత్రముగా ఆ పదాలను పట్టుకొని కూర్చున్నారు. కాని వారు వేలాది విధి విధానాలను, విగ్రహారధనలను వీడి, ఏకేశ్వరో పాసనపు ద్వారము వరకు చేరుకున్నారు. కొంత కాలం తరువాత దైవానుగ్రహము వలన వారిలోని అనేకులను ఒక అదృశ్య హస్తము ముందుకు నెట్టుచు స్వచ్ఛమైన, సంపూర్ణమైన ఏకేశ్వరో పాసనపు శాంతి ప్రదమైన గృహములోకి పరిపూర్ణమైన అభిమానం, దైవభీతి, వివేకంలతో అనుగ్రహింపబడి ప్రవేశింపజేయునని నేను విశ్వసిస్తున్నాను. ఇది కేవలం అంచనాలతో కూడిన విశ్వాసం కాదు. దైవ సువార్త ద్వారా నాకు శుభ సందేశమును అందించడమైనది. ఈ దేశములో అతి త్వరగా అనేక జాతుల వారిని ఒక జాతిగా మార్చుటకు, వారి మధ్య సఖ్యతను కుదుర్చుటకు, శాంతిని నెలకొల్పుటకు దైవ వివేకం తన కార్యరూపం దాల్చినది. జాతులన్ని తప్పకుండా ఒకే జాతిగా మారు ఒక రోజు తప్పక వచ్చుననే సువాసన ప్రతి ఒక్కరికి వస్తున్నది.


(లెక్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 181)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు సమస్త మానవాళిని అల్లాహ్ వైపు ఆహ్వానించి, ఋజుమార్గాన్ని చూపుతూ ఇలా తెల్పినారు.

" ఈ భూమండలంపై నివసిస్తున్న ఓ ప్రజలారా! మరియు తూర్పు, పశ్చిమాన జీవిస్తున ఓ సర్వ మానవ ఆత్మలారా! పూర్తి విశ్వాసంతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానిస్తున్నాను. నేడు భూమిపై కేవలం ఇస్లాం మాత్రమే నిజమైన ధర్మము. ఖుర్ఆన్ కరీం చూపుతున్న దైవం మాత్రమే నిజమైన దైవం. మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్య ఆధ్యాత్మిక జీవనం, మహాద్భుతమైన మరియు పరిశుద్ధ సింహాసనాన్ని అధిష్టించే ప్రవక్త!. (అంతేగాదు) వారి (స) ఆధ్యాత్మిక జీవితం పవిత్ర వైభవంలోనూ మరియు వారి (స) ని అనుసరించడం, అభిమానించడం వలనే దైవదూతలు మరియు దైవవాణి అవతరణ వంటి ఆకాశ నిదర్శనాలను కరుణగా పొందుతామనే ఆధారం మాకు లభించింది. "

(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 141).


అల్లాహ్ తాలా మన అందరిని అన్ని రకాల అన్యారాధనల నుండి కాపాడుగాకా! నిజమైన దైవ ఏకత్వంను పాటించు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్..



**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాహుల్లాతాలా ఇలా తెలిపారు:**

ఈ గ్రంథం ఉపకారాలతో నిండియున్నది. ఖుర్ఆన్ కరీం యొక్క ఉపకారంను పొందని ఏ ఒక్కవ్యక్తి కూడ ఈ ప్రపంచంలో లేడు. ఒకవేళ ముసల్మానులు ఖుర్ఆన్ కరీం బోధనలను పూర్తి స్థాయిలో ఆచరించినచో ప్రపంచంలో ఉన్న మానవజాతి మొత్తాన్ని ఈ ఖుర్ఆన్ కరీం ఉపకారపు బంధనంలో బంధించవచ్చును. మనమే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాము. కాని ఉపకారపు మార్గములన్నియు అందుబాటులోనే ఉన్నాయి. ఉ పకారపు మూలబింధువు అందుబాటులోనే ఉన్నది. ఉపకారపు బోధనలు మరియు మార్గదర్శకాలు కూడ స్పష్టముగా ఉన్నాయి. మానవులలో ఉపకారపు మార్గంలో నడిచే శక్తిసామర్ధ్యాలు కూడ ఉన్నాయి. కాని నిర్లక్ష్య దోరణిని వహిస్తున్నారు. ఎంతగా అనగా ప్రపంచంలో ఈ గ్రంథపు ఉపకారములన్నియు కనుమరుగు అయ్యే విధముగా నిర్లక్ష్యమును ప్రదర్శిస్తున్నారు. ఇక ఖుర్ఆన్ బోధనల విషయానికి వచ్చినచో ఖుర్ఆన్ కరీం మానవజాతిపై అసంఖ్యాకమైన ఉపకారాలను కురిపించింది. ఇంతగా ఉపకారాలను చేపట్టునట్టి ఈ గ్రంథాన్నికి ఉదాహరణను ప్రదర్శించుటకు ప్రపంచపు ఏ తల్లి కూడ కుమారుడిని జనించలేదు. ”

**(ఖుత్బాతే నాసిర్, సంపుటి 2, పుట 555)**



సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా **ఇన్నల్ హసనాతి యుజ్హిబ్న స్సయ్యిఆతి** అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఖుర్ఆన్ కరీం ఎంతో అద్భుతమైన విజ్ఞానంను మరియు హేతుబద్ధతను కల్గిన మహా గ్రంథం. ఈ గ్రంథము మానవ స్వభావపు తప్పిదాలను సంస్కరించడమే గాకుండా అట్టి తప్పిదాల వలన అలవాటు పడిన దుష్ప్రభావాల నుండి కూడ కాపాడుతుంది. ఆపై అందుకు తగిన సరైన మార్గదర్శనమును కూడ చూపుతుంది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మంచితనం శక్తిని కల్గి ఉంటుంది. చెడుతత్వం బలహీనతను కల్గి ఉంటుంది. మీరు ఏయే జాతులలో దురలవాట్లను చూస్తున్నారో ఆయా జాతులలో ముందు నుండే మంచితనం మరియు సద్గుణాలు నెమ్మది నెమ్మదిగా కనుమరుగవుతు వచ్చాయి. .....ఆధ్యాత్మిక ప్రపంచానికి చెందిన ఈ శాస్త్రీయ గ్రంథము, మానవ మేథస్సు చేరుకోని స్థాయిలో ఎంతో అద్భుతమైన పరిభాషలో మరియు ప్రత్యేకమైన అంశాలతో జ్ఞానోదయాన్ని కల్గించింది. ఖుర్ఆన్ దృక్కోణం పట్ల అవగాహన ఏర్పడిన తరువాత మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో, ఆసక్తితో అధ్యాయణం చేసినచో ఖుర్ఆన్ ప్రస్తావనలను ఆశ్చర్యకరమైన స్థాయిలో సత్యవంతమైనవిగా గుర్తిస్తారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన ప్రాథమిక విషయమే మనగగా సత్కార్యమనేది ఒక సానుకూల ఆంశం మరియు దుష్కార్యమనేది మంచితనం కనుమరుగైపోవడానికి గల మారుపేరు.

**(ఖుత్బాతే తాహిర్, సంపుటి 2, పుట 404)**



**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:** ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినటు వంటి ఈ ఖుర్ఆన్ గ్రంథమును గూర్చి అల్లాహ్ తాలాయే స్వయముగా “ ఇది పవిత్రమైన గ్రంథము. మరియు సాధ్యమైనంత మేరకు అన్ని రకాల లోపాల నుండి శ్రేష్టముగా ఉన్నటు వంటి గ్రంథము. ఇది కేవలం పవిత్రమైనదే కాకుండా అన్ని రకాల శ్రేష్టతలను మరియు అద్భుతమైన బోధనలను కల్గియున్న గ్రంథము. దీనికి పోటియే లేదు. పూర్వపు గ్రంథాలలో పొందుపర్చని ఎన్నో విశిష్టతలను ఈ గ్రంథములో పొందుపర్చడం జరిగింది. అన్ని రకాల లోపరహిత మరియు శ్రేష్టతాయుతమైన బోధనలు నేడు ఈ గ్రంథములోనే యున్నవి. కావున ఈ బోధనలను అలవర్చుకున్నచో అన్ని రకాల చెడుల నుండి కాపాడబడుతారు. కేవలం కాపాడబడడమే కాకుండా ఈ బోధనలను ఆచరించినచో, అందుకు అనుగుణముగా నడుచుకున్నచో తమతో పాటు ఈ ప్రపంచాన్ని కూడ సంస్కరించు సామర్థ్యంను పొందుతారు. అనగా నేడు ప్రపంచ సంస్కరణకు మరియు ప్రపంచంలో సద్గుణాలను పెంపొందించుటకు, ప్రపంచంలో శాంతి సామరస్యతలను స్థాపించుటకు, ప్రపంచంలో దైవదాసులను తయారు చేయుటకు, ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని తెగల ప్రజల హక్కులను చెల్లించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినటు వంటి ఈ బోధనలే ఆధారం ” అని సాక్ష్యాన్ని ఇచ్చాడు.

**(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 3, పుట 127)**

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 8 Thursday 21 - 28 - December - 2023 Issue. 51 - 52

**MANAGER**
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e -mail:managerbadrqnd@gmail.com

## ఖుర్ఆన్ కరీం యొక్క 10 ముఖ్య లక్ష్యాలు.

### సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

ఖుర్ఆన్ షరీఫ్ లక్ష్యాలలో మొదటి లక్ష్యమేమనగా, ఖుర్ఆన్ కరీం అల్లాహ్ తాలా యొక్క పరిపూర్ణమైన ప్రశంసలన్నింటిని ప్రస్తావించుతుంది. మరియు అతని ఉనికికి చెందిన విశిష్టతలన్నింటిని ఎంతో స్పష్టముగా వివరిస్తుంది. కావున ఈ లక్ష్యము **అల్ హమ్దులిల్లాహి** లో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది. ఎందుకనగా దీని అర్థమేమనగా, సకల లోకాల సంకీర్తణలన్నియు, ఆ సంకీర్తణలు సమ్మేళిత పరిపూర్ణ మహత్యముల రూపంలో అయినను మరియు సమ్మేళిత ప్రార్థనలకు అర్హత రూపంలో అయినను అల్లాహ్‌కే చెందునని నిరూపించబడ్డాయి.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క రెండవ లక్ష్యమేమనగా, అల్లాహ్ సంపూర్ణమైన సృష్టికర్తయని, సకల లోకాలను సంరక్షించువాడని స్పష్టముగా వివరించి చెప్పడం. లోకాలను సృష్టించునట్టి ప్రప్రథమ దశ స్థితిని గూర్చి తెల్పుతుంది. ఈ లోకాలలో ప్రవేశించు వారందరిని ప్రాణులుగా ప్రకటిస్తుంది. ఈ వాస్తవాలను తిరస్కరించు ప్రజల తిరస్కరణలను అసత్యమని నిరూపిస్తుంది. కావున ఈ లక్ష్యము **రబ్బుల్ ఆలమీన్** లో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క మూడవ లక్ష్యమేమనగా, అల్లాహ్ తాలా అనుగ్రహాలు (కొందరికి) ప్రత్యేకించబడలేదు అని నిరూపించడం, అతనికి ప్రజల పట్ల ఉన్నటు వంటి దయా గుణాన్ని ప్రస్తావించడం. కావున ఈ లక్ష్యము **రహ్మాన్** అనే పదంలో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క నాలుగవ లక్ష్యమేమనగా, కృషి మరియు శ్రమించడం వలన లభించే దైవానుగ్రహమును నిరూపించడం. ఈ లక్ష్యము **రహీమ్** అనే పదంలో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఐదవ లక్ష్యమేమనగా, పరలోక ప్రవేశమును గూర్చిన వాస్తవాన్ని ప్రస్తావించడం. ఈ లక్ష్యము **మాలికి యౌమిద్దీన్** లో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఆరవ లక్ష్యమేమనగా, స్వచ్ఛత, దైవారాధన, అన్యరాధనల నుండి దూరంగా ఉండడం, ఆధ్యాత్మిక పరమైన జబ్బులకు చికిత్స, దురాలవాట్ల నుండి సంస్కరించుకోవడం, ఏకేశ్వర ఆరాధనను గూర్చి విపులీకరించి ప్రస్తావించడం. ఈ లక్ష్యము **ఇయ్యాక నఅబుదు**లో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ కరీం యొక్క ఏడవ లక్ష్యమేమనగా, ప్రతి పనిలో నిజమైన కర్తగా అల్లాహ్‌నే స్థిరపర్చడం, అదే విధముగా అనుగ్రహాలన్ని, అమితానందంలు, దైవ సహాయంలు, విధేయతపై స్థిరముగా ఉండడం, తప్పిదాల నుండి దూరంగా ఉండడం, అన్ని రకాల శుభములను పొందడం, ఇహపరలోకాల స్థోమతలు వంటివన్నియు అల్లాహ్ నుండే లభిస్తాయని పటిష్ట విశ్వాసాన్ని కల్గింపజేయడం. వీటి అన్నింటి కోసం మరల అతనినే సహాయంను ఆర్జించాలని బలంగా చెప్పడం. ఈ లక్ష్యము **ఇయ్యాక నస్తయీన్** లో ప్రతి రూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ కరీం యొక్క ఎనమిదవ లక్ష్యమేమనగా, సన్మార్గపు సూక్ష్మవిధానాలను గూర్చి విపులీకరించి చెప్పడం, సన్మార్గమును ప్రసాదించుటకు యాచించమని ప్రేరేపించడం, దుఆ మరియు భక్తి శ్రద్ధలతో దానిని సాధించాలని చెప్పడం. ఈ లక్ష్యము **ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ** లో ప్రతిరూపకంగా ప్రస్తావించబడింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క తొమ్మిదవ లక్ష్యమేమనగా, దైవానుగ్రహాలు, బహుమతులు అనుగ్రహించబడిన మహోన్నతుల సద్గుణాలు మరియు విధానాలను గూర్చి విడమర్చి చెప్పడం. తద్వారా సత్యాన్వేషకుల మనస్సు స్థిరత్వంను పొందును. ఈ లక్ష్యము **సిరాతల్లజీన అన్అమ్త అలైహిం** లో ప్రతి రూపకంగా ప్రస్తావించడం జరిగింది.

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క పదవ లక్ష్యమేమనగా, దైవ ఆగ్రహం మరియు దైవ ఉక్రోశానికి గురైన వారి దుర్గుణాలను మరియు చెడు మార్గాలను గూర్చి లేదా సన్మార్గమును మర్చిపోయి రకరకాల చెడులకు బానిసలు అయినా వారిని గూర్చి స్పష్టముగా తెలియజేయడం. తద్వార సత్యాన్వేషకులు ఆయా మార్గాలకు భయపడి వాటి నుండి దూరముగా ఉండెదరు. కావున ఈ లక్ష్యము **ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలా జ్వాల్లీన్** లో ప్రతి రూపకంగా ప్రస్తావించడం జరిగింది.

ఇవి పది లక్ష్యాలు. ఇవి ఖుర్ఆన్ షరీఫ్‌లో పొందుపర్చబడ్డాయి. ఇవే అన్ని రకాల సత్యసాధనలకు మూల పదార్థం వంటివి. ఈ లక్ష్యాలన్నియు ఫాతిహా అధ్యాయంలో పొందుపర్చడం జరిగింది.

**(బరాహీనే అహ్మదియ్య, భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 581, అనుబంధం 11)**